
ఈనాడు
సూర్యాపేట
ఆదివారం 31 డిసెంబరు 2017 16 పేజీలు

తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి సస్పెన్షన్ 2లో...

శిశుగృహకు చెందిన మరో బాలిక మృతి 2లో...

మూసీ ఏటిలో... ఇసుక దొంగలు 11లో...

లెక్కలు చూస్తే మత్తు దిగాల్సిందే...!



- జైలు శిక్షలు, జరిమానాలు విధించినా కనిపించని మార్పు
- నూతన సంవత్సర వేడుకల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించనున్న పోలీసులు

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే

మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న వారి సంఖ్య రోజు రోజుకీ ఆందోళన కలిగిస్తుంది. కొంతమంది మృత్యువాత పడుతుండగా మరికొందరు అదృష్టవశాత్తు బతికి బయటపడుతున్నారు. ఇంకొంత మంది క్షతగాత్రులుగా దీర్ఘకాలికంగా మంచాలకే పరిమితం కావాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మద్యం మత్తులో వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని పోలీసులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినా... శ్వాస పరీక్షలు నిర్వహించి జరిమానాలు, జైలు శిక్షలు విధించినా ఫలితం అంతంతమాత్రమే. రోజురోజుకీ ఈ సంఖ్య పెరుగుతుంది తప్ప తగ్గకపోవడంపై పోలీసు వర్గాల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. మరోవైపు ప్రభుత్వం రాత్రి వేళల్లో మద్యం దుకాణాలకు మరికొంత గడవును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. గడిచిన నాలుగు నెలల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన నిందితుల సంఖ్య ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. గతంలో జరిగిన ప్రమాద ఘటనలతోనైనా మేల్కోవాలని పోలీసులు సూచిస్తున్నారు. నూతన సంవత్సర సంబరాల్లో యువత మరింత రెచ్చిపోయే అవకాశం ఉన్నందున పోలీసులు అందుకు తగ్గట్టుగా వారిని కట్టడి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు.

ప్రాణాలు తీస్తున్న సరదా

స్నేహితులతో సరదాగా గడుపుతూ యువకులు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. పార్టీలు, శుభకార్యాలు, ప్రత్యేక దినాల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు (మిగతా 7లో)

రాబోయే రోజుల్లో ముమ్మర తనిఖీలు:

ప్రకాశ్ జాదవ్, ఎస్పీ, సూర్యాపేట

రాబోయే రోజుల్లో శ్వాస కోశ పరీక్షలను మరింత ముమ్మరం చేస్తాం. ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకల్లో యువత అధికంగా మద్యం తాగి వాహనాలు నడిపే అవకాశం ఉంది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులను అప్రమత్తం చేశాం. తల్లిదండ్రులు కూడా సహకరించాలి. చిన్న పిల్లలకు ద్విచక్ర వాహనాలు, కార్లు ఇచ్చి బయటకు పంపిచొద్దు. అతి గారాభం, అతి ప్రేమ పిల్లలకు వాహనాలు ఇచ్చేందుకు కారణాలవుతున్నాయి. జరగరాని ప్రమాదం జరిగితే జీవితాంతం బాధ పడాల్సి వస్తుంది. మద్యం తాగి చిక్కిన యువకుల తల్లిదండ్రులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నాం.

సూర్యాపేట జిల్లాలో..

నెల	పట్టుబడిన వారు	జరిమానా చెల్లించిన వారు	జైలు శిక్ష పడిన వారు	జరిమానా మొత్తం (రూ. లక్షల్లో)
ఆగస్టు	251	234	17	3.24
సెప్టెంబరు	337	313	24	4.52
అక్టోబరు	263	241	22	4.06
నవంబరు	349	319	30	5.11
మొత్తం	1200	1107	93	16.94

2017లో సూర్యాపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల వివరాలు:

ప్రమాదాల సంఖ్య
554
క్షతగాత్రులు
616
మృతుల సంఖ్య
230

సారం ఎరగని యంత్రాంగం

- సా..గుతున్న భూసార పరీక్ష తంతు
- నీరుగారుతున్న భూ ఆరోగ్యకార్డుల పథక లక్ష్యం


వృథాగా భూసార ప్రయోగ కిట్లు


గరిడేపల్లి, న్యూస్‌టుడే: భూముల్లో ఉన్న పోషకాలకు అనుగుణంగా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించేందుకు చేపట్టిన భూ ఆరోగ్య కార్డుల పథకం నత్తనడకన సాగుతోంది. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి మూడేళ్లు అవుతున్నా ఆశించిన ప్రయోజనం చేకూరటం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏఈవోల స్థాయిలో క్లస్టర్‌లు ఏర్పాటు చేసి భూసార పరీక్ష కిట్‌లు మంజూరు చేసినా.. పరీక్షలు మాత్రం చేయటం లేదు.

క్లస్టర్లు ఏర్పాటు చేసినా

2015లో ప్రవేశపెట్టిన పథకంలో మొదటి సంవత్సరం మూడో వంతు గ్రామాలలో మట్టినమూనాలు సేకరించి మిర్యాలగూడ, నల్గొండ భూసార ప్రయోగశాలల్లో పరీక్షలు చేయించారు. 2016లో 40 శాతానికి చేరుకుంది. మొదటి సంవత్సరం ఫలితాలే పూర్తిగా అందకపోవడంతో రెండో సంవత్సరం రైతులు వాటిపై ఆసక్తి కోల్పోయారు. 2017లో ప్రభుత్వం అదనపు పనులు అప్పజెప్పడంతో అధికారులు మట్టి నమూనాల ఊసే ఎత్తలేదు. ఈ తరుణంలో క్షేత్ర స్థాయిలోనే పరీక్షలు చేయించి ఫలితాలను రైతులకు అందించాలనే లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుంది. అందులో భాగంగా ప్రతి మండలంలోని ఏఈవోల క్లస్టర్లకు మినీ ప్రయోగ కిట్లు ఇచ్చింది. వాటి ద్వారా పరీక్షలు చేయాలని ఆదేశించింది. జిల్లాలో 70 ఏఈవో క్లస్టర్లు ఉండగా 64 క్లస్టర్లకు మినీ కిట్లు పంపిణీ చేశామని అధికారులు చెబుతున్నారు. వీటి ద్వారా ఇప్పటి వరకు 1,200 నమూనాలకు పరీక్షలు చేశారంటే ప్రక్రియ ఎంత నత్తనడకన సాగుతుందో అర్థమవుతోంది. జూన్‌లో సేకరించిన కొద్దిపాటి నమూనాలనే ఇప్పుడు పరీక్షలకు పంపిస్తున్నారు. ఒక్కొక్కరు 150 నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలని ఏఈవోలకు లక్ష్యం నిర్దేశించారు. మిగతా వాటిని మళ్లీ ప్రయోగశాలకు పంపుతున్నారు. ఇంతవరకు 20 శాతం కూడా పూర్తి కాలేదు.

మూడేళ్లుగా సాగుతున్న పథకం

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడంతో పాటు రైతులకు పెట్టుబడి భారం తగ్గించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం భూ ఆరోగ్య కార్డుల పథకం ప్రవేశపెట్టింది. ప్రతి గ్రామంలో భూసార పరీక్షలు చేసి ఫలితాలను రైతులకు అందించాలి. పుట్టిన బిడ్డకు రెండేళ్ల వరకు టీకాలు వేయించడానికి కార్డులు ఎలా ఇస్తారో అలాగే భూముల ఆరోగ్య కార్డులను రైతులకు పంపిణీ చేయాలి. భూమిలో ఉన్న పోషకాల వివరాలను కార్డులో నమోదు చేస్తారు. ఏఏ పోషకాలు ఏ స్థాయిలో ఉన్నాయో గుర్తించి.. అధికంగా ఉన్న పోషకాలను తగ్గిస్తూ లేని పోషకాలను ఎరువులను వినియోగించడం ద్వారా పొందవచ్చునని సంకల్పించింది. భూసారాన్ని పరిరక్షించుకునేలా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. దీన్ని 2015లో మొదలుపెట్టి ఏటా ప్రతి మండలంలో మూడో వంతు గ్రామాలలో భూసార పరీక్షలు చేయించి కార్డులు పంపిణీ చేయాలని నిర్దేశించింది. మూడేళ్లలో కార్యక్రమం (మిగతా 7లో)



పన్నెండు స్థానాల్లోనూ గులాబీ జెండానే

కొండమల్లేపల్లిలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాయక్, జెడ్పీ ఛైర్మన్ బాలునాయక్, నల్గొండ జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, జేసీ నారాయణరెడ్డి తదితరులు

- నల్గొండలో పర్యటించే దమ్ము ఉత్తమ్‌కు ఉందా?
- వాళ్లు ఖర్చుపెట్టిన నిధులు, ఈ మూడేళ్లలో వచ్చిన నిధులపై చర్చకు సిద్ధం
- ప్రతిపక్షాలపై మంత్రి జగదీశ్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- జనవరి చివరికి ఉదయసముద్రం పూర్తి: హరీశ్
- దేవరకొండ నియోజకవర్గంలో మంత్రుల సుడిగాలి పర్యటన

వివరాలు ప్రధాన సంచిక, జిల్లా 16లో..

రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో 12 స్థానాలను తెరాసనే గెలుచుకుంటుందని మంత్రి జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఆయన శనివారం మంత్రులు హరీశ్‌రావు, నాయిని, తదితరులతో కలిసి దేవరకొండ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేయడంతోపాటు నక్కలగండి ప్రాజెక్టు పనులను పరిశీలించారు. కొండమల్లేపల్లిలో జరిగిన బహిరంగ సభలో విపక్షాలపై విమర్శలు గుప్పించారు.

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

- చింతపల్లి మండలం మాల్‌లో మార్కెట్ గోదాం ప్రారంభోత్సవం
- చింతపల్లి మండల కేంద్రంలో పోలీసు స్టేషన్ భవనానికి శంకుస్థాపన, మార్కెట్‌గోదాం ప్రారంభోత్సవం
- కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్మించిన గోదాం ప్రారంభోత్సవం
- రూ.6 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఐపీడీఎస్ విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన
- చందంపేటలోని నక్కలగండి ప్రాజెక్టు పనుల క్షేత్రస్థాయి పరిశీలన
- దేవరకొండ మండలం కొండభీమనపల్లిలో నిర్మించనున్న మినీ ట్యాంకుబండ్‌కు శంకుస్థాపన

పాత కష్టాలకు పాతర..
కొత్త ఆశల జాతర
8,9 పేజీల్లో

దేశానికే ఆదర్శం

రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శమని కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి రాజీవ్ రంజన్ మిశ్ర అన్నారు. శనివారం సూర్యాపేటలోని గొల్లబజార్‌లో రెండు పడక గదులను జిల్లా పాలనాధికారి కె.సురేంద్రమోహన్‌తో కలిసి ఆయన పరిశీలించారు. -3లో...



తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ చేసిన పౌర సరఫరాల శాఖ కమిషనర్

ఈనాడు డిజిటల్ సూర్యాపేట: పెట్రోల్ బంక్ కొలతల్లో తేడాలకు పాల్పడిన నిందింతులు, వారికి సహకరించిన జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి అశోక్‌రావును శుక్రవారం సూర్యాపేట జిల్లా పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితుడైన జిల్లా అధికారి అశోక్‌రావును పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ సస్పెండ్ చేశారు. హుజూర్‌నగర్ పట్టణంలో పసుపులేటి పెట్రోల్ బంకులో అక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు ఉన్నతాధికారులు ఫిర్యాదు చేశారు. వారి ఆదేశాల మేరకు జిల్లా తూనికలు, కొలతల అధికారి అశోక్‌రావు, జిల్లా అధికారులతో కలిసి పెట్రోల్ బంకుపై దాడులు చేశారు. అనంతరం బంకులోని పల్సర్ పెట్టెలను స్వాధీనం చేసుకున్నారు. ఈ పెట్టెలు పరీక్షలకు వెళ్తే నేరం నిరూపణ అవుతుందని భావించిన బంకు యాజమాని పసుపులేటి నాగయ్య తనిఖీలు చేసిన అధికారినే రహస్యంగా సంప్రదించారు. ఆధారాలు మాయం చేస్తే రూ.5 లక్షలు ముట్టజెప్పే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు అధికారి అశోక్‌రావు సాయంతో నకిలీ తాళాలు ఉపయోగించి ఈ నెల 5న పల్సర్ పెట్టెలు దహనం చేసిన విషయం తెలిసిందే. పోలీసుల విచారణలో ఈ విషయాలు వెలుగులోకి రావడంతో శుక్రవారం బంక్ యజమాని, జిల్లా అధికారి, మరికొందరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు పౌర సరఫరాల శాఖ కమిషనర్ సీవీ ఆనంద్ శాఖపరమైన చర్యలు తీసుకున్నారు. శనివారం రాత్రి అశోక్‌రావును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులు, ఉద్యోగులు ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ మరణాలకు అంతం లేదా..?

శిశుగృహకు చెందిన మరో పాప మృతి ★ 13కు చేరిన మృతుల సంఖ్య

నల్గొండ వన్ టౌన్, న్యూస్‌టుడే: ఏ తల్లులు కన్న బిడ్డలో శిశుగృహ ఆధీనంలోకి వచ్చి చనిపోతున్నారు.. కారణాలు ఏమైనా కావచ్చు.. జిల్లా కేంద్రంలో ఉన్న శిశుగృహలో వరుసగా పిల్లలు మరణిస్తున్నారు. ఇక్కడ ఆశ్రయం పొందిన లతిక(2).. హైదరాబాద్‌లోని నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం కన్నుమూసింది. అక్టోబర్‌లో చిన్నారిని శిశుగృహకు తీసుకొచ్చారు.

ఈ ఏడాది 13కు చేరిన మృతుల సంఖ్య..

2016లో ఆరుగురు పిల్లలు చనిపోగా... ఈ ఏడాది ఆగస్టులో ఇద్దరు, అక్టోబర్‌లో ఏడుగురు, నవంబర్‌లో ఇద్దరు, డిసెంబర్‌లో ఇద్దరు పిల్లలు చనిపోయారు. ప్రస్తుతం శిశుగృహలో దాదాపు 40 మందికి పైగా ఉన్నారు. వీరికి ఒక్కొక్కరికి పౌష్టికాహారం కోసం ప్రభుత్వం నెలకు రూ.2వేలు కేటాయిస్తుంది. కలెక్టర్ తన సొంత నిధుల నుంచి సుమారు రూ.35లక్షలను శిశుగృహ నిర్వహణ కోసం మంజూరు చేశారు.

వసతులు కల్పిస్తున్నామని చెబుతున్నా..

పిల్లల ఆలనాపాలనా ఎలా ఉంటుందో ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, మహిళా అధికారులను ప్రత్యేక బృందంగా కలెక్టర్ నియమించారు. జిల్లా కేంద్రాసుపత్రి నుంచి పిల్లల వైద్యులు రోజూ శిశుగృహకు చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించాలని ఆదేశాలు జారీచేశారు. వైద్యుల పర్యవేక్షణలోనే పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తున్నారు. గతంలో ఇచ్చిన టెట్రా పాలు చిన్నారుల మృతికి ప్రధాన కారణమనే ఆరోపణలు ఉన్నా.. వైద్యుల నివేదిక ఇంకా అందలేదని తెలుస్తోంది. వైద్య చికిత్సకు అవసరమైన వసతులు కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్నా పిల్లల మరణాలు ఆగడం లేదు.



శిశుగృహలో చిన్నారులను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ (పాతచిత్రం)

కలెక్టర్ సమీక్ష

శిశుగృహ పిల్లల మరణాలపై శనివారం సాయంత్రం అధికారులు, వైద్యులతో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ నల్గొండలో సమీక్షించారు. ప్రస్తుతం ఉన్న పిల్లలు, చనిపోయిన పిల్లలకు సంబంధించిన ఆరోగ్య వివరాలను శిశుగృహ నిర్వాహకులు కలెక్టర్‌కు ఆదివారం వెల్లడించనున్నారని తెలిసింది.

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

విభళాపురం(మోతె), న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురైన తనను భర్త పట్టించుకోవడం లేదని మనస్తాపం చెంది మహిళ ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మోతె మండలం విభళాపురంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం... విభళాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని బోడబండ్లగూడెం గ్రామానికి చెందిన దార శ్రీలత(26) ఉదయం స్నానాల గదిలోకి వెళ్లి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. ఇరుగు పొరుగువారు చూసి గాయాలపాలైన ఆమెను చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెందినట్లు తెలిపారు. మృతిరాలికి కుమారుడు, కూతురు ఉన్నారు. అనారోగ్యం పాలై శస్త్రచికిత్స చేయించుకున్న శ్రీలతను భర్త పట్టించుకోక పోవడంతోనే మృతిచెందిందని మృతురాలి తండ్రి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పథకాలపై ప్రచారం చేయాలి

కోదాడ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహించాలని భాజపా రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్ అన్నారు. శనివారం కోదాడలోని భాజపా కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ శక్తి కేంద్రాల అధ్యక్షుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 2019లో అధికారం చేపట్టడం ఖాయమన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.సత్యనారాయణరెడ్డి, ఇన్‌ఛార్జి శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వెంకట్రామయ్య, ఎన్.సులోచన, వి.సురేష్, బి.కృష్ణయ్య, రుక్మారావు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

ఆత్మకూర్(ఎం), న్యూస్‌టుడే : తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన నిరుద్యోగులు, విద్యార్థులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందని భారతీయ జనతా యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పట్నం కపిల్ ఆరోపించారు. నిరుద్యోగ సమస్యలపై యువమోర్చా ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూర్‌లో నిర్వహించిన నిరసన దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దీక్షలో భాజపా రాష్ట్ర నాయకుడు తుమ్మల మురళీధర్‌రెడ్డి, యువమోర్చా జిల్లా కార్యదర్శులు ఎ.అజయ్‌రెడ్డి, డి.కుమారస్వామి, బి.సత్యనారాయణ, జి.కాశీనాథ్, బిక్షపతి, మత్స్యచారి, ఎన్.సత్తిరెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడి దుర్మరణం

ముగ్గురు ఉపాధ్యాయినులకు తీవ్రగాయాలు

వెంకటేశ్వరనగర్ (మాల్), చింతపల్లి, న్యూస్‌టుడే: వారంతా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు. ... మరో అర్ధగంటలో బడికి వెళ్లి విద్యార్థులకు పాఠాలు బోధించే వారే. ఇంతలోనే జరిగిన రోడ్డు ప్రమాదం ఒకరిని బలికొనగా.. ముగ్గురు ఉపాధ్యాయినులను గాయాలపాల్జేసింది. ఈ ఘటన శనివారం నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలోని పోలేపల్లిరాంనగర్ సమీంపలో చోటు చేసుకుంది. చింతపల్లి ఎస్సై నాగభూషణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లో నివసించే వెంపటి శ్రీరాంరమేష్(32) మండలంలోని మల్లారెడ్డి గ్రామపంచాయతీలోని బోత్యతండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. రోజు మాదిరిగానే కారులో ఉపాధ్యాయులు సుమతి(దేన్యాతండా ప్రాథమిక పాఠశాల), రాధారాణి (వర్కాల ప్రాథమిక), సుమలత(తక్కళపల్లి ప్రాథమికోన్నత పాఠశాల)లు విధులు వస్తున్నారు. కుర్మేడ్ వైపు కారులో వస్తుండగా.. మాల్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ పోలేపల్లిరాంనగర్ సమీపంలో ఎదురెదురుగా ఢీకొంది. తీవ్రంగా గాయపడిన శ్రీరాంరమేష్‌తోపాటు ముగ్గురు ఉపాధ్యాయినులను చికిత్స నిమిత్తం 108లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా.. శ్రీరాంరమేష్ మృతి చెందారు. సుమతి, రాధారాణి కాళ్లు విరిగాయి. సుమలతకు తీవ్ర గాయాలయ్యాయి. చింతపల్లి ఎస్సై నాగభూషణ్‌రావు ఘటన స్థలానికి చేరుకొని విచారించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.



శ్రీరాంరమేష్ (పాతచిత్రం)



శ్రీరాంరమేష్ మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు, ట్రాక్టర్

శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన వెంపటి శ్రీరాంరమేష్(32) బోత్యతండాలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన నాలుగు సంవత్సరాల క్రితం చింతపల్లిలో నివాసం ఉండగా.. ఆయన భార్య అనారోగ్యంతో రెండేళ్ల క్రితం మృతి చెందారు. అతనికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. పిల్లలను పోషించేందుకు ఇబ్బందిగా ఉండటంతో ఏడాదిన్నర క్రితం మరో వివాహం చేసుకున్నారు. పిల్లల చదువుల నిమిత్తం ఇటీవల హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ప్రమాదవశాత్తు శ్రీరాంరమేష్ మరణించటంతో ఆయన కుటుంబంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడి తల్లిదండ్రులు వృద్ధులు. శ్రీరాంరమేష్ మృతి పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఆరుగురికి తీవ్రగాయాలు

మామిళ్లగూడెం(మోతె), న్యూస్‌టుడే: రోడ్డు దాటేందుకు ప్రయత్నిస్తుండగా కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని మామిళ్లగూడెం స్టేజీ వద్ద శనివారం ఉదయం జరిగింది. వివరాల ప్రకారం.. మండలంలోని విభళాపురం గ్రామానికి చెందిన ఎం.యలమంచి గ్రామం వైపు నుంచి వస్తూ రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో సూర్యాపేట వైపు నుంచి ఖమ్మం వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో యలమంచికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో సూర్యాపేట ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



అంబులెన్సులో క్షతగాత్రులు



మామిళ్లగూడెం వద్ద గాయపడిన యలమంచి

మునగాల వద్ద... మునగాల, న్యూస్‌టుడే: మండల కేంద్రం శివారులోని పెట్రోలు బంక్ సమీపంలో జాతీయ రహదారిపై శనివారం రాత్రి త్రుటిలో ప్రమాదం తప్పింది. వాహనచోదకుడు వై.లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం... గుడివాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారును, డీసీఎం అధిగమించే ప్రయత్నం చేయటంతో కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు పల్టీకొట్టి పక్కనే ఉన్న గోతిలో పడి ఐదురుగురికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 1033, 108లో కోదాడకు తరలించారు.

ఎంఎస్‌డబ్ల్యూ పరీక్ష వాయిదా

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో జనవరి 4న జరగాల్సిన ఎంఎస్ డబ్ల్యూ పరీక్షను వాయిదా వేసినట్లు ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆకుల రవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను తిరిగి ఈ నెల 10న నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	96–00	96–00
రిటైల్	111–00	116–00
డ్రెస్డ్	155–00	168–00
స్కిన్‌లెస్	183–00	197–00

EENADU CHAMPION CRICKET CUP

పోటా పోటీ

ఉత్కంఠగా 'స్ప్రైట్', ఈసీసీ-2017 పోటీలు

నల్గొండ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: నల్గొండ పరిధిలోని స్వామి రామానందతీర్థ ఇంజినీరింగ్ కళాశాలలో నారాయణ విద్యాసంస్థల సహకారంతో 'ఈనాడు'- స్ప్రైట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'ఈనాడు' ఛాంపియన్ క్రికెట్ కప్- 2017 పోటీలు హోరాహోరిగా కొనసాగుతున్నాయి. శనివారం నిర్వహించిన మూడు మ్యాచ్‌లు ఆసక్తిగా.. ఉత్సాహభరితంగా జరిగాయి. మొదటి మ్యాచ్ నుంచి చివరి మ్యాచ్ వరకు ఆయా జట్లు హోరాహోరిగా గెలుపు కోసం పోటీపడ్డాయి. మొదటి మ్యాచ్‌లో ప్రత్యర్థి జట్టు రాకపోవడంతో నల్గొండ ఆల్ఫా జూనియర్ కళాశాల జట్టు విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో ఇమాంపేట టీఎస్ మోడల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మూడో మ్యాచ్‌లో కోదాడ అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల, నాలుగో మ్యాచ్‌లో సూర్యాపేట శ్రీనిధి జూనియర్ కళాశాల జట్లు గెలుపొందాయి.

ఏడో రోజు ఫలితాలు

ఈనాడు ఛాంపియన్స్ క్రికెట్ కప్ 2017

31వ తేదీ జరిగే మ్యాచ్‌ల వివరాలు (జూనియర్స్ విభాగం)

స్వామి రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గ్రౌండ్, ఎస్.ఎల్.బి.సి., సాగర్‌రోడ్, నల్గొండ.

ఉదయం 7.30 గంటలకు: గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ, నల్గొండ X సినప్స్ జూనియర్ కాలేజి, మిర్యాలగూడ

ఉదయం 9.00 గంటలకు: ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి, నాగార్జునసాగర్ X టి.ఎస్. మోడల్ జూనియర్ కాలేజి, ఇమాంపేట,

మధ్యాహ్నం 11.00 గంటలకు: టి.ఎస్. మోడల్ జూనియర్ కాలేజీ, పెంచికల్‌పహాడ్, దేవరకొండ X డాన్‌బాస్కో జూనియర్ కళాశాల, నల్గొండ.

మధ్యాహ్నం 1.00 గంటకు: గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, యాదగిరిగుట్ట X కె.ఎల్.ఎన్. జూనియర్ కాలేజి, మిర్యాలగూడ

1వ తేదీ జరిగే మ్యాచ్‌ల వివరాలు (జూనియర్స్ విభాగం)

స్వామి రామానంద తీర్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ గ్రౌండ్, ఎస్.ఎల్.బి.సి., సాగర్‌రోడ్, నల్గొండ.

ఉదయం 7.30 గంటలకు: ఆల్ఫా జూనియర్ కాలేజి, నల్గొండ X శ్రీనిధి జూనియర్ కాలేజి, సూర్యాపేట.

ఉదయం 9.00 గంటలకు: అనురాగ్ పాలిటెక్నిక్ కాలేజి, కోదాడ X టి.ఎస్. మోడల్ జూనియర్ కాలేజి, పెంచికల్‌పహాడ్, దేవరకొండ; డాన్‌బాస్కో జూనియర్ కాలేజి, నల్గొండ జట్ల విజేత

ఉదయం 11.00 గంటలకు: ప్రభుత్వ జూనియర్ కాలేజి, యాదగిరిగుట్ట, కె.ఎల్.ఎన్. జూనియర్ కాలేజి, మిర్యాలగూడ జట్ల విజేత X టి.ఎస్. మోడల్ ప్రభుత్వ జూనియర్ కాలేజి, ఇమాంపేట, ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజి, నాగార్జునసాగర్ జట్ల విజేత

- ప్రతి జట్టు సభ్యులు కళాశాల గుర్తింపు కార్డుతో పాటు పదో తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా తీసుకురావాలి.
- సేఫ్టీ గార్డులు, ప్యాడ్లు, బ్యాట్లు, హెల్మెట్లు అన్నీ ఎవరికి వారే తెచ్చుకోవాలి.
- మ్యాచ్‌కు గంట ముందుగా టాస్ వేయబడును. కావున జట్లు గంట ముందుగా మైదానంలో ఉండాలి.
- పోటీల వివరాలను ఒకరోజు ముందే పత్రికలో ప్రచురిస్తాము. పాల్గొనే జట్ల క్రీడాకారులు గమనించగలరు.
- అభ్యంతరాలు ఏవైనా ఉంటే మ్యాచ్‌కు ముందే నివృత్తి చేసుకోగలరు.

మ్యాచ్‌కు వచ్చే ముందు ఈ నంబర్‌కు ఫోన్ చేసి రాగలరు. 7032726179

'ఆల్ఫా' విజయం

మొదటి మ్యాచ్‌లో నల్గొండ ఆల్ఫా జూనియర్ కళాశాల, నల్గొండ ప్రభుత్వ వొకేషనల్ కళాశాల జట్లు తలపడాల్సి ఉండగా ప్రభుత్వ వొకేషనల్ కళాశాల జట్టు రాకపోవడంతో ఆల్ఫా జట్టును విజేతగా ప్రకటించారు.

'ఇమాంపేట' జయకేతనం



ఇమాంపేట టీఎస్ మోడల్ కళాశాల జట్టు

రెండో మ్యాచ్‌లో ఇమాంపేట టీఎస్ మోడల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ది నల్గొండ జూనియర్ కళాశాల జట్లు తలపడగా 27 పరుగుల తేడాతో టీఎస్ మోడల్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇమాంపేట జట్టు నిర్ణీత పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 85 పరుగులు సాధించింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన ది నల్గొండ జూనియర్ కళాశాల జట్టు పది ఓవర్లలో 58 పరుగులకే ఆలౌట్ అయింది. టీఎస్ మోడల్ కళాశాల జట్టులోని వంశీ 9 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు.

'అనురాగ్' జయహో



కోదాడ అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు

మూడో మ్యాచ్‌లో కోదాడ అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల, కోదాడ సనా పాలిటెక్నిక్ కళాశాల జట్లు తలపడ్డాయి. అనురాగ్ పాలిటెక్నిక్ కళాశాల జట్టు విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన సనా కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 72 పరుగులు చేసింది. తరుణ్ 39 పరుగులు చేశాడు. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన అనురాగ్ కళాశాల జట్టు 9 ఓవర్లలోనే 73 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

'శ్రీనిధి' హవా



సూర్యాపేట శ్రీనిధి కళాశాల జట్టు

నాలుగో మ్యాచ్‌లో సూర్యాపేట శ్రీనిధి జూనియర్ కళాశాల, భువనగిరి శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాల జట్లు తలపడగా శ్రీనిధి జూనియర్ కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ప్రతిభ కళాశాల జట్టు నిర్ణీత పది ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 52 పరుగులు సాధించింది. ఆ తర్వాత బ్యాటింగ్ చేసిన శ్రీనిధి కళాశాల జట్టు 5.5 ఓవర్లలోనే 53 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది.

సంక్షేమ పథకాల అమలు ఆదర్శం

కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి రాజీవ్ రంజన్ మిశ్రా


చివ్వెంల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాజీవ్ రంజన్ మిశ్రా, జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్

చివ్వెంల, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సూర్యాపేట జిల్లాలో అమలు చేస్తున్న తీరు ఆదర్శనీయంగా ఉందని కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి రాజీవ్ రంజన్ మిశ్రా అన్నారు. శనివారం చివ్వెంల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర(పీహెచ్‌సీ)ను జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, వైద్య రంగాలపై దృష్టి సారించాయని తెలిపారు. చివ్వెంల ప్రాథమిక వైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి ఇక్కడ అధునికీకరించిన సదుపాయాలు, అందుతున్న సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలను మెరుగు పరిచేందుకు ఈ వైద్యశాల ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేసీఆర్ కిట్లు, ప్రసవం పొందిన మహిళలకు అందించే రూ. 12 వేలు(అమ్మ ఒడి) బాగున్నాయన్నారు. అనంతరం మండలంలోని బండమీది చందుపట్లలో గల ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాన్ని, అక్కడ పిల్లలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పలు సౌకర్యాలను పరిశీలించారు. వారి వెంట ఎంపీడీవో జె.వెంకటేశ్వర్‌రావు, వైద్యాధికారి బి.శ్రీనివాసరాజు, సిబ్బంది ఉన్నారు.

సూర్యాపేట గ్రామీణం: దేశంలోని అన్ని రాష్ట్రాలకు రెండు పడక గదుల ఇళ్లు ఆదర్శమని కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి రాజీవ్ రంజన్ మిశ్రా అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని గొల్లబజార్‌లో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను జిల్లా కలెక్టర్ కె.సురేంద్రమోహన్‌తో కలిసి పరిశీలించారు. కలెక్టర్ సురేంద్రమోహన్ మాట్లాడుతూ జిల్లాకు 5424 రెండు పడకల గదుల ఇళ్లు మంజూరయ్యాయని, ఇందులో 192 ఇళ్లల్లో లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేశారన్నారు. 2813 ఇళ్ల నిర్మాణాలు చివరి దశలో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ ఛైర్మన్ వై.వెంకటేశ్వర్లు, డీఆర్వో యాదిరెడ్డి, ఆర్డీవో మోహన్‌రావు, ఆర్అండ్‌బీ ఈఈ యాదగిరి, తహసీల్దార్ మహమూద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు: ఎస్పీ

జనగాం క్రాస్‌రోడ్డు(సూర్యాపేట గ్రామీణం), న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలను నడపవద్దని సూర్యాపేట ఎస్పీ ప్రకాశ్‌జాదవ్ అన్నారు. శనివారం సూర్యాపేట గ్రామీణ పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31ని పురస్కరించుకొని ఆదివారం పట్టణం, మండలకేంద్రాల్లో తనిఖీలు ముమ్మరంగా చేస్తామన్నారు. మద్యం తాగినట్లు తేలితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని ప్రచారం చేయడానికి రూపొందించిన గోడపత్రికను ఎస్పీ ఆవిష్కరించారు. ఆయన వెంట సూర్యాపేట డీఎస్పీ నాగేశ్వరరావు, సీఐ ప్రవీణ్‌రెడ్డి, ఎస్సై జి.శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.


సూర్యాపేట గ్రామీణ పోలీసుస్టేషన్‌లో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్పీ ప్రకాశ్‌జాదవ్

తొమ్మిది మంది ఎస్సైలకు పదోన్నతి

నల్గొండ నేరవిభాగం: జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పని చేస్తున్న తొమ్మిది మంది ఎస్సైలకు సీఐలుగా పదోన్నతి లభించింది. శనివారం డీఐజీ కార్యాలయం నుంచి ఎస్పీ కార్యాలయానికి ఆదేశాలు జారీ అయ్యాయి. పదోన్నతి పొందిన వారు ఒకటి, రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. వీడీఆర్ఎల్ ప్రసాద్ (నల్గొండ టూటౌన్), సురేష్‌బాబు (డీసీఆర్‌బీ), డీవీ.ప్రసాద్ (డిండి), ఎ.శివకుమార్ (తిప్పర్తి), వి.బాలగోపాల్ (చిట్యాల), డి.యాలాద్రి (చింతపల్లి), వై.గౌరినాయుడు (విజయపురి), ప్రమోద్‌కుమార్ (ఇంటిలిజెన్స్), ఆర్.ప్రసాద్‌రావు (మిర్యాలగూడ టూటౌన్) ఎస్సైలు పదోన్నతి పొందిన వారిలో ఉన్నారు.

ఫిబ్రవరి 4 నుంచి సీపీఎం రాష్ట్ర మహాసభలు

నల్గొండ వన్ టౌన్, న్యూస్‌టుడే: సీపీఎం రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 4 నుంచి 7 వరకు జరుగుతాయని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం నల్గొండలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం కరపత్రాలను విడుదల చేశారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి సాధనకు మహాజన పాదయాత్ర నిర్వహించామన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి ఉద్యమాలు చేపడుతున్నామని చెప్పారు. విదేశాల్లో దాగి ఉన్న నల్లధనాన్ని తీసుకొస్తానని ఇచ్చిన హామీని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎందుకు విస్మరించారో జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, బండ శ్రీశైలం, పట్టణ కార్యదర్శి ఎండీ సలీం, పాలడుగు నాగార్జున, సయ్యద్ హాషం, పాలడుగు ప్రభావతి, బొల్లు వసంతకుమార్, బక్కతట్ల శ్రీనివాస్, రామలింగయ్య, నర్సింహ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్

ఎంఈవోకు వినతి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలు ఏటా 10 శాతం ఫీజులు పెంచుకోవచ్చునని ఆచార్య తిరుపతిరావు కమిటీ సిఫార్సుల నను ఆమోదించవద్దని పీడీఎస్‌యూ నాయకులు కోరారు. శనివారం హుజూర్‌నగర్‌లోని ఎంఈవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. సంఘం డివిజన్ అధ్యక్షుడు చందర్‌రావు మాట్లాడుతూ ఫీజులు పెంచే యోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మధు, కోటేష్, వినోద్, సుభాష్, సంతోష్, సైదా, ప్రశాంత, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రిజర్వేషన్లు పెంచాలి

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: దివ్యాంగులకు విద్య, ఉద్యోగాలలో ఉన్న మూడు శాతం రిజర్వేషన్లను ఏడు శాతానికి పెంచాలని మండల దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. శనివారం హుజూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు వివాహ ప్రోత్సాహకాన్ని రూ.50 వేల నుంచి రూ.లక్షకు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. సమితి మండల ఇన్‌ఛార్జి ఇందిరాల పిచ్చయ్య, పాపయ్య, లక్ష్మణ్‌రావు, పుల్లయ్య, కాలం శ్రీనివాస్, వీరస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మేళ్లచెరువు, న్యూస్‌టుడే:

మేళ్లచెరువు: మండల కేంద్రంలో 10 లీటర్ల సారాను శనివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చింతలపాలెం నుంచి దాసు వెంకయ్య అనే వ్యక్తి తీసుకొస్తుండగా పట్టుకున్నారు.

హేమ్లాతండా: మండలంలోని కప్పలకుంట తండాలో ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన మరో వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ శనివారం తెలిపారు.

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన పులిచింతల వెంకటరెడ్డి, నాగారపు పాండు సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు.

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: హుజూర్‌నగర్‌లో సోమవారం జరిగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, దేవిశెట్టి రామమూర్తి, గుజ్జుల శ్రీనివాసరెడ్డి శనివారం సంయుక్త ప్రకటనలో కోరారు.

రామాపురం (మేళ్లచెరువు), న్యూస్‌టుడే: స్వచ్ఛ పక్వాడలో భాగంగా శనివారం రామాపురంలోని రెయిన్ ఇండస్ట్రీ సిబ్బంది గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిని శుభ్రం చేశారు. కప్పలకుంట తండా రోడ్డు వెంట కంపచెట్లను తొలగించారు. పరిశ్రమ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గరిడేపల్లి, న్యూస్‌టుడే: విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో పొనుగోడు శాఖ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా టి.భద్రయ్య, ఉపాధ్యక్షుడిగా ఎస్.వెంకటాచారి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.సత్యనారాయణ, కోశాధికారిగా టి.షన్ముఖాచారి, సహాయ కోశాధికారిగా లవణ్‌కుమార్ ఎన్నికయ్యారు.

గరిడేపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్, మిర్యాలగూడ రోడ్డు, కోదాడ రోడ్డు వెంట బస్సులు ఆగే స్థలాల వద్ద, కల్మల్‌చెరువు క్రాస్‌రోడ్డులో ఆర్టీసీ బస్సు వేళలు తెలిపే బోర్డులు ఏర్పాటుచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

పల్లె కబుర్లు

నేరేడుచర్ల, న్యూస్‌టుడే:

పెంచికల్‌దిన్న: పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాలను కలిపే అనుసంధాన రహదారులు అధ్వానంగా మారాయని ప్రయాణికులు చెబుతున్నారు.

జానల్‌దిన్న: వైకుంఠాపురం - జానల్‌దిన్న రోడ్డు వెంట కంప చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

కమలానగర్: చిల్లేపల్లి మేజర్ కాల్వ కింద చివరి భూములకు నీరు వెళ్లేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని రైతులు కోరుతున్నారు.


రామాపురం: గ్రామం నుంచి నేరేడుచర్ల మధ్య ఉన్న తారు రోడ్డు పలుచోట్ల గుంతలమయంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.

ప్రత్యేక పూజలు

కల్మల్‌చెరువు(గరిడేపల్లి), న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవాల సందర్భంగా కల్మల్‌చెరువు శ్రీ భూ, గోదా సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రయోదశి కావడంతో మహిళలు అమ్మవారికి కుంకుమ పూజలు, గరుడ వాహనసేవ నిర్వహించారు. పూజారులు మరింగంటి శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం పెంపునకు సరైన సమయమిదే

- పశువుల్లో రోగ నిరోధక శక్తి కోసం ముందస్తుగా టీకాలు
- 'న్యూస్‌టుడే'తో మండల పశు వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి



శ్రీనివాసరెడ్డి

రాబోయే రోజుల్లో పశువులకు నాణ్యమైన గ్రాసాన్ని అందించాల్సిన అవసరం ఉందని మేళ్లచెరువు మండల పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అధిక దిగుబడుల కోసం వాడే రసాయన మందుల వల్ల పశువులతో పాటు మనుషులు కూడా అనారోగ్యం బారిన పడుతున్నారని చెప్పారు. పశుపోషణపై శనివారం 'న్యూస్‌టుడే'తో ముచ్చటించారు.

మేళ్లచెరువు, న్యూస్‌టుడే:

ముఖాముఖి

న్యూస్‌టుడే: పశువుల ఆరోగ్యంపై శాఖా పరంగా తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

వైద్యాధికారి: రైతులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం. గాలికుంటు వ్యాధి నివారణకు ఏటా ముందస్తుగానే నివారణ టీకాలు వేస్తాం. మార్చి, ఏప్రిల్ నెలలో ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంది. దీనివల్ల 70 శాతం పశువుల ఆరోగ్యం కాపాడినట్లే.

న్యూ: ఈ వ్యాధి ఎలా సోకుతుంది?

వైద్యాధికారి: వాతావరణంలో మార్పు వల్ల ఈ వ్యాధి వస్తుంది. పశువుల గిట్టల మధ్య పుళ్లు ఏర్పడతాయి. మంటకు తట్టుకోలేక నాలుకతో మెత్తబరుస్తుంటాయి. కానీ. దీనివల్ల రెండురకాలుగా ఆరోగ్యం దెబ్బతింటుంది. దూడలైతే చనిపోయే ప్రమాదం ఉంది. నాలుక మంటతో పశువులు మేత తినలేవు. పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. వ్యవసాయం చేసే వాటిలో పని సామర్థ్యం తగ్గిపోతుంది.

న్యూ: పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయా?

వైద్యాధికారి: పశుగ్రాస విత్తనాలు రెండు రకాలు. ఏక వార్షిక, బహు వార్షిక పద్ధతుల్లో గ్రాసాన్ని పెంచుకోవచ్చు. జొన్న, మొక్కజొన్నను ఏకవార్షిక పంటగా చెబుతారు. సంవత్సరంలో నాలుగైదు సార్లు కోసి పశువులకు వేయవచ్చు. బహు వార్షికమంటే.. ఒకసారి వేస్తే మూడేళ్ల వరకు పలుమార్లు కోస్తూ మేతగా వేయవచ్చు. ఇది చెరుకు గడెలు మాదిరిగా పెరుగుతుంది. 12 సెంటీమీటర్లు కట్ చేసి నాటుతారు. పశుగ్రాస విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. జొన్న 5 కేజీలకు రూ.50 మాత్రమే. ఇదికూడా 50 శాతం రాయితీతో ఇస్తాం. బహువార్షిక పంట కోవన్, కో ఫోర్ పిలకలను వేయవచ్చు. ఒక్కొక్క కనికి రూ.10 పైసలు మాత్రమే ఉంటుంది. డెయిరీలు ఉన్నవారు ఎక్కువ శాతం ఈ గ్రాసాన్నే పెంచుతారు. గొర్రెలకైతే.. స్టైలో గ్రాసం పెంచాలి. ఇది పిల్లిపెసరలాగా ఉంటుంది. ఇవన్నీ ఆరోగ్యకరమైన పంటలే.

న్యూ: ఒక పాడి పశువుకు ఎలా మేతనందించాలి?

వైద్యాధికారి: సాధారణంగా ఒక పాడి పశువు ఒక వంతు పచ్చిగడ్డి తింటే రెండు వంతులు ఎండు గడ్డి తినాలి.

న్యూ: పాడి పశువులు ఎన్ని నెలలు పాలిస్తాయి. వాటి పోషణ ఎలా?

వైద్యాధికారి: సాధారణంగా పాడి పశువు ఏటా ఒక దూడకు జన్మనివ్వాలి. కొంతమంది రైతుల్లో అవగాహన ఉండదు. కానీ.. పోషణలో మెలకువలు పాటిస్తే పాల ఉత్పత్తి తగ్గకుండా చూసుకోవచ్చు. సాధారణంగా 9 నెలల పాటు ఒక గేదె పాలు ఇస్తుంది. ఆసుపత్రిలో ఆ విధానాన్ని మేం తెలియజేస్తున్నాం.

న్యూ: వేసవిలో గ్రాసం కొరత నివారణ చర్యలు తీసుకుంటున్నారా?

వైద్యాధికారి: రైతులను చైతన్యపరుస్తున్నాం. ప్రతి రైతు కనీసం పది గుంటల్లో పశు గ్రాసం వేయాలని ప్రభుత్వం ఆశిస్తోంది. ఫిబ్రవరి నుంచి జూన్ వరకు గ్రాసం అవసరం. అందుకే జనవరిలో ఈ గ్రాసాలను పెంచాలి. 45 రోజుల్లో కోతకు వస్తుంది. ఐదు కంటే ఎక్కువ పశువులు ఉన్న వారు పశుగ్రాసాన్ని పెంచటమే ఉత్తమం. అప్పుడే పాల ఉత్పత్తితో పాటు వెన్న శాతం తగినంతగా వస్తుంది. పశువుకు ఉదయం సుమారు పది కిలోలున్న ఒక మోపు పచ్చిగడ్డి, ఒక మోపు ఎండుగడ్డి వేయాలి. సాయంత్రం రెండు మోపులు ఎండుగడ్డి, ఒక మోపు పచ్చిగడ్డి వేయాలి. పచ్చిగడ్డి పాల ఉత్పత్తి పెరుగుదలకు, ఎండుగడ్డి వెన్న శాతం కోసం వాడాలి.


న్యూ: గొర్రెల పంపిణీ పథకం ఎంతవరకు వచ్చింది? అందరికీ ఇవ్వటం లేదనే ఆరోపణలపై మీరేమంటారు?

వైద్యాధికారి: మండలంలో మొత్తం 546 యూనిట్లు ఇవ్వాల్సి ఉంది. ఇప్పటివరకు 114 యూనిట్లు పంపిణీ చేశాం. మిగతా ప్రాంతాల్లో డిమాండ్ పెరిగింది. లభ్యత తగ్గింది. గొర్రెల సంపద కొరత కారణంగా యూనిట్ల పంపిణీ కాస్త ఆలస్యమవుతున్న మాట వాస్తవమే. కొనుగోలు చేసే చోట వాటి యజమానులను ఒప్పించి త్వరలోనే మిగతా యూనిట్లన్నీ పంపిణీ చేస్తాం.

న్యూ: పాడి సంపద ఎన్ని రకాలు?

వైద్యాధికారి: పాడి గేదెలు మూడు రకాలుగా ఉంటాయి. నాటు, గౌడు, ముర్రా జాతికి చెందినవి. వీటిలో ముర్రా జాతి గేదెలు రోజుకు 15 నుంచి 20 లీటర్ల వరకు పాలిస్తాయి. గౌడు జాతికి చెందినవి మాత్రం 7 నుంచి 10 లీటర్ల వరకు, నాటు గేదెలైతే.. మూడు నుంచి ఐదు లీటర్ల పాలే ఇస్తాయి. అయితే.. పాల దిగుబడి పెరిగే కొద్దీ వెన్న శాతం తక్కువ ఉంటుంది.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



మఠంపల్లిలో ఆయుత ధర్మదీక్ష గోడపత్రికలను విడుదల చేస్తున్న టీఎస్‌సీపీఎస్ ఈయూ నాయకులు

మఠంపల్లి, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను పద్ధతిని పునరుద్ధరించాలని టీఎస్‌సీపీఎస్ ఈయూ కోదాడ డివిజన్ అధ్యక్షుడు బడుగుల సైదులు కోరారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ జనవరి 7న గజ్వేల్‌లో తలపెట్టిన ఆయుత ధర్మదీక్ష ప్రచార గోడపత్రికలను శనివారం మఠంపల్లిలో ఎంఈవో చత్రూనాయక్‌తో కలిసి విడుదల చేశారు. కుటుంబానికి ఏవిధమైన భరోసా లేని కొత్త పింఛను పద్ధతిని రద్దు చేసేంత వరకు పోరాటం ఆగదన్నారు. అన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ఈ విధానాన్ని వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. కార్యక్రమంలో మండల బాధ్యులు ఆర్.బాలూనాయక్, ఎం.నరసింహారావు, బి.పవన్, ఆర్.శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, జాకీర్‌హుస్సేన్, లక్ష్మణ్‌నాయక్, వీరస్వామి, శివ, వెంకటేశ్వర్లు, రవీంద్రనాయక్, తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని మండల పీఎస్ ఈయూ అధ్యక్షుడు కె.కరుణాకర్ డిమాండ్ చేశారు. గజ్వేల్‌లో నిర్వహించే ధర్మదీక్ష గోడపత్రికలను శనివారం మేళ్లచెరువులో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. మండల విద్యాధికారి బి.సైదానాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బొల్లు రాంబాబు, భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, కోటి, గోపి, బడుగుల సైదులు, అంకులయ్య, బాలు, దస్తగిరి, పరిపూర్ణాచారి, బుల్లెయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మేళ్లచెరువులో గోడ పత్రికలు విడుదల చేస్తున్న నాయకులు

నూతన సంవత్సర వేడుకలు

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎండీఆర్ ఉన్నత పాఠశాలలో శనివారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. కరస్పాండెంట్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి కేకు కోశారు. విద్యార్థులు ఉత్సాహంగా ఆడిపాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసన్, భూపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో చిన్నారికి కేకు తినిపిస్తున్న దామోదర్‌రెడ్డి

పాలకవీడు గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని పాలకవీడు ఎస్సై యాదవేంద్రరెడ్డి ప్రజలకు సూచించారు. శనివారం పాలకవీడులో విలేకరులతో మాట్లాడారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సినిమాలు

హుజూర్‌నగర్: **శ్రీనివాస:** ఎంసీఏ **సాయిబాబా:** హలో

నేరేడుచర్ల: **వెంకట్రామా:** హలో

హుజూర్‌నగర్

బస్టాండ్ పునరుద్ధరణకు చర్యలు

నేరేడుచర్ల, న్యూస్‌టుడే: నేరేడుచర్ల బస్టాండ్‌ను పునరుద్ధరించేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు. ఊరికి దూరంగా ఉందని చాలాకాలం పాటు దీన్ని నిరుపయోగంగా ఉంచారు. ఆతర్వాత కొన్నేళ్లు లీజుకి ఇచ్చారు. ఇటీవల ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌ను తిరిగి స్వాధీనం చేసుకొన్నారు. కోదాడి డిపో మేనేజర్ ఆదేశాల మేరకు శనివారం బస్టాండ్ ఆవరణను చదును చేయించారు. ఆర్టీసీ అధికారి మూర్తి, శ్రీనివాస్, బస్టాండ్ స్థలదాత కొణతం ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి


హుజూర్‌గర్‌లో మురుగు కాలువను పరిశీలిస్తున్న దొంతగాని తదితరులు

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని నగర పంచాయతీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా శనివారం 13వ వార్డులో ప్రజలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. మురుగు కాలువల్లో చెత్తాచెదారాన్ని పారబోయద్దన్నారు. నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను వినియోగించవద్దని కోరారు. నగర పంచాయతీ కమిషనర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిగూడెం(పాలకవీడు గ్రామీణం), న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచి పత్తిపాక రాధ అన్నారు. శనివారం నాగిరెడ్డిగూడెంలో 'సత్వర అభివృద్ధి' అనే అంశంపై జరిగిన గ్రామసభలో మాట్లాడారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, ఇంకుడుగుంత నిర్మించుకోవాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి నిల్వల పరిరక్షణ తదితర అంశాలపై టీవోటీలు శ్రీనివాసరెడ్డి, ముత్తినేని శ్రీనివాస్ అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి జ్యోతి, అంగన్వాడీ ఉపాధ్యాయిని ధనలక్ష్మి, ఎఫ్ఏ కోటయ్య, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

అంజలీపురం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని హుజూర్‌నగర్‌ను బహిరంగ మల విసర్జన రహిత మండలం చేయాలని ఎంపీడీవో పి.శంకరయ్య అన్నారు. అంజలీపురంలో స్వచ్ఛభారత్ పథకం కింద మరుగుదొడ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు శనివారం చెక్కులను పంపిణీ చేశారు. సర్పంచి అల్లపూరి శోభ, కార్యదర్శి ఉపేందర్, శ్రీనివాస్, రవిబాబు, పాల్గొన్నారు.

లక్కవరం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: సర్పంచి చామకూరి గురుపాదం అధ్యక్షతన జరిగిన గ్రామసభ జరిగింది. సంపూర్ణ పారిశుద్ధ్యానికి సహకరించాలని ప్రజలను కోరారు. కార్యదర్శి శ్రీవిద్య, అనిల్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

కరక్కాయలగూడెం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: సర్పంచి దొంగరి అరుణ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఎంపీపీ గొట్టెముక్కుల నిర్మల, ఈవోపీఆర్డీ విజయశ్రీ, కార్యదర్శి సతీష్, రైతులు కీత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: సర్పంచి చీకూరి రాజు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈవోపీఆర్డీ విజయశ్రీ, విజయ తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: నాటు సారా తయారుచేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సీఐ కె..శ్రీనివాస్ అన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2017 జనవరి ఒకటి నుంచి ఇప్పటి వరకు 346 కేసులు నమోదు చేసి, 375 మంది అరెస్టు చేశామని తెలిపారు. నియోజకవర్గంలో 1,365 లీటర్ల నాటుసారా, 2,920 కేజీల నల్ల, తెల్లబెల్లాన్ని, 844 కేజీల పట్టికను స్వాధీనపరుచుకున్నామని చెప్పారు. 18 వాహనాలను సీజ్ చేశామని తెలిపారు. 501 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేశామని వెల్లడించారు. వీరిలో తిరిగి అమ్మకాలు చేస్తున్న 23 మందిపై కేసులు నమోదు చేశామని.. ఇద్దరి నుంచి రూ.1.10 లక్షల జరిమానా వసూలు చేశామన్నారు.

జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యోగాల సాధన పోరాటయాత్రను జయప్రదం చేయాలని పట్టణ కార్యదర్శి మీసాల అంజయ్య కోరారు. శనివారం హుజూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఎన్నికల సమయంలో ప్రగల్భాలు పలిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు ఆ ఊసెత్తటం లేదన్నారు. నిరుద్యోగుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఆచార్య కె.నాగేశ్వరరావు నాయకత్వంలో ఈ నెల 27 నుంచి చేపట్టిన సాధన పోరాటయాత్ర ఆదివారం జిల్లాలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, సాయి, కామళ్ల మార్క్స్, తోట వీరబాబు, హుస్సేన్, వెంకటేష్, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గుణాత్మక విద్యను బోధించాలి

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: అని ప్రభుత్వ పాఠశాలల్లో ఒత్తిడి లేకుండా గుణాత్మక విద్యను ఉపాధ్యాయులు బోధించాలని ఎంపీపీ భూక్యా జామా అన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) కాలమానిని,


మేళ్లచెరువులో కాలమానిని ఆవిష్కరిస్తున్న ఎంపీపీ జామా, ఎస్టీయూ ప్రతినిధులు

ప్రభుత్వ ఆదేశాల అనుబంధ పుస్తకం, టేబుల్ కాలమానిని శనివారం మేళ్లచెరువు మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో వంద శాతం అక్షరాస్యత కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మండల విద్యాధికారి సైదానాయక్, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముక్కా మధుసూదనరావు, మండల శాఖ అధ్యక్షుడు భూక్యా గోవిందునాయక్, ప్రధాన కార్యదర్శి ఇర్లాలచ్చిరెడ్డి, చింతలపాలెం శాఖ అధ్యక్షుడు కె.రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.గోపి, జిల్లా ఉపాధ్యక్షుడు ఓరుగంటి నాగేశ్వరరావు, హేమలత, వెంకటనారాయణ, రవీందర్, శ్రీనివాస్, జయరాం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేయాలని ఎంపీపీ భూక్యా జామా అన్నారు. మండల పంచాయతీ రాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, మేళ్లచెరువు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సందర్భంగా మేళ్లచెరువులో శనివారం వేర్వేరుగా సన్మాన సభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ఎంపీడీవో రామకృష్ణ, ఈవోఆర్డీ గ్యామా, ఎంఈవో సైదానాయక్, మండల వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు కొట్టే సైదేశ్వరరావు, బాణోతు బిక్రీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ


హుజూర్‌నగర్‌లో ఉపాధ్యాయులతో విద్యార్థులు


మేడారంలో ...

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. నగర పంచాయతీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్, విశ్రాంత ఎంఈవో దేవదానం, ఎస్ఎంసీ ఛైర్మన్ బోణోతు వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు పొనుగోతు లక్‌పతినాయక్, వెంకటరెడ్డి, ఆదినారాయణరెడ్డి, ప్రభాకర్‌రావు, ఆండాలు, రాజు, వెంకటేశ్వర్లు, సుదర్శన్‌రావు, ఉపేందర్, ముంతాజ్ పాల్గొన్నారు.

మేడారం (నేరేడుచర్ల), న్యూస్‌టుడే: మేడారం ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించారు. డీఈవోగా జాస్మిన్, ఎంఈవోగా సింధు, హెచ్‌ఎంగా విజయ్‌కుమార్ వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్.అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు కె.ఎల్లయ్య, జి.సతీష్, కె.సతీష్ పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా ఆటో స్టార్టర్లను తొలగించాలి

వేపలసింగారం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: వ్యవసాయ రంగానికి ఆదివారం అర్ధరాత్రి నుంచి నిరంతర విద్యుత్తు సరఫరా చేస్తున్నందున వ్యవసాయ మోటర్లకు అమర్చిన ఆటో స్టార్టర్లను స్వచ్ఛందంగా తొలగించాలని రైతులను ఎంపీడీవో పి.శంకరయ్య కోరారు. శనివారం వేపలసింగారంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఆటో స్టార్టర్ల వినియోగం వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. సర్పంచి కలకంద జయరాజు, పంచాయతీ కార్యదర్శి గిరిజాకుమారి, శ్యామ్‌కుమార్, మాజీ సర్పంచి గుజ్జుల నారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వేపలసింగారంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శంకరయ్య

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి


హుజూర్‌నగర్‌లో ఆహ్వానపత్రాలు విడుదల చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల స్థాయి కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆపార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జునరావు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ కోరారు. శనివారం హుజూర్‌నగర్‌లో ఆత్మీయ సమ్మేళనం ఆహ్వాన పత్రికలను విడుదల చేశారు. ముక్త్యాల బ్రాంచి కాలువ సమీపంలోని బూర నారాయణ మామిడి తోటలో సోమవారం ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని పేర్కొన్నారు. సమ్మేళనానికి పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి హాజరవుతారని పేర్కొన్నారు. చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఎస్‌కే మన్సూర్‌అలీ, సుతారి వేణుగోపాల్, ముశం సత్యనారాయణ, ఎస్‌కే సైదా, యరగాని గురవయ్య, కస్తాల శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే: పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష, కార్య నిర్వాహక అధ్యక్షులు చెక్కర వీరారెడ్డి, దొంగరి సత్యనారాయణ కోరారు. శనివారం కరక్కాయలగూడెంలో విలేకరులతో మాట్లాడారు. నిజామొద్దీన్, దొంగరి వెంకటేశ్వర్లు, ఎంపీపీ గొట్టెముక్కుల నిర్మల, ఉస్తేల గుర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియామకం

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: పట్టణ కాంగ్రెస్ పార్టీ మౌనార్టీ విభాగం అధ్యక్షుడిగా అబ్దుల్ రజాక్‌బాబాను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఎండీ నిజామొద్దీన్ జారీ చేసిన ఉత్తర్వులను శనివారం హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఉత్తమ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యనిర్వాహక అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ఐల వెంకన్న, యరగాని గురవయ్య, సుతారి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత పరిష్కారం చూపాలి

లక్కవరం(హుజూర్‌నగర్ గ్రామీణం), న్యూస్‌టుడే: లింగగిరి మేజర్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వైస్ ఎంపీపీ కోనుగంటి మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్ల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. కాలువలో నీటి ప్రవాహానికి చెత్తాచెదారం అడ్డుపడుతున్న విషయంపై ముఖ్యమంత్రి కేసీఆర్, కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎన్నెస్పీ అధికారులకు శనివారం పోస్టు కార్డులు పంపించారు. నియోజకవర్గ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొమ్మగాని సైదులుగౌడ్, మండల అధ్యక్షుడు సాముల ఉపేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోదాల లింగయ్య, చిన్న సైదులు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



చి॥ కట్ల సాయితేజ
ఉర్లుగొండ గ్రామం॥ మోతె మం॥

నేడు పుట్టిన రోజు జరుపుకుంటున్న మా తమ్ముడు సాయితేజకి జన్మదిన శుభాకాంక్షలు.

అన్నయ్య: కట్ల క్రాంతి

అమ్మనాన్న: కట్ల శ్రీనివాస - సునిత

తాతయ్య - నానమ్మ: కట్ల కన్నయ్య - సోమమ్మ

మాజీ సర్పంచ్

పెద్దనాన్న - పెద్దమ్మ: కట్ల రామనర్సయ్య - ధనలక్ష్మి

గ్రా॥ సర్పంచ్ ఉర్లుగొండ

తాతయ్య - అమ్మమ్మ: కాసాని పుల్లయ్య - పూలమ్మ

బృందావనపురం, నడిగుడెం మం॥

మేనమామ : కాసాని రామచందర్

మరియు బంధుమిత్రులు అభినందనలతో..

Pay Extra Rs. 20/- On Classified Print Ad
Your Ad appears in eenaduclassifieds.net for a Week
Contact: 91770 09937, 96528 85838

AGRIBUSINESS



సిరులు కురిపించే శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను మీ పిల్లలకు ఆస్తిగా ఇవ్వండి. అన్ని రకాల శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలు అతి తక్కువ ధరకే లభించును. ✆ 9177773683

AUTOMOTIVE



VEHICLES FOR SALE

2017 NEW **ASHOK** Leyland 51 Seaters 15,25,000/-. 2011 Leyland 210 Wheel Base 51 Seater 7,95,000/-. 2012 Swaraj Mazda 32 Seaters 6,95,000/-. Finance 75% available. ✆ 95333 31111.

BUSINESS SERVICES



BUSINESS OFFER

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపుఒత్తులు మీ ద్వారా తయారు చేయించి Byback తీసుకోబడును. రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73580 90036, 73973 21499.

LED Lights తయారుచేస్తూ రోజూ అధిక ఆదాయం సంపాదించండి. రా మెటీరియల్ ఫ్రీ. బైబ్యాక్ అగ్రి 2yrs. No Processing Fee ✆ 7840075254/ 7210864919

తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం 1 డ॥ నుండి 100 డ॥ క్యాండిల్స్ ఇంటి వద్ద నుండి తయారుచేయడం ద్వారా నెలకు 10000 సంపాదించవచ్చు. ✆ 99510 30593.

EDUCATION



అడ్మిషన్లు ప్రారంభం. యాదాద్రి జిల్లా ఆత్మకూర్ జూనియర్ కళాశాల, ఆత్మకూర్‌లో ప్రభుత్వ గుర్తింపుచే వృత్తివిద్యా కోర్సులు 1) ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్ 2) హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్. SSC ఉత్తీర్ణులైన పు.స్త్రీ అర్హులు. కోర్సులకు తొమ్మిది నెలల కాలపరిమితి. ✆ 99894 99978, 99858 58864.

For Advertisement Enquiry
Please Contact to
91770 09937
96528 85838

DISTANCE EDUCATION

Guidence for 10th, 12th, Degree, PG, MBA, MCA, B.Ed, D.Ed, B.Tech, ITI, LLB, M.Ph, PHD St. Aloysius March Exams ✆ 9160081597/ 7093266087

PEOPLE CARE



OLD AGE HOME

మీ ఇంటివద్ద వృద్ధులను చూసుకొనుటకు ఇంటిపని, వంటపని చేయుటకు ఆడవాళ్ళని మగవాళ్ళని 24 గం॥లు సర్వీస్సు ఇవ్వగలము. హైదరాబాద్. ✆ 97043 71576, 72860 26405.

REAL ESTATE



హైద్రాబాద్‌లో HMDA ప్లాట్లు అమ్మకానికి కలవు. బ్యాంకు లోన్ సౌకర్యం కలదు. మరియు ప్లాన్స్, కన్‌స్ట్రక్షన్ కొరకు సంప్రదించండి. Ph: 9912538383

FLAT FOR SALE

నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు గేటెడ్ కమ్యూనిటీలో 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15 లక్షలు, 18 లక్షలు ఎమినిటీస్ + ✆ 81010 10169, 81010 10168.

HOUSE FOR SALE

HMDA గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్ ఔటర్ రింగ్‌రోడ్ దగ్గర పెద్దఅంబర్‌పేట్ హైవే ఫేసింగ్ వెంచర్‌లలో 2BHK Indp. ఇండ్లు 80% లోన్. Ph: 8712555111

హయత్‌నగర్ పెద్దఅంబర్‌పేట్ వద్ద హైవేకి కేవలం 1/2 కి.మీ. దూరం, HMDA వెంచర్‌లో 167, 183, 220 గ॥లలో 2BHK Indp. హౌసెస్ అమ్మబడును. 80% లోన్. ✆ 9666685333.

శామీర్‌పేట దగ్గర HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధరలు 24 లక్షలు & 30 లక్షలు & ఓపెన్ ప్లాట్లు 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. PMAY స్కీం ద్వారా దాదాపు 2 1/2 లక్షల ఋణ మాఫీ ఆఫర్ కలదు. Hyd. అశోక్ 95159 79010.

రవీంద్రనగర్ కాలనీ దగ్గరలో గణేష్ టెంపుల్ 97గజాలు 3షటర్స్ కమర్షియల్ కాంప్లెక్స్ అమ్మబడును. Cont: 9701917646.

సూర్యాపేట వెంకటేశ్వర కాలనీ ఇల్లు 1700 sft, 363 చ॥గ॥ స్థలముతో North East కార్నర్ ఇల్లు అమ్మబడును. ధర: 85 లక్షలు. ✆ 90304 39030.

LAND FOR SALE

134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒజిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH 15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. 94401 83778, 94917 79999.

యాదాద్రి జిల్లా, రామన్నపేట మం॥ యన్నారం గ్రామం 6 1/2ఎ॥ తరి/కుష్కి, కక్కిరేని గ్రామశివారులోగల 1ఎ॥21గుం॥ కుష్కి మొత్తం 8ఎ॥1గుం॥ అమ్మబడును. ✆ 9948031399.

PLOT FOR SALE

Plot for sale 400 Sqyds @ Sri Balaji Gardens NH-9, Kathepalli Village, Near Suryapet. Adj to Kapil Homes Venture @ 2200 Per Sqyd. (Neg). ✆ 9676220009

అమ్మకంనకు తూ॥ ఉ॥ రోడ్డు గల ప్రహరీ గోడతో నిర్మించబడిన 370గ॥ స్థలము మీర్‌బాగ్ కాలనీ శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి MLA ఇంటి ప్రక్కన కలదు. సెల్: 98859 57421.

నల్గొండ పట్టణంలో Mlg రోడ్ మహిళా ప్రాంగణంకి ఆనుకొని 200చ॥గ॥ ప్లాట్లు అతి తక్కువ ధరకు అమ్మకానికి కలవు. సంప్ర॥ 97035 78010, 89191 87764.

డెవలప్‌మెంట్ ప్లాట్లు అమ్మకం పోచంపల్లిరోడ్ - ల్యాండ్ కన్వర్షన్ కంప్లీట్ స్వామి రామానంధతీర్థ ఇనిస్టిట్యూట్ దగ్గర కాంపౌండ్ వాల్ B.T. రోడ్లు, వాటర్‌ట్యాంక్, స్ట్రీట్‌లైట్స్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, పార్కు సౌకర్యాలతో... తక్షణ గృహ నిర్మాణ సౌకర్యం. ✆ 9505501401.

చిట్యాల రైల్వేస్టేషన్ రోడ్డుకు ఎదురుగా యూటర్న్ ముందు 510 గజాల భూమి 4 వైపుల రోడ్డు గల కమర్షియల్ మేన్‌రోడ్ ప్లాట్ అమ్మబడును. సెల్: 94406 37009, 91545 72009.

నల్గొండ పట్టణంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న DTCP లేఅవుట్ నేచర్ స్మార్ట్‌సిటీలో ఓపెన్‌ప్లాట్లు కలవు. 24hr వాటర్ సప్లై. అందమైన, విశాలమైన Parks, 60'& 40' feet roads, క్లబ్‌హౌజ్ & స్విమ్మింగ్‌పూల్, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, 80% వరకు బ్యాంక్‌లోన్ కలదు. ✆ 9866352723/ 8121018142.

హైద్రాబాద్ వనస్థలిపురం ఆదిబట్ల కొంగరకలాన్, ఇబ్రహీంపట్నం, తుర్కయాంజల్ ఏరియాల్లో ప్లాట్లు, ఇండ్లు, "&" కమర్షియల్ ప్లాట్లు అమ్మబడును. ✆ 9908624534

మానసవిహార్, మర్రిగూడ, నల్లగొండలో ప్లాటు నెం. 110 తూ॥, ది॥ 250 గ॥లు-1, 325 గ॥లు-1, మరియు 500 గ॥లు॥ ఉ॥ది॥ ప్లాట్లు అమ్మబడును. ✆ 92950 77701.

నల్గొండ టౌన్, Mlg రోడ్, Before హ్యాపీ హోమ్స్ దగ్గర, సౌత్ ఫేస్, మూడు వైపుల రోడ్, కమర్షియల్ 200 చ॥గ॥ గల ప్లాటు అమ్మకానికి కలదు. సంప్ర॥ 89859 26926.

పోచంపల్లిటౌన్ రామానందతీర్థ యూనివర్శిటీ ప్రక్కన అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేయబడిన సైట్‌లో ప్లాట్లు అమ్మకం (గృహనిర్మాణ సౌకర్యం) ✆ 8464850159.

నల్గొండ జిల్లా మునుగూడు మండల చెందూర్‌రోడ్డు 1400 sq.yd కమర్షియల్ స్థలం. రోడ్డుకు 2nd బిట్, చ.గ. 6,000/-. అర్జెంట్ అమ్మబడును. ✆ 9030383939.

మిర్యాలగూడ మున్సిపాలిటి ప్రకాశ్‌నగర్‌లోని గ్రీన్‌సిటి వెంచర్ వెనుక 520గజాల స్థలములో అన్నివసతులతో గల షెడ్ అమ్మకమునకు కలదు. ✆ 98856 77594, 93461 59559.

వరంగల్‌హైవే @ భువనగిరిలో HMDA అప్రూవ్డ్ L.P No. 68/17. Resi. ప్లాట్లు గ॥కే॥ 6,999/-, 80% బ్యాంక్‌లోన్ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్‌పూల్, లై॥టై॥ రి॥షిప్. ఫ్రీ. స్పా॥ రి॥ ✆ 9704919388

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

Hyd Road, పద్మనగర్, మహేంద్ర ఆయిల్‌మిల్ ఎదురుగా, 139 చ॥గ॥ నార్త్‌ఫేస్, మునుగోడు బైపాస్ రోడ్ నంది హిల్స్, ఈస్ట్‌ఫేస్ 250 చ॥గ॥ ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 90306 26612.

పాలకేంద్రము వెనకాల గల 180గజాలు ఈస్ట్, నార్త్‌వెస్ట్ ఫేస్ మెయిన్‌రోడ్‌కి అతిసమీపంలో గల ప్లాట్ అమ్మబడును. Cont: 9701917646.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PLOT FOR SALE
1750 Sq yards, 159 feet, Road side main Road,
CHARLAPALLY, NALGONDA
Land mark old Petrol Bunk
Call: 9951972222

SHOP FOR SALE

మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న ఎంపోరియం & మెన్స్‌వేర్ ఫర్నీచర్‌తో సహా అమ్మబడును. షాపు నెం. 56, రఘురామ కాంప్లెక్స్, రామగిరి, నల్లగొండ. ✆ 99512 44819, 80999 91214.

LEASE / RENT

LEASE


సూర్యాపేట కె.కె.రోడ్ "రోడ్ ఫేస్" నందు గల విజేత లాడ్జ్ & రెస్టారెంట్ 3 స్టేర్స్ బిల్డింగ్ విడివిడిగా & మొత్తంగా గాని లీజుకు ఇవ్వబడును. Ground ఫ్లోర్ రెస్టారెంట్స్‌కు సుమారు 3500 SFT & 1St & 2nd Floors 36 గదులతో గల లాడ్జి లేటెస్ట్ మోడల్స్‌తో అన్ని వసతులు గలది. సుమారు 8000 SFT బిల్డింగ్ & విశాలమైన 4000 SFT పార్కింగ్ వసతి గలది.
లీజుకు ఇవ్వబడును.
సంప్ర॥ **98490 75444**, **98481 95646**

సూర్యాపేట KKరోడ్ మమతా రెస్టారెంట్ ఎదురుగా Floorకు 2800 sft గల 4 స్టేర్స్ కమర్షియల్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్స్ Banks & ఆఫీస్‌లకు షాప్‌కు కిరాయికి ఇవ్వబడును. ✆ 98664 08929.

సూర్యాపేట KKరోడ్, విజయా డయాగ్నస్టిక్ సెంటర్ ఎదురు బజారులో 10 రూముల కమర్షియల్ బిల్డింగ్ (244 చ॥గ॥) హాస్పిటల్స్‌కు, బ్యాంకులకు, వాణిజ్య సంస్థలకు కిరాయికి ఇవ్వబడును. ✆ 93913 47449.

WANTED

భూమి కావలెను
భువనగిరి చుట్టుప్రక్కల 10 కి.మీ. పరిధిలో భువనగిరి మరియు చిట్యాల రోడ్‌లో కనీసం 40 Ft. రోడ్ గల సెకండ్ బిట్ అయిన పర్వాలేదు.
5 నుండి 10 ఎకరాల భూమి కావలెను
✆ 79894 21064



COMMERCIAL

నల్లగొండలోని ఇండస్ట్రీస్ కాలనీలో వున్న మా షెడ్డును, ఫ్యాక్టరీస్, ట్రాన్స్‌పోర్ట్స్, స్టోరేజిలకు ఇండస్ట్రీలకు మొదలగు వాటికి అద్దెకు ఇవ్వబడును. ✆ 91828 09043.

JOBS



వికలాంగులకు మాత్రమే. రండి కోర్స్ పూర్తి చేయండి. జాబ్‌తో వెళ్ళండి @ grow Dr.Reddy Foundation AGE: 18 - 35y, Qly: Min SSC, సికింద్రాబాద్ ✆ 9177787042/ 9000714503

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌లో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం.లు, మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95151 19570, 98493 26690.

ప్రముఖ సర్వేసంస్థలో 2 సంవత్సరాల వరకు సామాజిక, రాజకీయ అవగాహన ఉన్న వ్యక్తులు, సంస్థలు కావలెను. Qly: డిగ్రీ & ఎబో సం॥ప్ర॥ 7337409798/ 9640498417

DTP, తెలుగు, ఇంగ్లీష్, జిరాక్స్, ఆన్‌లైన్ అప్లికేషన్స్ చేయుటకు ఎక్స్‌పీరియన్స్ గల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. నల్గొండ. సాలరీ: 6000. Ph: 96033 75877.

హైదరాబాద్‌లోని ఒక చిన్న కుటుంబానికి ఇంటిలో ఉండి పసిబిడ్డను చూసుకోవటానికి మరియు వంట చేయటానికి ఇద్దరు మహిళలు కావలెను. వయసు 30 సం॥లు, అనుభవం 2-3 సం॥లు, జీతము: 10,000 - 12,000, 9848069663కు కాల్ చేయండి.

మిర్యాలగూడ సర్కార్స్ లక్ష్మి మిల్‌స్టోర్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన లేడి కంప్యూటర్ ఆపరేటర్ & ట్రాన్స్‌పోర్ట్ (త్రీవీలర్) బ్యాడ్జినెం. గల ఆటో డ్రైవర్ కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. ✆ 97006 19618.

చార్మ్స్/ ఎడిషన్ సిగరెట్ కంపెనీ సూర్యాపేటలో పనిచేయుటకు సేల్స్ సూపర్‌వైజర్స్ కావలెను. (టూ వీలర్ కంపల్సరీ). సెల్: 99661 57633, 70360 77999.

టెలివన్ సూర్యాపేట నందు పనిచేయుటకు డెలివరీ బాయ్స్ కావలెను. (Qly) SSC, Inter ఆపైన. Salary: 6800/-. సెల్: 98213 90834, 84482 99831.

Wanted High School Telugu Faculty, High School Tutor, Wardens & Computer Oper. in E.M. Cont: 92472 35502, 73968 96838.

హైద్రాబాద్ 5స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ కావలెను జీ: 8000/- 12000/- రూం+ భోజనం+ బస్‌పాస్ ఫ్రీ. Age: 18-25. No Fee. ✆ 7337004199/ 9553205592

Job Opening: Srikanth Textiles Industry. Qualification: MBA/Any Degree skills. English, Hindi. Cell: 94944 44164.

మిర్యాలగూడలో ఈదులగూడెం HP పెట్రోల్‌బంక్ నందు పనిచేయుటకు ఆసక్తి గల యువతీ/యువకులు కావలెను. పరిసర ప్రాంతాల వారు సంప్ర: 98665 51309, 92938 00999.

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకోండి. Ph: 9701763388

ENGINEERING

Leading Builder requires Poject Manager/ Sr. Civil Engineer, Min 5 Years Experiece. Good Computer Skills Must. Walk-in-Interview at AVR Gulmohar Homes, Miryalguda, Nalgonda-Dist. 9100461618

MEDICAL

Wanted M.S. Ortho Surgeon and B.Sc GNM or ANM Nurses for 50 Bed Multi Speciality Hospital Accommodation with Attractive Salary. Cont: 91820 95551.

TOURS & TRAVELS



గోవా, కర్ణాటక 20 క్షేత్రాలు జనవరి 19న, శిరిడి + 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రముల యాత్ర జనవరి 29న. శివరాత్రికి రామేశ్వరం 30 క్షే॥ ఫిబ్రవరి 7న. ✆ 98662 46466.

హాలీడేస్ నేవిగేటర్: శ్రీలంకయాత్ర 14/2, 19/2, చెన్నై @ 29,999/-, హైద్రాబాద్ @ 36,999, అన్ని వసతులతో ఉ & ద భారత, అంతర్జాతీయ యాత్రలకు. ✆ 9533444455/ 9533223366



రాజ్యాధికారానికి నిశ్శబ్ద విప్లవం: గద్దర్

నకిరేకల్, న్యూస్‌టుడే: రాజ్యాధికారం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సంఘటితమై నిశ్శబ్ద విప్లవం సృష్టించి పాలకులను మార్చాలని ప్రజా గాయకుడు గద్దర్ పిలుపునిచ్చారు. శనివారం రాత్రి నకిరేకల్ ప్రధాన కూడలిలో తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక (టీమాస్) ఆవిర్భావ సభలో మాట్లాడారు. ఎప్పటి నుంచో ఉన్న గొర్రెలు, బర్రెలు, చేపలు కాదు రాజ్యాధికారం కావాలని నినదించాలన్నారు. ఆర్థిక అసమానతలు, సామాజిక న్యాయం కోసం సంఘటితంగా ఉద్యమించాలన్నారు. ఉన్నత వర్గాల్లోని ఉత్తములను ఈ ఉద్యమంలో భాగస్వాములను చేయాలని గద్దర్ కోరారు. టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు మామిడి సర్వయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో రాష్ట్ర కన్వీనర్ జాన్‌వెస్లీ, జిల్లా కన్వీనర్ నారి ఐలయ్య, కందాళ ప్రమీల, బి.కొమురయ్య, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మాచర్ల సైదులు మాదిగ, శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చేతరాజు వెంకటేశ్వర్లు, కందుకూరి నర్సింహ, టీమాస్ మండల ఛైర్మన్ బృగుమహర్షి, కన్వీనర్ ఎస్‌కే.అమీర్‌పాష పాల్గొన్నారు. ప్రజలను సంఘటితం చేస్తామని నాయకులతో గద్దర్ ప్రమాణం చేయించారు.

ప్రజల తెలంగాణ రాలేదు

వేములపల్లి, న్యూస్‌టుడే: అమరుల త్యాగాలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నా ప్రజల తెలంగాణ రాలేదని, ఆర్థిక దోపిడీ అసమానతలు లేని తెలంగాణ సాధనకు అందరు కలవాల్సిన సమయం ఆసన్నమైందని ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక(టీమాస్) ఆవిర్భావ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా గ్రామస్థాయిలో ప్రజల సమస్యలలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. రాష్ట్రంలో మూతపడిన పరిశ్రమలు నేటికీ తెరవలేదని, ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని, ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం పోయిందన్నారు. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించడంతో పాటు రైతుల రుణ మాఫీ, కేజీ టు పీజీ ఉచిత విద్యను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో పేదలకోసం రెండు పడక గదుల ఇళ్ళను కట్టిస్తామని, ఎస్సీలకు మూడెకరాల భూమిని ఇస్తామని చెప్పి ఏ ఒక్కరిద్దరికో ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. టీమాస్ ద్వారా శాస్త్రీయ అవగాహన కల్పించేందుకు వివిధ గ్రామాలలో ప్రజలను కలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు జూలకంటి రంగారెడ్డి, టీమాస్ రాష్ట్ర కన్వీనర్ జాన్ వెస్లీ, నాగరాజ్, కిషన్, ఆనంద్, సర్పంచి జడ రాములు, కెవీపీఎస్ రాష్ట్ర నాయకుడు రెమిడాల పరశురాములు, పురుషోత్తంరెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లిలో మాట్లాడుతున్న ప్రజానౌక గద్దర్

ఆలస్యంగా నడిచిన రైళ్లు

నీలగిరి, న్యూస్‌టుడే: గుంటూరు, నల్గొండ, సికింద్రాబాద్ మార్గంలో పలు రైళ్లు శనివారం మధ్యాహ్నం ఆలస్యంగా నడిచాయి. నల్గొండ, బీబీనగర్ మధ్య రామన్నపేట సమీపంలో వంతెన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. రైల్వే అధికారులు ముందస్తుగా ప్రకటించిన విధంగా శనివారం మధ్యాహ్నం రామన్నపేటలో పల్నాడు, రేపల్లె రైళ్లు, నల్గొండలో జన్మభూమి, శబరి, రేపల్లె రైళ్లను ఆపారు. 20 నిమిషాలు ఆలస్యంగా నడుస్తాయని అధికారులు చెప్పినా 40 నిమిషాలకు పైగా రైళ్లనుఆపారని ప్రయాణికులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

సారం ఎరగని యంత్రాంగం

(మొదటి పేజీ తరువాయి) పూర్తి చేయాలని సూచించింది. మొదటి సంవత్సరం హడావుడి చేసిన వ్యవసాయ శాఖ అధికారులు.. తర్వాత పని ఒత్తిడి పేరుతో పట్టించుకోలేదు. అనుకున్న లక్ష్యం నెరవేరలేదు. నామమాత్రంగా కార్డులు పంపిణీ చేసి చేతులు దులుపుకొన్నారు.

నిత్యం సమస్యలతో సతమతం

ఏఈవోలకు మినీ కిట్లు ఇచ్చి మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలని చెబుతున్న ప్రభుత్వం.. వ్యవసాయ శాఖ కార్యాలయాలకు సొంత భవనాలు సమకూర్చలేదు. అద్దె భవనాలలో మినీ కిట్లు ఏర్పాటు చేసుకుని మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేసే అవకాశాలు తక్కువ. దీనికి తోడు రెండేళ్లలో చేయనివి ఇప్పుడు ఒక్కసారి చేయాలన్నా కష్టమే. చివరి సంవత్సరం పూర్తవుతున్నా పరీక్షలు చేయలేని స్థితిలో యంత్రాంగం ఉంది. ఖరీఫ్ సీజన్ ఆరంభంలోనే రైతు సమగ్ర సర్వే చేపట్టారు. అప్పుడు అధికారులు బిజీగా ఉండటంతో మట్టినమూనాల సేకరణ, పరీక్షల జోలికి వెళ్లలేదు. ఇప్పుడు చేద్దామంటే రైతులు రబీకి సన్నద్ధమవుతున్నారు. ఖరీఫ్ పొలం కోయగానే రబీ నార్లు పోసుకుంటున్నారు. దీంతో నమూనాల సేకరణ కష్టంగా మారింది.

నీరుగారుతున్న లక్ష్యం

రైతులు రసాయన ఎరువులు ఎక్కువగా వాడటంతో భూమిలో మొక్కలకు అవసరమైన పోషకాల లభ్యత తగ్గుతోంది. పెట్టుబడి భారం పెరుగుతోంది. ఎరువుల వాడకం పెరిగే కొద్దీ ప్రభుత్వంపై రాయితీ భారం తడిసిమోపెడవుతోంది. దీన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం అన్ని సమస్యలకు మూలమైన భూసార పరీక్షలు చేయించి తగిన విధంగా మోతాదు ప్రకారం ఎరువులు వాడేలా ప్రోత్సహించడానికి పథకం ప్రవేశపెట్టింది. అయినా లక్ష్యం నీరుగారుతోంది. రైతులకు పెట్టుబడి పెరగడం, కేంద్రానికి రాయితీ తప్పడం లేదు.

ఆనకట్ట భద్రత, పనుల నాణ్యతపై రాజీ లేదు

'న్యూస్‌టుడే'తో డ్యామ్ ఎస్ఈ రమేష్

ముఖాముఖి



రమేష్

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న నాగార్జునసాగర్ డ్యామ్ భద్రతపై ఎప్పటికప్పుడు సందేహాలు ముసురుకుంటున్నాయి. మరమ్మతుల నాణ్యతపై పలుపత్రికల్లో వస్తున్న వార్తా కథనాలు జనంలో అనుమానాలకు తావిస్తోంది. నాసి రకం మెటీరియల్ వాడటం వల్లే తరచూ మరమ్మతులు చేయాల్సి వస్తోందన్న ప్రశ్నలకు నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్ఈ రమేష్ సమాధానాలిచ్చారు. ఆయన 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో పలు కీలక అంశాలపై ముచ్చటించారు.

న్యూస్‌టుడే: సాగర్ డ్యామ్ పటిష్ఠత, మరమ్మతుల్లో లోపాలపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. ?

ఎస్ఈ: సాగర్ డ్యామ్‌కు ఎక్కడ చిన్న లోపం ఏర్పడినా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. మరమ్మతుల్లో లోపాలు అనే ఆరోపణల్లో వాస్తవం లేదు. ఎప్పటికప్పుడు క్వాలిటీ కంట్రోల్ అధికారులు మరమ్మత్తు పనులను పర్యవేక్షిస్తున్నారు. డ్యామ్ నిర్వహణ విషయంలో అన్ని రకాల భద్రత చర్యలు తీసుకుంటున్నాం. నాణ్యతపై ఎలాంటి రాజీ లేదు.

న్యూస్‌టుడే: డ్యామ్ క్రస్టుగేట్ల లీకేజీలు, పటిష్ఠత ఏవిధంగా ఉంది. వీటిపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. వాటిపై మీ సమాధానం?

ఎస్ఈ: సాగర్ ప్రధాన డ్యామ్‌కు ఉన్న క్రస్టుగేట్లు అన్నీ పూర్తిస్థాయి పనిచేస్తున్నాయి. వాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. క్రస్టుగేట్లపై వస్తున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదు. ఇటీవల డ్యాం భద్రత అధ్యయన కమిటీ కూడా గేట్ల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. వర్షాకాలానికి ముందే గేట్లకు కావాల్సిన గ్రీజింగ్, రబ్బర్ బుష్‌లు కొత్తవి బిగించి సిద్ధంగా ఉంచాం. ఎప్పుడూ గేట్లు పైకి లేవలేదన్న సందర్భాలు లేవు.

న్యూస్‌టుడే: డైవర్షన్ టన్నెల్ మూసివేత మరమ్మతులు ఎంతవరకు వచ్చాయి. దీనికి ఎంత వ్యయం చేస్తున్నారు.?

ఎస్: డైవర్షన్ టన్నెల్ మూసివేత పనులు కొనసాగుతున్నాయి. మూసివేతకు సంబంధించి ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు వచ్చాయి. కొన్ని సాంకేతికపరమైన అంశాలపై కొంత ఆలస్యం అవుతుంది. త్వరలోనే అన్ని పనులను పూర్తి చేస్తాం. డైవర్షన్ టన్నెల్ మూసివేతకు రూ. 2.3 కోట్ల వ్యయం చేస్తున్నాం.

న్యూస్‌టుడే: డ్యామ్ గ్యాలరీలో సీపేజీ నీరు వచ్చే రంధ్రాలు పూడిపోవడంతో సీపేజ్ నీరు సులువుగా వెళ్లటం లేదన్న ఆరోపణలు న్నాయి.

ఎస్ఈ: డ్యామ్ గ్యాలరీలో జలాశయం నుంచి సీపేజీ నీరు ఎక్కడా ఆగకుండా పూర్తిగా బయటకు వస్తోంది. సీపేజీ నీరొచ్చే రంధ్రాలు అన్నీ మంచిగా పనిచేస్తున్నాయి. డ్యామ్ భద్రత అధ్యయన కమిటీ పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేసింది. వాటిని తు.చ తప్పకుండా పాటిస్తున్నాం.

న్యూస్‌టుడే: డ్యామ్‌కు ఇరువైపుల ఉన్న మట్టికట్ట రాతి రివిట్‌మెంట్ బాగా దెబ్బతింది. వాటి మరమ్మతుల సంగతేమిటి?

ఎస్ఈ: డ్యామ్‌కు ఇరువైపుల ఉన్న మట్టికట్ట రాళ్లు గతంలోనే పలు సందర్భాల్లో కదిలాయి. ప్రస్తుతం వాటికి మళ్లీ పూర్తిస్థాయి మరమ్మతులు నిర్వహించడానికి సుమారు రూ. 50 లక్షలతో పనులు చేపట్టాం. ఆ పనులు కూడా వేగవంతంగా సాగుతున్నాయి.

న్యూస్‌టుడే: సాగర్ కాలనీల్లో చాలా ఆక్రమణలు, అక్రమ కట్టడాలు సాగుతున్నాయి. వీటిపై మీరు తీసుకునే చర్యలు ఏమిటి?

ఎస్ఈ: సాగర్ కాలనీలలో చాలా ఆక్రమణలు, అక్రమ కట్టడాలు నిర్వహిస్తున్నట్లు నా దృష్టికి కూడా వచ్చింది. ఆక్రమణలు, అక్రమ కట్టడాలు నిర్వహించిన వారిపై శాఖ, చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

న్యూస్‌టుడే: కాలనీలలో రహదారులు, డ్రైనేజీ, వీధిదీపాల సమస్యలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్ఐ: సాగర్ కాలనీలలో దెబ్బతిన్న అంతర్గత రహదారుల స్థానంలో సీసీ, బీటీ రోడ్లను వేస్తున్నాం, డ్రైనేజీ విషయంలో మిగిలిన పనులపై ఉన్నతాధికారులకు నివేదికలను అందజేశాం. నిధులు అందగానే వాటిని కూడా పూర్తిచేస్తాం.

న్యూస్‌టుడే: సాగర్‌లోని పార్కుల సుందరీకరణ పనులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయి. వాటిని ఎప్పటికి పూర్తి చేస్తారు?

ఎస్ఈ: పార్కుల సుందరీకరణ పనులను సాధ్యమైనంత త్వరలో పూర్తి చేస్తాం.

నడిగూడెం కోటపై డాక్యుమెంటరీ

నడిగూడెం, న్యూస్‌టుడే: పురాతన, చారిత్రక కట్టడాలను పరిరక్షించే భావితరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ నడిగూడెం కోటపై



నడిగూడెం కోటలో విద్యార్థులచే సన్నివేశాల చిత్రీకరణ

విద్యార్థుల చేత డాక్యుమెంటరీ తీస్తున్నట్లు తెలుగు ఉపాధ్యాయుడు సుశర్మ తెలిపారు. శనివారం నడిగూడెం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులచే కోటపై చిత్రీకరణ చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి కోటను సంరక్షించాలనే ఆశయంతో నివేదిక అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు అనిత, రేహానా, సునిత తదితరులు పాల్గొన్నారు.

ఎంజీయూ దైనందిని ఆవిష్కరణ



దైనందినిని ఆవిష్కరిస్తున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్ తదితరులు

నల్గొండ టౌన్, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం- 2018 దైనందినిని శనివారం యూనివర్సిటీ ప్రాంగణంలో వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్ ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ అన్ని వివరాలతో డైరీని రూపొందించినట్లు తెలిపారు. అధ్యాపకులు అల్వాల్ రవి, మిర్యాల రమేష్, ఆకుల రవి, దోమల రమేష్, శ్వేత, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ఈ ఏడాది అధికంగా ఆస్తి నష్టం నివారణ

డీఎఫ్‌వో యజ్ఞనారాయణ

నల్గొండ అర్బన్, న్యూస్‌టుడే: గతేడాదితో పోల్చితే ఈ సంవత్సరం ఆస్తి నష్టాన్ని అధికంగా నివారించగలిగామని డీఎఫ్‌వో యజ్ఞనారాయణ అన్నారు. శనివారం నల్గొండలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1,065 చిన్న ప్రమాదాలు, 51 తీవ్ర ప్రమాదాల స్థలాలకు అగ్నిమాపక వాహనాలు వెళ్లాయని వెల్లడించారు. రూ.18.62 కోట్ల ఆస్తి నష్టం జరగ్గా.. 61.89 కోట్ల ప్రజా ఆస్తిని కాపాడినట్లు తెలిపారు. ఏడాది కాలంలో ఎన్‌వోసీల ద్వారా రూ. 14.55 లక్షల ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందన్నారు. అగ్నిప్రమాదాల నివారణపై 409 అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. ఉమ్మడి జిల్లా అగ్నిమాపక శాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రెండు ఉత్తమ సేవా పథకాలు అందజేసిందన్నారు. ఎస్ఎఫ్‌వో శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

లెక్కలు చూస్తే మత్తు దిగాల్సిందే...!

(మొదటి పేజీ తరువాయి) గురవుతున్నారు. కుటుంబాలకు పుట్టెడు శోకాన్ని మిగులుస్తున్నారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. అడ్డగోలుగా వాహనాలు పిల్లలకు ఇవ్వడంతో అవగాహన లేకుండా వాటిని నడుపుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఏడాది న్నర క్రితం మేళ్లచెరువు మండలంలో ముగ్గురు పదో తరగతి విద్యార్థులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోయారు. సమాజంలో జరుగుతున్న ఇలాంటి సంఘటనలతో తల్లిదండ్రులకు కనువిప్పు కలగడం లేదు. తమ వరకూ వచ్చేదాకా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కుటుంబంలో ఎవరికైనా ఇలాంటి ప్రమాదం జరిగిన తర్వాత మేలుకుంటున్నారు. అప్పటికే జరగాల్సిన నష్టం అంతా జరిగిపోతుంది.

చిక్కిన వారికి కౌన్సిలింగ్

తనిఖీల్లో పట్టుబడుతున్న వారికి వాహన చోదకులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల్లో ప్రత్యేకంగా కౌన్సిలింగ్‌ను నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే వారు కల్లు తాగి తమ ద్విచక్రవాహనాలపై రావడంతో చాలా మంది పట్టుబడుతున్నారు. పట్టుబడిన వారందరికీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇస్తున్నారు. మద్యంతాగి వాహనాలు నడపడం వల్ల కలిగే రోడ్డు ప్రమాదాలు, అనర్థాల గురించి లఘుచిత్ర దృశ్యాలను వాహనదారులకు చూపిస్తున్నారు.

నల్గొండ జిల్లాలో

నెల	పట్టుబడిన వారు	జరిమానా చెల్లించిన వారు	జైలు శిక్ష పడిన వారు	జరిమానా మొత్తం (రూ. లక్షల్లో)
ఆగస్టు	266	254	12	4.86
సెప్టెంబరు	246	237	9	4.50
అక్టోబరు	161	155	6	2.94
నవంబరు	212	204	8	3.87
మొత్తం	**885**	**850**	**35**	**16.17**

యాదాద్రి భువనగిరి జిల్లాలో..

నెల	పట్టుబడిన వారు	జరిమానా చెల్లించిన వారు	జైలు శిక్ష పడిన వారు	జరిమానా మొత్తం (రూ. లక్షల్లో)
ఆగస్టు	248	197	51	3.62
సెప్టెంబరు	237	204	33	4.85
అక్టోబరు	217	174	43	2.70
నవంబరు	186	157	29	1.20
మొత్తం	**888**	**732**	**156**	**12.37**

ఆందోళన కలిగిస్తున్న లెక్కలు...

నాలుగు నెలల కాలంలో జిల్లాలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి సంఖ్య 1200. వీరిలో 93 మందికి జైలు శిక్ష పడింది. నమోదైన మొత్తం కేసుల్లో జరిమానా రూ. 16.94 లక్షలు పడింది. పట్టుబడిన వాహన చోదకులకు రూ. 2 వేల రూపాయలతో పాటు నిబంధనలకు విరుద్ధంగా మద్యం తాగిన వారికి జైలు శిక్ష కూడా విధిస్తున్నారు. కొంత మంది వాహనచోదకులు ఏకంగా మూడు రోజుల జైలు శిక్ష పడిన వారు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నల్గొండ సంక్షేమం, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం, నల్గొండ నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 3, 4, 5 తేదీల్లో నల్గొండలో జరిగే యువ నాయకత్వం, యువజన అభివృద్ధి, యువ చైతన్య శిక్షణ కార్యక్రమానికి ఆసక్తి గల యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలని కేంద్రం వలంటీర్ దాసరి సైదులు తెలిపారు. 15 నుంచి 29 ఏళ్లలోపు ఉన్న యువత మంగళవారం లోపు కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు జరిగే శిక్షణలో ఉచిత భోజన వసతి, ప్రయాణ ఖర్చులు, శిక్షణ అనంతరం ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు. వివరాలకు 08682-224864, 83741 82333 నంబర్లనుసంప్రదించాలన్నారు.

నల్గొండ సంక్షేమం: జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఐదోతరగతి నుంచి పదోతరగతి వరకు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రీమెట్రిక్ ఉపకారవేతనాలు మంజూరు చేసేందుకు ఆన్‌లైన్ దరఖాస్తు గడువును జనవరి 31 వరకు పెంచినట్లు ఎస్సీ అభివృద్ధి అధికారి సర్వోత్తమ్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ఈపాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

నల్గొండ అర్బన్,: జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసేందుకు ఒప్పంద వైద్యుల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. నర్సింగరావు తెలిపారు. స్త్రీ వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్యులు, అనస్తీషియా, రేడియాలజీ విభాగాలలో అర్హత కలిగిన వారు జనవరి 9 వరకు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలనిసూచించారు.

గురుకులం సూపర్ స్టూడెంట్స్

★ మన టీవీ ప్రత్యక్ష ప్రసారంలో విద్యార్థులతో పాఠ్యాంశాల బోధన

★ బోధన సామర్థ్యాల పెంపునకు దోహదం

రాజపేట, న్యూస్‌టుడే:

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థుల్లోని బోధన నైపుణ్యాలను వెలికితీసి సానబట్టాలనే ఉద్దేశంతో రూపొందించిందే 'సూపర్ స్టూడెంట్స్'. పాఠశాల స్థాయి నుంచే భావ వ్యక్తీకరణలో సామర్థ్యాలను పెంచేందుకు గురుకుల విద్యాలయాల సంస్థ అనేక విధాలుగా కసరత్తు చేస్తోంది. విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడంతోపాటు తోటి విద్యార్థుల్లో మరింత పట్టుదల పెంచేలా చేయాలనే సంకల్పంతో సంస్థ ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా 'సూపర్ స్టూడెంట్స్' ఎంపిక ప్రక్రియకు సంస్థ శ్రీకారం చుట్టింది. ఎదురుగా నలుగురితో మాట్లాడాలన్నా కొంతమంది జంకుతుంటారు. ఎలాంటి తడబాటు లేకుండా సూటిగా సుత్తి లేకుండా విషయాన్ని చెప్పే విద్యార్థులను దఫాలుగా వడపోసి ఎంపిక చేసి ఆయా పాఠ్యాంశాలను బోధించే ప్రక్రియను చేపట్టారు.



మనటీవీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా పాఠ్యాంశాన్ని బోధిస్తున్న రాజపేట గురుకుల విద్యార్థి సన్నీ (పాతచిత్రం)

వీరు బోధించిన పాఠాలు మన టీవీలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రసారమైన విషయం తెలిసిందే. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 16 మంది విద్యార్థులు ఈ ప్రత్యక్ష ప్రసారంలో పాల్గొనడం విశేషం.

ఆత్మవిశ్వాసం పెంచేందుకు

చదువుకుంటూనే సంపాదించడం ఎలా అనే విషయాలను వివరించడానికి సూపర్ స్టూడెంట్ కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తారు. జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జూనియర్ స్థాయి విద్యార్థికి రూ. 400, సీనియర్ స్థాయి విద్యార్థికి రూ. 500 నగదును ఇస్తారు. అలాగే రాష్ట్రస్థాయిలో మన టీవీలో పాఠ్యాంశం బోధనకు ఎంపికైన సీనియర్ విభాగం విద్యార్థికి రూ. 1500, జూనియర్ విభాగం విద్యార్థికి రూ. 1000 ప్రోత్సాహకంగా అందించడం విశేషం. విద్యార్థుల ముందు నిలబడి బోధన చేయడంతో భయం పోవడమే కాకుండా ఆత్మవిశ్వాసం పెరిగి చాలా మంది విద్యార్థులు బోధన చేయడానికి సన్నద్ధం అవుతారన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా..

రాష్ట్రస్థాయిలో బోధన చేయడానికి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా టీవీలో బోధన చేసేందుకు ఒక్కొక్కరికి ఒకరోజు సమయం కేటాయిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా బోధన చేస్తున్న సమయంలో మనటీవీలో లైవ్ ద్వారా విద్యార్థులందరూ వీక్షించే ఏర్పాటు చేస్తారు. తాము చెప్పబోయే పాఠ్యాంశం బోధన విధానంపై ప్రతిభావంతంగా బోధించే కొంతమంది విద్యార్థులను ఎంపిక చేస్తారు. వీరికి రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో సబ్జెక్టు అధ్యాపకుల ఖాళీలున్నచోట బోధించే అవకాశం సంస్థ కల్పిస్తుంది. ఇందుకు గౌరవ వేతనం కూడా అందనుండటంతో చదువుతోపాటు ప్రతిభ కల విద్యార్థులకు సంపాదించుకునే ఉంటుందని సంస్థ వర్గాలు భావిస్తున్నాయి.

ఆకులో అంతర్నిర్మాణంపై



రాజపేట సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన ఎన్. సన్నీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆయన స్వతహాగా మాటకారి అయినందుకు అధ్యాపకులు సూపర్‌స్టూడెంట్స్ విభాగంపై దృష్టిపెట్టమని సలహాఇచ్చారు. ఆ క్రమంలో మొదట పాఠశాల స్థాయిలో, అనంతరం జిల్లా స్థాయిలో ఆగస్టు నెలలో ఆలేరు కళాశాలలో జరిగిన పోటీలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికయ్యాడు. జీవశాస్త్రంలోని 'ఆకులు-అంతర్నిర్మాణం' పాఠ్యాంశాన్ని డిసెంబర్ 6న మనటీవీ ప్రత్యక్షప్రసారం ద్వారా బోధించాడు. సన్నీ చూపిన బోధన ప్రతిభకు సంస్థ వర్గాలు జ్ఞాపికతోపాటు రూ. 1500 నగదును ప్రోత్సాహంగా అందించారు.

ఎంపిక జరుగుతుంది ఇలా..

ప్రతి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల నుంచి సబ్జెక్టుకు సంబంధం లేకుండా అన్ని పాఠ్యాంశాల నుంచి బాగా చెప్పే విద్యార్థులను పాఠశాల స్థాయిలో ముందుగా ఎంపిక చేస్తారు. విశ్లేషణాత్మకంగా ఎదుటి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేసే ప్రతిభావంతులైన ముగ్గురు విద్యార్థులను 5 నుంచి 8 తరగతి వరకు జూనియర్ విభాగం నుంచి.. 9వతరగతి నుంచి ఇంటర్ వరకు సీనియర్ విభాగం నుంచి ముగ్గురిని ఎంపిక చేస్తారు. ప్రతి పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థుల చొప్పున ఎంపిక చేస్తారు. పాఠశాల స్థాయిలో ఎంపికైన విద్యార్థుల వడపోత అనంతరం తిరిగి జిల్లా స్థాయిలో ఎంపిక ఉంటుంది. సీనియర్, జూనియర్ విభాగాల నుంచి నలుగురి చొప్పున అయిదుగురు సీనియర్ అధ్యాపక, ఉపాధ్యాయుల సమక్షంలో బోధన చేయిస్తారు. విద్యార్థులను ఆకట్టుకునేలా ఆంగ్లంలో ధారాళంగా మాట్లాడి చక్కగా అన్నిరకాల పాఠ్యాంశాలను బోధించిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారు.

గత సంవత్సరం మనటీవీలో బోధన



శివమాధవ్ రాజపేట గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. గైడ్ అధ్యాపకుడు రామ్మోహన్ సూచనల మేరకు గత విద్యాసంవత్సరంలో సూపర్ స్టూడెంట్ కార్యక్రమంలో భాగంగా దశలవారీగా నిర్వహించిన పోటీలో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. శివమాధవ్ గణితంలో చూపిన బోధన సామర్థ్యానికి సంస్థ వర్గాలు ప్రత్యేకంగా అభినందించాయి. బోధనలో చూపిన ప్రతిభకు సంస్థ సహకారంతో భారత్‌దర్శన్ విహారయాత్రకు ఎంపిక కావడం విశేషం. మొదట్లో మనటీవీ స్టూడియోలో కొంతమేర భయం అనిపించినా అదో మధురమైన అనుభూతిని కలిగించందంటున్నాడు.

బోధన సామర్థ్యాల పెంపునకు దోహదం

లక్ష్మీనారాయణ, ప్రిన్సిపల్, రాజపేట



సూపర్ స్టూడెంట్స్ ప్రక్రియ విద్యార్థుల్లో బోధన సామర్థ్యాల పెంపునకు ఎంతగానో దోహదపడుతుంది. మన టీవీ ప్రతక్ష ప్రసారం ద్వారా పాఠ్యాంశాన్ని బోధించడంతో తోటి విద్యార్థుల్లోనూ మరింత పట్టుదల పెరుగుతుంది. ఎంపికైన విద్యార్థులకు జీవితంలోనే మరచిపోలేని అనుభూతి మిగులుతుంది. సంస్థ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ సారథ్యంలో సంస్థ పరంగా చేపడుతున్న వినూత్న కార్యక్రమాలతో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడమేకాక వారిని ప్రోత్సహించడం మరింత మంచి పరిణామం.



భువనగిరి మండలం రాయగిరిలో పేలుడులో కూలిన ఇల్లు

భువనగిరి మండలం రాయగిరిలో సెప్టెంబరు 4న అర్ధరాత్రి పేలుడు ధాటికి ఓ ఇల్లు కూలింది. అందులో నిద్రిస్తున్న తల్లి, ఆమె ఇద్దరు కుమారులు మృత్యువాత పడ్డారు



పరువు కోసం సూర్యాపేట పట్టణంలో ఆత్మహత్యకు పాల్పడిన కుటుంబం

సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి జనార్దన్, అతడి భార్య, కోడలు, కొడుకు, మనమలు, మనవరాళ్ల సామూహిక బలవన్మరణం ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టించింది.



రాజపేట మండలం పాముకుంటలో నిరుపేద కుటుంబానికి చెందిన ఏడుగురు అనుమానాస్పద మృతి

ఏడాది చివరలో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పాముకుంట సమీపంలో ఏడుగురి కుటుంబ సభ్యుల అకాల బలవన్మరణం పాలయ్యారు



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలో ఆర్టీసీ వజ్ర బస్సు-ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఏడుగురు వ్యక్తులు మృత్యువాత పడ్దారు.

పాత కష్టాలకు పాతర... కొత్త ఆశల జాతర





● ఉమ్మడి జిల్లాలో పెరిగిన హత్యలు, ఆత్మహత్యల సంస్కృతి

● రాజకీయాల్లోనూ అనూహ్య మార్పులు

● రైతులకు దక్కని గిట్టుబాటు ధర ● అభివృద్ధి పనుల్లో పెరిగిన వేగం

కాల గమనంలో మరో ఏడాది ముగిసింది. ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది కొన్ని ఆనందాలు చోటుచేసుకోగా, మరికొన్ని విషాదాలను మిగిల్చింది. నల్గొండ జిల్లా నుంచి విడివడి కొత్త జిల్లా కేంద్రాలుగా మనుగడలోకి వచ్చిన సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలు అభివృద్ధిలో పాత నల్గొండ జిల్లాతో పోటీ పడుతున్నాయి. ప్రభుత్వమూ అందుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించడమూ ఇతర జిల్లాల కంటే నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలు అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయి. *ఈనాడు నల్గొండ:*

పెరిగిన చావులు

ఒకప్పుడు హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాలకే పరిమితమైన హత్యలు, ఆత్మహత్యల సంస్కృతి 2017లో ఉమ్మడి జిల్లాను అత్యధికంగా ప్రభావితం చేసింది. రహదారి ప్రమాదాల సంగతి సరేసరి.



సైదయ్యచౌదరి మృతదేహం

★ భూతగాదాలతో నల్గొండ పట్టణ నడిబొడ్డున, ఎస్పీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఓ హోటల్‌లో జరిగిన సైదయ్యచౌదరి అనే స్థిరాస్తి వ్యాపారి హత్య ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

★ యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని స్వాతి, నరేశ్‌ల ఆత్మహత్య, హత్య కేసు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులకు సవాలు విసిరింది. ఈ కేసులో ఏం జరిగిందనే వివరాలను పోలీసులు ఇప్పటికీ వెల్లడించకపోవడం గమనార్హం.



స్వాతి, నరేష్ (పాతచిత్రాలు)

★ దసరా పండుగ ముగిసిన కొన్ని గంటలకే అక్టోబరు 1న మునగాల మండలం మొద్దుల చెరువు వద్ద జగ్గయ్యపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన ఘటనలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే దుర్మరణం పాలవగా... దాదాపు 12 మందికిపైగా క్షతగాత్రులయ్యారు.

★ గతంతో పోలిస్తే ఈ ఏడాది రహదారి ప్రమాదాలు ఎక్కువగానే జరిగాయి. హైదరాబాద్ - విజయవాడ 65వ నెంబరు జాతీయ రహదారి మూడు జిల్లాల గుండా పోవడం, అద్దంకి - నార్కట్‌పల్లి లాంటి రాష్ట్ర రహదారులు ఉండటంతో ప్రమాదాల తీవ్రత గతంలో కంటే పెరిగింది. ఈ ఏడాది మూడు జిల్లాలో రహదారి ప్రమాదాల్లో సుమారు 650 మందికిపైగా మృతిచెందినట్లు సంబంధిత వర్గాల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో ఒక్క నల్గొండ జిల్లాలోనే 334 ప్రమాదాల్లో 362 మంది మృతిచెందడం ఆందోళన కలిగించే పరిణామమే.

★ ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఓంకార్ కుమారుడు, ప్రసిద్ధ వైద్యుడు మద్దికాయల విజయ్‌కుమార్, అతడి అత్త సావిత్రమ్మ అగస్టులో కట్టంగూరు మండలం ముత్యాలమ్మగూడెం వద్ద జరిగిన రహదారి ప్రమాదంలో మృతిచెందారు.

★ మే నెల 17న మోతె మండల కేంద్రం శివారులో డీసీఎం వ్యాన్-లారీ ఢీకొన్న ప్రమాదంలో పెళ్లి కొడుకు సహా ఐదుగురు మృత్యువాత పడ్డారు. 16 మంది గాయపడ్డారు.



మే 17న మోతె వద్ద జరిగిన ప్రమాదంలో మరణించిన పెళ్లి కొడుకు భౌతికకాయం వద్ద రోదిస్తున్న బంధువులు

★ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఒకే సారి నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఎస్పీలను బదిలీ చేయడం కొంత గందరగోళాన్ని సృష్టించింది. గతంలో ఎస్పీగా పనిచేసిన ప్రకాశ్‌రెడ్డి జనమైత్రి ద్వారా ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నం చేయగా... ప్రస్తుత ఎస్పీ శ్రీనివాసరావు నల్గొండ జిల్లాలో దామిని అనే కార్యక్రమం ద్వారా ఆడపిల్లల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నారు.

రాజకీయాల్లో అనూహ్య మార్పులు



డిసెంబర్ 14న ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో తెరాసలో చేరుతున్న తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు ఉమామాధవరెడ్డి, ఆమె తనయుడు సందీప్‌రెడ్డి

ఒకప్పుడు కమ్యూనిస్టుల కంచుకోటగా ప్రసిద్ధిచెందిన నల్గొండ జిల్లా ప్రస్తుతం కొత్త రకం రాజకీయాలతో అనేక రంగులు పులుముకుంటోంది. కమ్యూనిస్టులు ఉమ్మడి జిల్లాలో రోజురోజుకు బలహీనపడుతుండగా.... అధికార తెరాస, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. కాంగ్రెస్ ఉద్దండులుగా పేరుపొందిన టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శాసనసభలో ప్రతిపక్ష నేత జానారెడ్డి, కోమటిరెడ్డి సోదరులందరూ ఇక్కడి వారే కావడంతో అధికార పార్టీకి ఢీ అంటే ఢీ అనేలా రాజకీయం నడుస్తోంది. మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఐక్యతను చాటుతుండగా... ప్రతిపక్షంలో మాత్రం వర్గ రాజకీయాలు బహిరంగంగానే నడుస్తున్నాయి.

★ ఒకప్పుడు జిల్లాలో ఒక వెలుగు వెలుగిన తెలుగుదేశం పార్టీ ఈ ఏడాది పూర్తిగా జవసత్వాలు కోల్పోయింది. నల్గొండ, సూర్యాపేట జిల్లాల పార్టీ అధ్యక్షులు బిల్యానాయక్, పటేల్ రమేశ్‌రెడ్డి రేవంత్‌రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోగా... భువనగిరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఉమామాధవరెడ్డి, ఆమె తనయుడు, తెదేపా యాదాద్రి జిల్లా అధ్యక్షుడు సందీప్‌రెడ్డితో కలిసి అధికార పార్టీలో చేరారు. నల్గొండ నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన తెదేపా నేత కంచర్ల భూపాల్‌రెడ్డి మంత్రి జగదీశ్‌రెడ్డి అండతో తెరాసలో చేరారు.

★ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తెరాసకు ప్రత్యామ్నాయంగా భాజపాను నిర్మించాలనే లక్ష్యంతో మే నెలలో ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్‌షా మూడు రోజుల పాటు నల్గొండ జిల్లాలో పర్యటించారు. క్షేత్రస్థాయి నుంచి కార్యకర్తల్ని ఎన్నికలకు సమాయత్తం చేయడమే లక్ష్యంగా సాగిన ఈ పర్యటన జిల్లాలో భాజపా శ్రేణులకు ఉత్సాహాన్ని కలిగించింది. అయితే ఈ ఉత్సాహాన్ని తర్వాతి కాలంలో ఆ పార్టీ కొనసాగించకపోవడంతో అప్పటి ఉత్సాహం కాస్తా నీరుగారిపోయింది.

★ తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ లేని విధంగా ఉమ్మడి జిల్లాలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంది. దీంతో వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ పోరు హోరాహోరు తప్పదని రాజకీయ వేత్తలు విశ్లేషిస్తున్నారు. వచ్చే ఏడాది (2018) చివరి నాటికి ఎన్నికలు వస్తాయని ప్రచారం అవుతున్న దృష్ట్యా ప్రధాన పార్టీల నుంచి కప్పదాట్లు, వలసలు మరిన్ని ఉండనున్నాయి.



మే 23న త్రిపురారం మండలంలో కేంద్ర పథకాల లబ్ధిపై ఓ కుటుంబంతో మాట్లాడుతున్న భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా

ఎప్పటిలాగే అన్నదాత పరిస్థితి

ఆరుగాలం కష్టించి పనిచేసిన అన్నదాతకు పంట వేసినప్పటి నుంచి అది కోతకు వచ్చేదాకా దిన దిన గండంగా తయారైంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరుణ దేవుడు ఆలస్యంగా కరుణించడంతో మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ లాంటి ఆయకట్టు ప్రాంతాలతో సహా ఉమ్మడి జిల్లాలోని రైతులు పత్తి పంట సాగుపై మొగ్గుచూపారు. గత ఖరీఫ్‌లో పత్తికి ధర బాగా పలకడంతో ఈ ఏడాదీ అధిక ధర ఉంటుందనే ఉద్దేశంతో అసలు సాగు విస్తీర్ణం కన్నా ఎక్కువగా పత్తిని వేశారు. తీరా పత్తి చేతికి రాకముందే వడగళ్ల వాన, అకాల వర్షాలతో పత్తి తడిసి ముద్దయింది. మరోవైపు రంగు మారిన పత్తిని వ్యాపారులు అసలు కొనకపోగా.... మంచి పత్తిని సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరకు కొనుగోలు చేశారు. భారత పత్తి సంస్థ (సీసీఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు సాగినా మద్దతు ధర మాత్రం ఎక్కడా రాలేదు. ప్రస్తుతం అన్ని చోట్ల పత్తిని రైతులు అమ్ముకోవడంతో ఇప్పుడు బహిరంగ మార్కెట్లో గరిష్ఠ ధర పలుకుతోంది. తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, సూర్యాపేట, పెన్‌పహడ్ ప్రాంతాల్లో నకిలీ విత్తనాల బెడదతో రైతు ఆర్థికంగా చితికి పోయారు.



దోమపోటుకు దెబ్బతిన్న వరి

★ వరి రైతులనూ ఈ ఏడాదీ ఆదుకోలేదు. తొలకరిలో మంచి వర్షాలు కురిసినా నాట్ల తర్వాత దాదాపు రెండు నెలలు వరుణుడు ముఖం చాటేయడంతో ఎలాగోలా పంటను బతికించినా కోతల సమయంలో వచ్చిన దోమపోటు వల్ల దిగుబడులు సగానికి సగం పడిపోయాయి. దీంతో పెట్టిన పెట్టుబడీ రాక అన్నదాత అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి నెలకొంది.

★ బిందు సేద్యం, యాంత్రీకరణకు నిధుల మంజూరులో స్పష్టత లేకపోవడంతో రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రభుత్వం విడుదల చేసిన నాలుగు విడుతల రుణామాఫీ పథకం పూర్తవగా... కొన్ని చోట్ల రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

మార్కెట్ల నిర్మాణంలో 'ఈనాడు' కృషి

ఉమ్మడి జిల్లా రైతులకు కలగా మారిన నిమ్మ, బత్తాయి, దొండ మార్కెట్ల ఏర్పాటులో 'ఈనాడు' రైతుల పక్షం పోరాడింది. వారు పడుతున్న బాధలను ఎప్పటికప్పుడు కథనాల రూపంలో వెలుగులోకి తీసుకురావడంతో ప్రభుత్వం స్పందించింది. నల్గొండ జిల్లా గంధంవారిగూడెం వద్ద బత్తాయి మార్కెట్, పీఏ పల్లి మండలం కోనమేకలవారిగూడెం వద్ద దొండ మార్కెట్ పనులు ఇప్పటికే ప్రారంభమయి చివరి దశలో ఉండగా... నకిరేకల్‌లో నిమ్మ మార్కెట్ పనులు ప్రారంభమయ్యాయి.





బత్తాయి, దొండ మార్కెట్‌లను ఏర్పాటు చేయాలని నల్గొండలో ఆందోళన చేస్తున్న రైతులు (పాతచిత్రాలు)

వడివడిగా అభివృద్ధి పనులు

తెలంగాణ తిరుపతిగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కేసీఆర్ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయ నిర్మాణ పనులు వడివడిగా సాగుతున్నాయి. ఇటీవలే పలువురు ఉన్నతాధికారులతో కలిసి ప్రత్యక్షంగా అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ముఖ్యమంత్రి పనుల్లో వేగం పెంచాలని గుత్తేదారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ స్వామి వారి జయంతోత్సవాల వరకు ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేసి భక్తులకు స్వామి వారి దర్శనభాగ్యం కలిగించాలని సూచించారు. మరో వైపు తెలంగాణ రాష్ట్రానికి వెలుగులు నింపే 4 వేల మెగావాట్ల యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం పనులు కూడా చురుకుగా సాగుతున్నాయి. దిగ్గజ ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీహెచ్‌ఈఎల్ నిర్మించనున్న ఈ ప్లాంటుకు ఇటీవలే తొలి విడుతగా ప్రభుత్వం రూ. 417 కోట్ల చెక్కును అందజేసింది. దామరచర్ల మండల కేంద్రంలో జెన్‌కో సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో అధికారుల పర్యవేక్షణ పెరిగింది.

★ అక్టోబరు 12న సూర్యాపేట జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట జిల్లా కేంద్రాభివృద్ధికి ప్రత్యేక నిధి కింద నిధులు కేటాయించారు. పట్టణంలోని అంతర్గత రహదారులతో సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు తన నిధి నుంచి డబ్బులు మంజూరు చేయడంతో ఆ పనులు ప్రస్తుతం ప్రతిపాదనల దశదాటి ప్రారంభోత్సవానికి చేరుకుంటున్నాయి.

★ నల్గొండతో పాటు సూర్యాపేట జిల్లాకు వైద్య కళాశాల మంజూరు ఈ ఏడాదిలో మరో కీలక పరిణామం. ఎన్నో ఏళ్లుగా వైద్య కళాశాల కోసం ఎదురుచూస్తున్న ఉమ్మడి జిల్లా ప్రజలకు రెండు వైద్య కళాశాలలు ఏర్పాటు కావడం సంతోషించదగ్గ పరిణామమే.



నవంబర్ 24న యాదాద్రి క్షేత్రాభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సీఎం కేసీఆర్

అంతుచిక్కని వ్యాధితో రాయితీ గొర్రెలు మృత్యువాత

యాదగిరిగుట్ట పట్టణం, న్యూస్‌టుడే :


ప్రభుత్వం రాయితీతో అందించిన గొర్రెల్లో ఇలా చిన్న పిల్లలు

❖ ఆందోళనలతో లబ్ధిదారులు

❖ పెంపకంపై అవగాహనలేమే కారణమంటున్న అధికారులు

రాష్ట్రంలో మాంసాహార ఉత్పత్తితో పాటు గొర్రెల పెంపకంపై ఆధారపడి బతికే గొల్ల, కుర్మలకు ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'గొర్రెల పంపిణీ పథకం' ప్రవేశపెట్టింది. సర్కారు నిర్ణయం గొప్పదే అయినా పథకం అమలులో క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ కొరవడటం మూలంగా లక్ష్యం నీరుగారిపోతోంది. ప్రభుత్వం ఇటీవల రాయితీపై పంపిణీ చేసిన గొర్రెలకు రోగాలు సోకుతున్నాయి. అంతుచిక్కని వ్యాధితో మూగజీవాలు విలవిల్లాడుతూ మృత్యువాత పడుతుండటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. దీంతో అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్న చందంగా మారింది వారి పరిస్థితి.

☛ ఈ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో గొర్రెలను కొనుగోలు చేసి యాదాద్రి భువనగిరి జిల్లాకు దిగుమతి చేస్తున్నారు. ఒక యూనిట్‌కు 20 గొర్రెలు, పొట్టేలు కలిపి మొత్తం 21 జీవాలుంటాయి. ఒక యూనిట్ విలువ రూ.1.25 లక్షలు కాగా, అందులో ప్రభుత్వం 75శాతం రాయితీతో రూ.93,750లను మిగితా రూ.31,250 లబ్ధిదారుడు చెల్లించాలి. జిల్లా వ్యాప్తంగా ఈ సంవత్సరం 16 వేల యూనిట్లు లక్ష్యంగా కాగా ప్రస్తుతం 6,000 యూనిట్ల కింద 1,26,000 గొర్రెలను పంపిణీ చేశారు. పథకం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు దాదాపుగా 3,100 గొర్రెలు చనిపోయాయి. మరి కొన్ని అస్వస్థతకు లోనై ఉన్నాయి.

లబ్ధిదారుల ఆందోళన

సరిగా నడవలేకపోవడం, మేత తీసుకోకపోవడం, వాంతులు, సొల్లు, విరోచనాలు వంటి అనేక లక్షణాలతో బాధపడుతున్నట్లు లబ్ధిదారులు వాపోతున్నారు. ఏడాదిన్నర వయసున్న గొర్రెలను అందించాల్సి ఉండగా ఒక్కో యూనిట్‌లో మూడు నుంచి ఆరు మాసాల వయస్సున్న వాటిని, విత్తన ఉత్పత్తికి అవసరానికి రాని పొట్టేలును ఇచ్చారని అంటున్నారు. ఇలా వచ్చిన గొర్రెల్లో ఉన్నట్టుండి ఒక్కసారిగా నడవలేకపోవడం, నీరసించిపోవడం వంటి లక్షణాల బారిన పడుతూ ఆ తర్వాత మృత్యువాత పడుతున్నాయి. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, పరీక్షించకుండానే మందులు రాసిస్తూ చేతులు దులుపుకుంటున్నారని లబ్ధిదారులు పేర్కొంటున్నారు.

వరుసగా మృత్యువాత పడుతున్నాయి :

దండెబోయిన మల్లేశ్, యాదగిరిగుట్ట



15 రోజుల క్రితం నాకు ప్రభుత్వ రాయితీపై గొర్రెలు అందాయి. ఇందులో నాలుగు గొర్రెలు చనిపోగా, మరొకటి అనారోగ్యంతో ఉంది. సమాచారం ఇచ్చిన పశువైద్యాధికారులు పట్టించుకోవడం లేదు. మరణించే వాటి సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుంది. అసలు ఎలాంటి వ్యాధి సోకిందో తెలియడం లేదు. అధికారులు ప్రత్యేక్షంగా చనిపోయిన వాటిని పరిశీలించి, పోస్టు మార్టం చేపడితే అవగతమయ్యేది. బీమా వస్తుందన్న ఖచ్చిమైన నమ్మకం కూడా లేదు. రూ.31,250 డీడీ కట్టి ఎందుకు గొర్రెలు తెచ్చుకున్నానని బాధపడుతున్నా.

బీమా పరిహారం డబ్బులు అందించాలి :

లక్ష్మయ్య, గొర్ల కాపరుల్ల సంఘం, యాదగిరిగుట్ట



నెల్లూరులో ఆరోగ్యవంతమైన గొర్రెలను ఎంపిక చేసుకోవాలని వైద్యులు సూచించి వెళ్తున్నరే తప్ప దగ్గర ఉండడం లేదు. ఫలితంగా దళారులు మాత్రం చిన్నా, పెద్ద వయస్సున్న, అనారోగ్య జీవాలను కలిపి అంటగడుతున్నారు. దీంతో లబ్ధిదారులు 5 రోజులు నిరీక్షించి చేసేది లేక గొర్రెలను తీసుకురావల్సి వస్తుంది. అయితే ఒకే డీసీఎంలో 120 గొర్రెలను ఇరికించి ఎక్కించి పంపడం, వాతావరణ పరిస్థితులతో, మేత, నీరు లేక ఇక్కడికి రాగానే అస్వస్థతకు గురై చనిపోతున్నాయి. సర్కారు స్పందించి మృత్యువాత పడిన రాయితీపై అందించిన గొర్రెలకు బీమా కింద డబ్బులను వెంటనే చెల్లించాలి. అలాగే వైద్య శిబిరాల ద్వారా చికిత్సలు నిర్వహించాలి.

అవగాహన లేకనే మృత్యువాత :

ఎం.మదన్‌కుమార్, జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి



గొర్రెలు ఎక్కువగా తరలించే క్రమంలో ఒత్తిడికి గురై, ఆ తర్వాత అస్వస్థతతో చనిపోయినట్లుగా మా దృష్టికి వచ్చింది. దీంతో పాటు లబ్ధిదారుల్లో దాదాపు 70శాతం మంది గొర్రెల పెంపకంపై అవగాహన లేని వారు, కొత్తవారు ఉన్నారు. వీరికి గొర్రెలకు వచ్చే వ్యాధులపై సకాలంలో స్పందించకపోవడం, నిర్లక్ష్యంగా ఉండడంతోనే మృత్యువాత పడుతున్నాయి. నిజమైన గొర్రెల పెంపకదారుల్లో ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాలేదు. వివిధ ప్రాంతాల్లో సరైన వైద్యం అందించి వ్యాధులను అరికట్టాము. త్వరలో మరిన్నీ పశువైద్యశిబిరాలు ఏర్పాటు చేసి జీవాలను కాపాడుతాం.

గొర్రెల పంపిణీలో మతలబు

గొర్రెలు ఇప్పించే సమయంలో పశువైద్యాధికారులు అనుసరిస్తున్న విధానం లబ్ధిదారుల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇక్కడి నుంచి వెళ్లే పశువైద్యాధికారులు అక్కడి దళారులతో యూనిట్‌కు రూ.5వేల కమీషన్‌తో కుమ్మక్కవుతున్నారని ఆరోపణలు లబ్ధిదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి. 20 గొర్రెల్లో ఐదు వరకు చిన్నవాటిని, అనారోగ్యానికి గురైన వాటిని ఇప్పించి అధికారులు చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీనిపై లబ్ధిదారులు ప్రశ్నిస్తే ఇచ్చినవి తీసుకోవాలని తమని గద్దించి పంపుతున్నారని వాపోతున్నారు. దీంతో గత్యంతరం లేక ఇచ్చిన గొర్రెలతోనే వస్తున్నట్లుగా తెలుస్తోంది.

ధీమా లేని బీమా

రాయితీ కింద అందజేసిన గొర్రెలు అనారోగ్యంతో మృతి చెందితే ఒక్కో దానికి రూ.5,200 చొప్పున బీమా రూపంలో చెల్లించి లబ్ధిదారులను ఆదుకుంటామని ప్రభుత్వం పేర్కొంటోంది. కానీ మృత్యువాత పడ్డ వాటికి ఇంకా పరిహారం అందలేదనే విమర్శలున్నాయి. ఇటీవలే 1,500 క్లెయిమ్స్‌ను బీమా కంపెనీ ప్రతిపాదనలు పంపామని, పరిశీలన పూర్తి జరిగిందని త్వరలోనే పరిహారం అందుతుందని అధికారులు తెలుపుతున్నారు. బీమాపై అవగాహన లేకపోవడం కంపెనీ చిక్కుముడులతో అవి ఎప్పుడొస్తాయనే ఆందోళనలో లబ్ధిదారులన్నారు.


స్వచ్ఛ సూర్యాపేటగా మార్చాలి

భానుపురి, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారత్-స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా పట్టణంను స్వచ్ఛ సూర్యాపేటగా మార్చాలని జిల్లా న్యాయస్థానం అదనపు న్యాయమూర్తి షేక్ రజాక్, పుర అధ్యక్షురాలు గండూరి ప్రవళిక అన్నారు. శనివారం పట్టణంలోని న్యాయవాదులకు పురపాలిక ఆధ్వర్యంలో స్వచ్ఛత యాప్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పారిశుధ్య పనుల పరిష్కారం కోసం ప్రజలు చరవాణుల్లో స్వచ్ఛత యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించాలని పేర్కొన్నారు. అనంతరం న్యాయస్థానం ప్రాంగణంలో ఉన్న చెత్త, చెదారంను శుభ్రం చేశారు. సీనియర్ సివిల్ జడ్జి శారద, ప్రత్యేక న్యాయమూర్తి నర్సింహాచారి, జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, పురపాలిక కమిషనర్ శంకర్, సూర్యాపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిపూడి వెంకటేశ్వర్‌రావు, కౌన్సిలర్లు ఆకుల లవకుశ, బాణాల విజయ్, న్యాయవాదులు, పుర సిబ్బంది, పాల్గొన్నారు.


న్యాయస్థాన ప్రాంగణంను శుభ్రం చేస్తున్న న్యాయమూర్తి షేక్ రజాక్, చిత్రంలో పురపాలిక అధ్యక్షురాలు ప్రవళిక, తదితరులు

శ్రీరాంసాగర్ పెండింగ్ పనులు పూర్తిచేయాలి

తిరుమలగిరి, న్యూస్‌టుడే: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తిచేసి వెంటనే నీటిని విడుదల చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వర్‌రావు అన్నారు. శనివారం తిరుమలగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాలువల ఆధునికీకరణ కోసం రూ.130కోట్లు కేటాయించినా ఎక్కడ సరిగా పనులు జరగటం లేదన్నారు. యుద్ధ ప్రాతిపదికన కాకతీయ కాలువలకు నీరు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ఎం.డేవిడ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల శంకర్‌రెడ్డి, కార్యదర్శి బాదె రాములు, శ్రీను, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, పీవైఎల్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వర్‌రావు

సర్పంచుల పరోక్ష ఎన్నిక సరి కాదు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ముగిసిన సీపీఎం జిల్లా మహాసభలు

భువనగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులను పరోక్షంగా ఎన్నుకునేలా కొత్త చట్టం తెచ్చి పంచాయతీలను నిర్వీర్యం చేసే ప్రయత్నాన్ని మానుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండలంలోని రాయగిరిలో నిర్వహించిన మూడు రోజుల జిల్లా మహాసభల ముగింపు సందర్భంగా శనివారం వారు పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని 40వ ఆర్టికల్ ప్రకారం సర్పంచుల వ్యవస్థ కొనసాగాలని వారు డిమాండ్ చేశారు. క్యాంపు రాజకీయాలకు కేంద్రాలుగా కొనసాగుతున్న ఎంపీపీ, పీఏసీఎస్ ఎన్నికల కోవలోకి గ్రామపంచాయతీలను కూడా తెచ్చే కుట్రలను అడ్డుకుంటామన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజలు ఉద్యమాల వైపు వెళ్లకుండా దృష్టిని మరల్చేందుకే ఈ యత్నమని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన సొంత జిల్లాలో రెండు పడకల ఇళ్లను నిర్మించి మిగతా జిల్లాల్లో కూడా నిర్మిస్తామని ప్రచారం చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం కనిపించడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, వెనుకబడిన అగ్రవర్ణాలకు సామాజిక న్యాయం దక్కడం లేదని, వీటిని సాధించేందుకు సీపీఎం ప్రత్యేక విధానాలతో ముందుకు సాగుతుందన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడితే పుట్టగతులుండవన్నారు. ఉద్యమాల ద్వారా అధికారంలోకి వచ్చానని చెప్పుకుంటున్న కేసీఆర్ ప్రస్తుతం ఉద్యమాలు చేస్తున్న వారిని నిర్బంధాల ద్వారా అడ్డుకోవడం అవివేకమన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నర్సింహ, మంగ నర్సింహులు, చింతల భూపాల్‌రెడ్డి, మాటూరి బాలరాజు, నాయకులు కల్లూరి మల్లేశం, బట్టుపల్లి అనురాధ, దాసరి పాండు, గునుగుంట్ల శ్రీనివాస్, మండల కార్యదర్శి చింతల కిష్టయ్య పాల్గొన్నారు .అనంతరం మహాసభల సందర్భంగా సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను సీపీఎం నాయకులు తిలకించారు.


పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న తమ్మినేని వీరభద్రం, నాయకులు

కాళేశ్వరంతో లక్షల ఎకరాలకు సాగు జలాలు

రామన్నగూడెం(జాజిరెడ్డిగూడెం), న్యూస్‌టుడే: కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగుజలాలు అందించడమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నట్లు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ మందుల సామేల్ అన్నారు. శనివారం రామన్నగూడెంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెరాస కార్యకర్త కారింగుల రామ్మూర్తిని పరామర్శించి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాలుగు రోజుల పాటు కాళేశ్వరం ప్రాజెక్టు పనుల వద్దనే నిద్రించి పర్యవేక్షించిన ఘనత మంత్రి హరీష్‌రావుకే దక్కిందన్నారు. గొల్ల, కురుమల సంక్షేమానికి కేసీఆర్ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు, ఆశా, వీబీకేలు, వీఆర్‌ఏ, హోంగార్డులను వేతనాలు పెంచిన ఘనత తెరాస ప్రభుత్వానిదేనని చెప్పారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తును జనవరి నుంచి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో తెరాస గ్రామశాఖ అధ్యక్షుడు పొట్టెపాక సైదులు, మురళి, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.


రామన్నగూడెంలో సమావేశంలో మాట్లాడుతున్న మందుల సామేల్

సాగర్ సమాచారం



నాగార్జునసాగర్, న్యూస్‌టుడే

సాగర్ జలాశయ నీటిమట్టం: **543.80** అడుగులు
ఎడమకాల్వ ద్వారా నీటివిడుదల: **6,470** క్యూసెక్కులు
కుడి కాల్వద్వారా నీటి విడుదల: **9,748** క్యూసెక్కులు
ప్రధాన విద్యుత్ కేంద్రం ద్వారా నీటి విడుదల: నిల్
సాగర్ జలాశయానికి నీటిరాక : **2,711** క్యూసెక్కులు
శ్రీశైలం జలాశయ నీటిమట్టం : **870.00** అడుగులు
శ్రీశైలం జలాశయానికి నీటిరాక : నిల్
ఎస్ఎల్బీసీ ద్వారా నీటివిడుదల : **2,045** క్యూసెక్కులు
సాగర్ జలాశయం నుంచి పూర్తి నీటి విడుదల: **22,495** క్యూసెక్కులు



వంగమర్తి శివారులోని మూసీఏటి నుంచి ట్రాక్టర్‌లో అక్రమంగా నింపుతున్న ఇసుక

మూసీ ఏటిలో... ఇసుక దొంగలు

• చోద్యం చూస్తున్న అధికారులు

• రాచబాట నుంచి రాజధాని వరకు రవాణా

శాలిగౌరారం, న్యూస్‌టుడే:

జిల్లాలో మూసీ పరివాహక ప్రాంతం అత్యధికంగా శాలిగౌరారం మండలంలో ఉంది. జలాశయానికి అత్యంత సమీపంలోని ఎగువ ప్రాంతంగా ఈ మండలంలోనే ఏడు గ్రామాలున్నాయి. హైదరాబాద్ నుంచి వస్తున్న ఏటిలో ఈ ప్రాంతంలోనే ఇసుక మేటలు ఏర్పడతాయి. వాటిపై ఇసుకాసురుల దృష్టి పడుతోంది. ఫలితంగా గత కొంత కాలం నుంచి ఈ ప్రాంతంలో ఇసుక వ్యాపారుల సంఖ్య గణనీయంగా పెరిగింది. శాలిగౌరారం మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు... మురుగునీటి కాల్వల నిర్మాణం.. సీసీ రహదారుల నిర్మాణం, అభివృద్ధి కోసం... తాత్కాలికంగా రెవెన్యూ అధికారుల నుంచి ఇసుక రవాణా అనుమతులు పొంది కొందరు పగటిపూట యథేచ్ఛగా మూసీఏటి నుంచి ఇసుకను ట్రాక్టర్లలో గ్రామాలకు తరలిస్తున్నారు. మండలంలోని మాధారం, పెర్కకొండారం, బచ్చువారిగూడెం, గురజాల శివార్లలోని ఖాళీ ప్రదేశాల్లో కుప్పలుగా పోసి, రాత్రిళ్లు పొక్లెయిన్‌లతో లారీలకు ఎత్తి హైదరాబాద్ లాంటి నగరాలకు తరలిస్తున్నారు. బాహాటంగా ప్రతిరోజూ కనీసం 150 నుంచి 200 ట్రాక్టర్ల అక్రమ ఇసుక లారీల్లో రవాణా కొనసాగుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

నాయకులే వ్యాపారులు

మూసీ ఏటి వెంట ఉన్న గ్రామాలతో పాటు వాటి పక్కన ఉన్న గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నేతలు ఇసుక వ్యాపారం చేస్తున్నారు. పార్టీలతో నిమిత్తం లేకుండా దందానే లక్ష్యంగా మండల, గ్రామ స్థాయిల్లో ప్రజాప్రతినిధులుగా, రాజకీయ నాయకులుగా గతంలో చలామణి అయిన వారు సైతం ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. రాజకీయ అండదండలు ఉండడంతో కింది అధికారులు, ఉద్యోగులు ఇసుకాసురులపై ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి నెలకొంది.

గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనుల నిర్వాహన కోసం ఇసుక అవసరమనే తాత్కాలిక అనుమతులతో పగటిపూట గ్రామాల శివార్లకు ఇసుకను తొలుకొస్తున్నారు.

ఆందోళనలో అన్నదాతలు

మూసీ పరివాహక గ్రామమైన వంగమర్తి నుంచి గతం కొన్ని సంవత్సరాలను ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతుంది. దీంతో ఆగ్రామంలో భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. మూసీ ఏటి వెంట ఉన్న పరిసర పొలాల్లో సాగుచేసిన పంటలపై ఇసుకదుమ్ము మేటలు వేస్తుంది. కారణంగా పంటచేలు దిగుబడులను ఇవ్వకుండానే దెబ్బతింటుండడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. పలు మార్లు ఇసుక అక్రమ రవాణాను అడ్డుకొని, పోలీసులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని రైతులు వాపోతున్నారు. మూసీ ఏటీలో ఇసుకబోర్లు వేసుకొని పంటను సాగుచేసుకుంటున్న రైతుల పైపులైన్లు ఇసుక తవ్వకం, పైపులైన్ల మీదుగానే ట్రాక్టర్లు, పొక్లెయిన్లు వెళ్తుండడంతో అవి ధ్వంసమవుతున్నాయి. రూ.వేలు పెట్టుబడులు పెట్టి ఏర్పాటు చేసిన పైపులైన్లు పగిలిపోతుండడంతో అన్నదాత అకారణంగా నష్టపోతున్నారు.

జాతీయ రహదారికి సమీపంలో దందా

శాలిగౌరారం మండలంలోని మూసీ పరివాహక పల్లెలు జాతీయ రహదారికి దూరంగా ఉన్నాయి. రాత్రిళ్లు రాజధానికి ఇసుకను తరలించేందుకు ఈపల్లె గ్రామాలు అనుకువగా లేనందున జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న మండలంలోని వివిధ గ్రామాల్లో ఇసుకడంపులను పోస్తున్నారు. ఆ గ్రామాలు 65 నంబర్ జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉండడంతో లారీలు నిమిషాల వ్యవధిలోని రాచబాటను ఎక్కుతున్నాయి. రాచబాటను ఎక్కిన లారీలకు రాజధానికి చేరుకునే వరకు ఎదురేలేదు.

అన్ని విధాలుగా నష్టపోతున్నాం

– ఆకుల నర్సయ్య, వంగమర్తి, రైతు.



మూసీఏటి నుంచి ఇసుక అక్రమ రవాణా అవుతుండడంతో ఈ ప్రాంత రైతులం అన్ని విధాలుగా నష్టపోతున్నాం. ఏటిని ఆనుకొని ఉన్న పొలాలకు వేసిన పైపులైన్లు పగులుతుండడంతో ఆర్థికంగా నష్టపోతున్నాం. సమీపంలోని పొలాలపై దుమ్ముదూళి పడుతుండడంతో అవి దిగుబడులను ఇవ్వకముందే ధ్వంసమవుతున్నాయి. ఈ విషయమై అధికారులకు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న నాథుడే కరవయ్యారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలి

– సకినాల నర్సయ్య, వంగమర్తి.



ఇసుక అక్రమ రవాణాను వెంటనే నిలిపివేయకపోతే భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. మూసీ జలాశయానికి ఎగువనే తమ గ్రామం ఉండడంతో ఇక్కడ నుంచి ఇసుక అక్రమ రవాణా కొనగుసాగుతోంది. రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అడ్డుకొని అధికారులకు చెప్పినా ప్రయోజనం ఉండడం లేదు. నామమాత్రపు కేసులు నమోదు చేస్తుండడంతో అక్రమ రవాణా తిరిగి కొనసాగుతూనే ఉంది.

చర్యలు తీసుకుంటున్నాం

వై.శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్, శాలిగౌరారం.



మండల పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తరలించే వారిపై శాఖపరంగా చర్యలు తీసుకుంటున్నాం. గ్రామాల నుంచి ఇసుక రవాణా సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు అధికారులకు తెలియజేయాలి. ఇప్పటికే వివిధ చోట్ల ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లు, డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేశాం.

సాగర్ ఆనకట్టను పరిశీలించిన సీడబ్ల్యూసీ మాజీ ఛైర్మన్

నాగార్జునసాగర్, న్యూస్‌టుడే: కేంద్ర జల వనరుల సంఘం మాజీ ఛైర్మన్ జీఎస్ ఝా శనివారం నాగార్జునసాగర్ ఆనకట్టను పరిశీలించారు. బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ వద్దనున్న కృష్ణా జలాల వివాదం విషయమై పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. కృష్ణా నీటి వివాదంపై బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్‌లో తెలంగాణ రాష్ట్రం తరపున సాక్షిగా తాను వ్యవహరిస్తున్నానన్నారు. తెలంగాణకు రావల్సిన నీటి వాటా కేటాయింపులు, తెలంగాణ రాష్ట్రంలోని పాలమూరు, రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులకు రావాల్సిన నీటి వాటాలపై బ్రిజేష్‌కుమార్ ట్రైబ్యునల్ ఎదుట సాక్ష్యం చెబుతానని చెప్పారు. ఇందులో భాగంగా ఏఎంఆర్పీ(ఎస్ఎల్‌బీసీ), పుట్టంగండి తదితర ప్రాజెక్టులను పరిశీలించినట్లు, వీటితోపాటు పులిచింతల, ప్రకాశం బ్యారేజ్, పోతిరెడ్డిపాడు ప్రాజెక్టులను కూడా పరిశీలిస్తామని తెలిపారు. ఆయనతో పాటు అంతర్ రాష్ట్ర జల వనరుల సంఘం సీఈ నర్సింహారావు, ఎస్ఈ అజయ్‌కుమార్, డీఈఈ విజయకుమార్, వెంకటనారాయణ, సాగర్ డ్యాం ఎస్ఈ రమేష్, డీఈ సాల్‌మన్ రాజు, ఏఈలు నర్సింహమూర్తి తదితరులు ఉన్నారు.



నాగార్జునసాగర్ ఆనకట్ట వద్ద సీడబ్ల్యూసీ మాజీ ఛైర్మన్ జీఎస్ ఝా (ఎడమ నుంచి అయిదో వ్యక్తి), ఇతర అధికారులు

కలెక్టరేట్ స్థలం అప్పగింత

సూర్యాపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూర్యాపేట నూతన కలెక్టరేట్ భవనాన్ని నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని శనివారం చివ్వెంల రెవెన్యూ అధికారులు పంచనామా చేశారు. అనంతరం స్థల పత్రాలను సూర్యాపేట ఆర్అండ్‌బీ అధికారులకు అప్పగించారు. కుడకుడ, బీబీగూడెంలోని 301, 303, 29 సర్వేనెంబర్లలోని సుమారు తొమ్మిది ఎకరాల భూమిని అప్పగించారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ యాదగిరి, డీఈ మహిపాల్‌రెడ్డి, జేఈ రమేష్, చివ్వెంల తహసీల్దార్ రమణారావు, ఆర్ఐ శ్రావణి, కుడకుడ, బీబీగూడెం వీఆర్వోలు జితేందర్‌రెడ్డి, కందుకూరి శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట కలెక్టరేటు స్థల పత్రాలను ఆర్అండ్‌బీ అధికారులకు అప్పగిస్తున్న చివ్వెంల రెవెన్యూ అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామ స్థాయి నుంచి ఉద్యమాలు చేపట్టాలని కార్యకర్తలకు సీపీఎం జిల్లా కార్యదర్శి ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. శనివారం సూర్యాపేటలోని ఎం.వి.ఎన్.భవన్‌లో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి సాధనకు జనవరి 2 నుంచి 10 వరకు గ్రామ స్థాయిలో సీపీఎం ఆధ్వర్యంలో కమిటీలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించాలని, ఆ సర్వే ఆధారంగా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జనవరి నెల 11, 12న తహసీల్దార్‌కు వినతి పత్రాలు అందజేత, 16 నుంచి 19 వరకు రిలే నిరాహార దీక్షలు, 22న జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి, నెమ్మాది వెంకటేశ్వర్లు, మల్లు నాగార్జున్‌రెడ్డి, పారేపల్లి శేఖర్‌రావు, ధీరావత్ రవినాయక్, నాయకులు కోట గోపి, గోవింద, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలో మాట్లాడుతున్న ములకలపల్లి రాములు

ప్రతిభ

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

15 జులై



వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).

29 అక్టోబరు



ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి



హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.

1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనలో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనలో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహూరు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియో కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహుదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడీస్ అబాబాలో చర్చలు జరిపారు.



Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.


5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.

7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో
Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

VOCABULARY



1. **Expedite =** Speed up. (వేగవంతం చేయడం)
   Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).
Eg: The progress of the work on the bridge has slowed down.

2. **Interrupt =** To cause a break (అంతరాయం కలిగించడం).
   Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).
Eg: They continued the programme without any interruption.

3. **Sedentary =** Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)
   Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).
Eg: A police constable's job is mobile.

4. **Transparent =** a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).
   Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).
Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. **Adequate =** Enough (చాలినంత)
   Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).
Eg: His earnings are so meagre that he cannot buy a house.


Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something.
Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.


6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.



Kaja Syamala

Q: Please let me know the following in English
ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా
Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).
Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.
Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense:
a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He <u>had been</u> an MLA, before he <u>was</u> a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He <u>told</u> me yesterday that he <u>had seen</u> the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train <u>had left</u> before I <u>entered</u> the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం.
తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She <u>had been working</u> here until she <u>got</u> transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

హాయ్! బుజ్జీ!!

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



హాలీవుడ్ హీరో...

మెరిశాడు!

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్పారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అది అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కరిర్రియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!



కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటి? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయి మరి దీని ప్రత్యేకత ఏంటి' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.



ఆటాడించింది!

గిరగిరా తిప్పేసింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నుంచి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండీ... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైంది ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.


ఆకు కాదిది జీవి..

మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచి ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబీరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.



పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మన కెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తుల్లో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.



అలరించింది!

ఎమోజీల సందడి..

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మెసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లాడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావభావాన్నే పలికిస్తే తను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డు కొట్టారు.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్క్‌లతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్లో ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.



శ్రీకృష్ణాలంకరణలో నరసింహస్వామి

అధ్యయనోత్సవాల్లో అలంకరణలు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు శనివారం రెండోరోజుకు చేరాయి. ఉదయం మురళీకృష్ణుడిగా, రాత్రి గోవర్ధనగిరిదారిగా అలంకృతుడైన నారసింహుడు భక్తజనులకు దర్శనమిచ్చి కనువిందుగొలిపారు. మురళీకృష్ణుడిగా చేసిన అలంకార మూర్తిని ఆలయ మండపంలో ప్రత్యేక వేదికపై అధిష్ఠింపచేసి భక్తజనులకు దర్శనాన్ని కల్పించారు. రాత్రి స్వామిని గోవర్ధనగిరిదారిగా అలంకృతులను చేసి సేవోత్సవాన్ని నిర్వహించినట్లు ఆలయ పేష్కార్ భాస్కర్‌శర్మ వెల్లడిం

భాజపాను బలోపేతం చేయాలి

హుజూర్‌నగర్, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయిలో భాజపాను బలోపేతం చేయాలని ఆపార్టీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని వర్తక సంఘ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. భాజపాకు శక్తి కేంద్రాల బాధ్యులే కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని ప్రాంతాలలో పోటీ చేయాలని సూచించారు. పార్టీ జిల్లా భాజపా అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొబ్బా భాగ్యరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, భిక్షం, కృష్ణయ్య, ఇంటి అచ్చమ్మ, చంద్రారెడ్డి, భిక్షమయ్య, శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో మాట్లాడుతున్న ఎం.శ్రీనివాస్

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే...., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం
11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం
04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మీ రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి
07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ.6:00)
- ★ మానస (ఉ.6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ.7:30)
- ★ అమృతం (ఉ.8:00, మ.12:00, 1:00, సా.6:00, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.12:30, 1:30, సా.6:30, రా.08:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, మ.2:00, రా.7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ.9:30, మ.2:30, 3:30, రా.7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా.11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరుముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా మూర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా...., 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా...., 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

(SVBC TTD) **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

(భక్తి TV) **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

(ZEE తెలుగు) **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

(maa) **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

(GEMINI) **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బాస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

(HBO SIMPLY THE BEST.) ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

(STAR MOVIES) **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

(PIX) ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

(StarGOLD) ఉదయం: 05-30 లిటిల్ కృష్ణా 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ బాయ్‌జాన్.

రైతేరాజు

టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వరినారు పెంపకంలో జాగ్రత్తలు

యాసంగి వరినారు పెంపకంలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను కంపసాగర్ కేవీకే శాస్త్రవేత్త శంకర్ సూచించారు. యాసంగిలో నారుమడికి ప్రత్యేక శ్రద్ధ అవసరం. నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడు దఫాలుగా దమ్ముచేసి చదును చేసుకోవాలి. రెండు గుంటల నారుమడికి 2 క్వింటాళ్ల కోళ్ళ ఎరువు లేదా వర్మి కంపోస్ట్ వేసి కలియదున్నాలి. దీనివల్ల చలి వాతావరణంలో కూడా నారు ఎదుగుదల బాగా ఉంటుంది.



విత్తనశుద్ధి: కిలో విత్తనానికి 3 గ్రా. కార్బండాజిమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. తడి విత్తనానికి దంప నారుమడి అయితే లీటర్ నీటికి 1 గ్రా. కార్బండజిమ్ కలిపిన ద్రావణంలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి ఒక రోజు మండె కట్టుకోవాలి. ఖరీఫ్‌లో పండించిన విత్తనాలను వెంటనే యాసంగిలో సాగు చేసే పక్షంలో, నిద్రావస్థను గమనించి విత్తుకోవాలి. నిద్రావస్థను తొలగించేందుకు లీటర్ నీటికి 6.6 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో విత్తనాలను నానబెట్టాలి.

ఎరువుల యాజమాన్యం: రెండు గుంటల నారుమడికి 2 కిలోల నత్రజని చొప్పున.. కిలో విత్తనం చల్లే ముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు వేయాలి. 2 కిలోల భాస్వరం, కిలో పొటాష్‌నిచ్చే ఎరువులు దమ్ములోనే వేయాలి.

రాత్రి వేళ్లలో ఉష్ణోగ్రతలు చాలా తక్కువగా ఉన్నప్పుడు.. నార్లు ఎర్రబడుతుంటాయి. దీనిని అధిగమించేందుకు వరి నారు మళ్ల పక్కన కర్రలు పాతి, పాలిథీన్ షీట్ లేదా ప్లాస్టిక్ సంచులతో కుట్టిన పట్టాలను రాత్రి వేళ కప్పి, ఉదయాన్నే తీసేయాలి. చలి ఎక్కువగా ఉన్నప్పుడు నారుమడిలో రాత్రి వేళ నీరు నిండుగా ఉంచి, తెల్లవారుజామున తీసేసి కొత్త నీరు పెట్టాలి. యాసంగిలో కాండంతొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి నారుదశ నుండి సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు రెండు గుంటల నారుమడికి (200 చ.మీ.) కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేయాలి. ఈ చర్యల ద్వారా నారు చలి వాతావరణాన్ని తట్టుకొని, ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులలో, 3 ఆకులతో నాటు వేసే దశకు వస్తుంది. రబీలో జింక్ లోప లక్షణాలు కన్పిస్తే.. నివారణకు జింక్‌సల్ఫేట్ 2 గ్రా., లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, త్రిపురారం

వ్యవసాయ పరిజ్ఞానం- క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం

2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు

3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్

4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి 2, 3 సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి
బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంట మార్పిడి చేయాలి
సి) లోతు దుక్కులు చేయాలి
డి) పంట విరామం పాటించాలి

5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్
డి) బయోమ్యాగ్నిఫికేషన్

6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు బి) డిసెంబరు నుండి జనవరి సి) జనవరి నుండి మార్చి
డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు

7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంటకాలం
సి) చలికాలం డి) వేసవికాలం

8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ
డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం

9. అగాకర జాతి మొక్కల ప్రత్యుత్పత్తి ఎలా?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా
డి) వీలును బట్టి అన్ని విధానాలలో

సమాధానాలు

1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి
6) బి 7) డి 8) బి 9) డి

కూర్పు: గొంటుముక్కల రామయ్య

ఎత్తిపోతల పథకాలతో సస్యశ్యామలం



కొండమల్లేపల్లిలో బహిరంగ సభ అనంతరం ప్రజల నుంచి వినతులు తీసుకుంటున్న మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్

దేవరకొండ నియోజకవర్గ న్యూస్‌టుడే యంత్రాంగం :

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో గులాబీ జెండాను ఎగురవేస్తామని మంత్రి జగదీశ్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పక్క నియోజకవర్గానికి వెళ్లలేని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాష్ట్రమంతా పర్యటించి కాంగ్రెస్‌ను ఎలా అధికారంలోకి తెస్తారని ప్రశ్నించారు. దేవరకొండ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, నాయిని నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. ఆ విశేషాలు వారి మాటల్లోనే..

రూ. 32 కోట్లతో మార్కెట్ గోదాములు :

హరీశ్‌రావు, మంత్రి

వెనకబడిన దేవరకొండ నియోజకవర్గంలో రూ.32 కోట్లతో మార్కెట్ గోదాంలను నిర్మిస్తున్నాం. నల్గొండ జిల్లాలో ఇప్పటికే రెవెన్యూ దస్త్రాల ప్రక్షాళన 95.53 శాతం పూర్తయింది. మిగిలినది త్వరలోనే పూర్తి చేసేందుకు రెవెన్యూ యంత్రాంగం రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. గిరిజన ప్రాంత రైతులకు ఆర్థిక భరోసా కల్పించడానికి డ్రిప్, స్ప్రింక్లర్లు నూరు శాతం రాయితీతో పంపిణీ చేస్తున్నాం. ఉమ్మడి నల్గొండ జిల్లా రైతులకు కష్టం కాకూడదని... వారు అడగ్గానే నిమ్మ, బత్తాయి, దొండ మార్కెట్లను మంజూరు చేశాము. వీటి పనులు ప్రస్తుతం శరవేగంగా సాగుతున్నాయి. రూ.6,700 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డిండి ఎత్తిపోతల పథకానికి ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలు అడ్డు తలుగుతున్నారని.. సాధ్యమైనంత తొందరలోనే దీనిని పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని కరవు పీడిత ప్రాంతంగా మారుస్తాం. అవకాశవాద రాజకీయాలు, ప్రజలను రెచ్చగొట్టి కాంగ్రెస్ పార్టీ లబ్ధిపొందుతోంది. సాగర్ లోలెవల్ కెనాల్‌ను పూర్తి చేసి సాగర్ నియోజకవర్గంలో అదనపు ఆయకట్టుకు నీరిందిస్తున్నాం. జనవరిలోపు ఉదయసముద్రం పరిధిలోని బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాలకు నీరందిస్తాం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎప్పుడు ప్రభుత్వాన్ని మెచ్చుకుంటారో, ఎప్పుడు తిడతారో తెలియదు. ఇలాంటి వాళ్లు కాంగ్రెస్‌లోనే ఉంటారు. వారం రోజుల్లో పెండ్లిపాకల జలాశయం పనులు ప్రారంభించకపోతే కొత్తగా టెండర్లు పిలిచి ప్రస్తుత గుత్తేదారును బ్లాక్ లిస్టులో పెడతాం. డిండి జలాశయ నిర్మాణంలో రైతులకు అందించాల్సిన పరిహారాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ జనవరి మొదటివారంలో అందిస్తాం. గిరిజన ఉప ప్రణాళిక (టీఎస్‌పీ) కింద మారుమూల పొగిళ్ల, నంభాపురం ఎత్తిపోతల పథకాలను పూర్తిచేసి ఆ ప్రాంత రైతులకు సాగు నీరందిస్తామని వెల్లడించారు.

నల్గొండ పట్టణంలో సభ పెట్టే దమ్ముందా? : జగదీశ్‌రెడ్డి

ప్రతిపక్ష నాయకులు విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తర కుమారుడిలా ప్రగాల్భాలు పలుకుతున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందంటున్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో సభపెట్టే దమ్ము ఉత్తమ్‌కు లేదు. ఆయన ఆ పార్టీని అధికారంలోకి ఎలా తీసుకువస్తారు. క్షుద్ర రాజకీయాలతో అభివృద్ధిని అడ్డుకుంటే కాంగ్రెస్ పార్టీని ప్రజలు పాతాళానికి పాతరేస్తారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి స్వచ్ఛందంగా గులాబీ జెండాకు అండగా నిలుస్తామని పార్టీల్లో చేరుతున్నారు. అన్ని వనరులున్నా దేవరకొండ నియోజకవర్గం ఆరు దశాబ్దాలుగా అన్ని రంగాల్లో నిర్లక్ష్యానికి గురైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్ష, అధికార పక్ష అని తేడా లేకుండా సమానంగా నిధులు కేటాయిసున్నారు. గజ్వేల్, సిద్ధిపేటలతో సమానంగానే నల్గొండ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్‌ను అభివృద్ధి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రోజుల్లో విడుదలైన నిధులు, ఈమూడున్నరేళ్లలో వచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధం. ప్రతిపక్ష నాయకులకు దీనిపై చర్చించడానికి దమ్ముందా అని సవాలు విసురుతున్నా.



కొండమల్లేపల్లిలో నిర్మించిన గోదాములను ప్రారంభిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, నాయిని నర్సింహారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, తదితరులు

నేరడుగొమ్ములో ఓపెన్ జైలు : నాయిని

వెనకబడిన దేవరకొండ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. నేరడుగొమ్ములో ఓపెన్ జైలు నిర్మాణానికి ఇప్పటికే సూత్రప్రాయ నిర్ణయం తీసుకున్నాం. త్వరలోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి శంకుస్థాపన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తాం. ప్రాజెక్టులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకుల రెండు నాల్కల ధోరణికి ప్రజలు చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారు. రానున్న కాలంలో రాష్ట్రంలోని కోటి ఎకరాలకు సాగునీరు అందించేలా ముఖ్యమంత్రి ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

డిండి ప్రాజెక్టుతో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎంపీ గుత్తా

డిండి ప్రాజెక్టుతో మారుమూల దేవరకొండ నియోజకవర్గం రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. మొదటి ప్యాకేజీలో 16, 17 కి.మీ. టన్నెల్‌పై వ్యాప్కోస్ ఇంకా నివేదిక సమర్పించలేదు. దీనిని త్వరితగతిన పూర్తిచేసి రోజుకు అర టీఎంసీ చొప్పున డిండి ప్రాజెక్టు ఎత్తిపోతలను నిర్మించాలి. ఇది పూర్తయితే అత్యధిక జలాశయాలున్న నియోజకవర్గంగా దేవరకొండ రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచనుంది. ఇక్కడి కాంగ్రెస్ నాయకుల చిత్తశుద్ధిలోపంతో ఈ ప్రాంతం ఇప్పటిదాకా వెనకబడింది. ఇప్పుడు తెరాస సర్కారు హయాంలో ఈ ప్రాంతాన్ని కొత్త బాటలో పయనింపచేద్దాం. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రనాయక్ అధ్యక్షత వహించిన ఈసభలో జడ్పీ ఛైర్మన్ బాలునాయక్, కలెక్టరు గౌరవ్ ఉప్పల్, సంయుక్త కలెక్టరు నారాయణరెడ్డి, మార్కెటింగ్ ఎండీ అలీం, దేవరకొండ ఆర్డీవో లింగ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

నక్కలగండి జలాశయ పనుల్లో వేగం పెంచాలి

ప్రాజెక్టును సందర్శించిన మంత్రుల బృందం

చందంపేట, న్యూస్‌టుడే: నల్గొండ జిల్లా ప్రజలను ఫ్లోరైడ్ బారి నుంచి తప్పించడానికి చేపడుతున్న నక్కలగండి ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శనివారం నక్కలగండి ప్రాజెక్టు నిర్మాణ పనులను విద్యుత్తుశాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై నీటిపారుదల శాఖ సీఈ సునిల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పనులు మందగించాయన్నారు. 2018 జులై నాటికి పూర్తయ్యేలా గుత్తేదారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. 3.5 లక్షల ఎకరాల సాగు, 556 గ్రామాలకు తాగునీరు అందించే ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రాజెక్టు అనుసంధానంగా చేపడుతున్న టన్నెల్-2 సొరంగం కాంక్రీట్ నిర్మాణ పనులు 50 రోజుల్లో పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అన్నారు. నక్కలగండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి టన్నెల్-2 ఇన్‌లెట్ వరకు చేపడుతున్న బహిరంగ కాల్వ పనులనూ పూర్తిచేయాలన్నారు. బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న నక్కలగండితండావాసులకు కోరుకున్న ప్రాంతాల్లో పునరావాసం కల్పించాలని.. ఇందుకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు తీరుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టుకు 200 మీటర్ల దూరంలో ఉన్న మోత్యతండాకు భవిష్యత్తులో సీఫేజ్ సమస్యకు గురయ్యే అవకాశం ఉండడంతో గత ఏడాది మే లో మోత్యతండావాసులకు పునరావాసం కల్పిస్తామని ఇచ్చిన హామీ త్వరలోనే నెరవేరుతుందని తండావాసులకు భరోసా ఇచ్చారు. ఇందుకు వారం రోజుల్లో ఆ తండాలోని గృహాలు, కుటుంబసభ్యులు తదితర అంశాలపై సర్వేలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ నేనావత్ బాలునాయక్, దేవరకొండ, అచ్చంపేట ఎమ్మెల్యేలు రామావత్ రవీంద్రకుమార్, గువ్వల బాలరాజు, జిల్లా కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, జేసీ నారాయణరెడ్డి, నీటి పారుదల శాఖ ఎస్ఈ అమిద్‌ఖాన్, ఆర్డీవో లింగ్యానాయక్, చందంపేట ఎంపీపీ ఏర్పుల రమాదేవి, గోవిందు, ముత్యాల సర్వయ్య, ముక్కమళ్ల వెంకటయ్య, మహాలక్ష్మయ్య, బెల్లి వెంకన్న, లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.



నక్కలగండి ప్రాజెక్టు స్పిల్‌వే పనులను పరిశీలిస్తున్న మంత్రులు హరీశ్‌రావు, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ గుత్తా, జడ్పీ ఛైర్మన్ బాలునాయక్, ఎమ్మెల్యే రవీంద్రకుమార్, కలెక్టర్ తదితరులు

నేరడుగొమ్ములో ఓపెన్ ఎయిర్‌జైలు

- ☛ 289 ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత
- ☛ జనవరి మూడో వారంలో నిర్మాణానికి శ్రీకారం
- ☛ హోంమంత్రి నాయిని ప్రకటన

నేరడుగొమ్ము(చందంపేట), న్యూస్‌టుడే:

కృష్ణాపరివాహక ప్రాంతం.. ఎత్తయిన కొండలు.. పచ్చని చెట్లతో అలరాడే నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఇప్పటికే ఎకో టూరిజం ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఒకప్పటి నియోజవర్గమైన ఈ ప్రాంతానికి మరో అదృష్టం వరించింది. ఈ పంచాయతీ పరిధిలో ఓపెన్ ఎయిర్ జైలు నిర్మించడానికి మార్గం సుగమమైంది. వచ్చే జనవరి మూడో వారంలో నిర్మాణానికి శ్రీకారం చుడతామని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి శనివారం కొండమల్లేపల్లి బహిరంగ సభలో ప్రకటించారు.

1952లో నియోజకవర్గమైన పెద్దమునిగల్ పరిసర ప్రాంతాలు, సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ముంపునకు గురయ్యాయి. దీంతో 1957లో దేవరకొండ నియోజకవర్గంగా నామకరణం చేశారు. ఇప్పుడు ఓపెన్ ఎయిర్ జైలు, ఎకో టూరిజం రాకతో మళ్లీ పూర్వవైభవం సంతరించుకునేలా ఉంది. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా చర్లపల్లి జైలులో అనువుగా స్థలం లేదు. ఇక్కడ ఓపెన్ ఎయిర్‌జైలులో వ్యవసాయక్షేత్రం నిర్వహణకు నీటి సమస్య ఏర్పడింది. దీంతో ప్రత్యామ్నాయంపై ప్రభుత్వం దృష్టి సారించింది. సత్ప్రవర్తన కలిగిన ఖైదీల కోసం ఏర్పాటు చేస్తున్న వ్యవసాయక్షేత్రంలో పెద్దఎత్తున వనమూలికలు సాగు చేయడంతో పాటు పాడి పరిశ్రమ, పండ్లతోటల పెంపకాన్ని చేపట్టాలని నిర్ణయించింది. ఇందుకు విశాలమైన స్థలమున్న నేరడుగొమ్ము మండలాన్ని ఎన్నుకున్నారు. ఈ మండలంలో నీరు పుష్కలంగా లభించే కృష్ణాపరివాహక ప్రాంతమైన పెద్దమునిగల్ గ్రామంలో జైలును నిర్మించనున్నారు. ఇందుకు సర్వే నెం.299లో ఉన్న 289 ఎకరాల ప్రభుత్వ భూములను రెవెన్యూ అధికారులు గుర్తించారు. ఆ భూమిని త్వరలోనే జైలుశాఖకు అప్పగించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఓపెన్ ఎయిర్‌జైల్ నిర్మాణానికి రూ.50 కోట్ల నిధులూ మంజూరు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. జనవరి మూడో వారంలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు ప్రకటించారు.



ఓపెన్ ఎయిర్‌జైలు నిర్మించనున్న ప్రాంతం

పారిశ్రామికంగా అభివృద్ధి వైపు...

పెద్దమునిగల్‌లో ఏర్పాటుకానున్న ఓపెన్ ఎయిర్‌జైలులో ప్రధానంగా వనమూలికల సాగుపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది. ఇక్కడ సాగు చేసిన మూలికల గ్లోబల్ హెర్బల్ డ్రగ్స్ కంపెనీలకు విక్రయించనున్నట్లు సమాచారం. వ్యవసాయక్షేత్రంలో పాడి పరిశ్రమ, పండ్లతోటల పెంపకాన్నీ చేపట్టాలనేది జైళ్లశాఖ అధికారుల సంకల్పం. దీంతో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జైళ్లకు పాల ఉత్పత్తి, పండ్లు, కూరగాయలను సరఫరా చేయనుండటంతో పెద్దమునిగల్ ఓపెన్ ఎయిర్‌జైలు ప్రధానకేంద్రంగా నిలువనుంది. మహబూబ్‌నగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాలకు చెందిన ఖైదీలకు ఇక్కడే వసతి కల్పించనున్నారు. ఇంతటి ప్రాధాన్యం సంతరించుకున్న జైలు నిర్మాణంతో ఆ ప్రాంతంలో చిన్నచిన్న పరిశ్రమలూ ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

జైలు నిర్మాణానికి అధికారులకు ఆదేశాలు

మారుమూల వెనుకబడిన నేరడుగొమ్ము మండలంలో ఓపెన్ ఎయిర్‌జైల్ నిర్మాణానికి అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి సంబంధిత శాఖ అధికారులను బహిరంగ సభలో ఆదేశించారు. నిర్మాణానికి విధివిధానాలను పూర్తిచేసుకొని త్వరలోనే శంకుస్థాపనకు నేరడుగొమ్ము గ్రామాన్ని సందర్శించనున్నట్లు చెప్పారు.

కోదాడ

వేతనాలు పెంచాలి

మునగాల, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సర్వశిక్షాభియాన్‌లో పనిచేస్తున్న ఒప్పంద, పొరుగు సేవల సిబ్బందికి వేతనాలు పెంచాలని రాష్ట్ర సర్వశిక్షాభియాన్ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంపంగు వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఉద్యోగికి ఉద్యోగ భద్రత కల్పించి, ఆరోగ్య కార్డులు ఇవ్వాలని కోరారు. కోటేశ్వరావు, రాజేంద్రప్రసాద్, శ్రీను, ప్రసాద్ పాల్గొన్నారు.

2 నుంచి మౌఖిక పరీక్షలు

మోతె, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి ఎస్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు మోతె ఎంపీడీవో కార్యాలయంలో మౌఖిక పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వెంకటాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మోతె ఎస్బీఐ, ఏపీజీవీ బ్యాంకుల పరిధిలోని గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 21న వాయిదా పడిన ఈ మౌఖిక పరీక్షలను తిరిగి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

బాలాజీనగర్(కోదాడ పట్టణం), న్యూస్‌టుడే: యువత ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలని ఎంపీడీవో ప్రేమ్‌కరణ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక కేఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థుల పరిశోధన 'జిజ్ఞాస' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ మాట్లాడుతూ పరిశోధన పరిజ్ఞానంతోపాటు ఆత్మ విశ్వాసం, భావ వ్యక్తీకరణ వంటి నైపుణ్యాలు విద్యార్థుల్లో పెరుగుతాయన్నారు. యూరో కిడ్స్ అకాడమి నిర్వాహకులు సిద్దార్థ, జిజ్ఞాస సూర్యాపేట జిల్లా సమన్వయకర్త కోట శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉగాది రోజే కొత్త ఏడాది వేడుకలు

కోదాడ, న్యూస్‌టుడే: కోదాడలోని వివేకానంద ఆవాసంలో శనివారం వీహెచ్‌పీ జిల్లా సమావేశం నిర్వహించారు. సృష్టి ఆరంభం ఉగాది రోజే ఆరంభమైందని కోదాడ అధ్యక్షుడు తిపిరిశెట్టి సత్యనారాయణ అన్నారు. ఆంగ్ల కాలమానిని వినియోగించినా పంచాంగం ప్రకారం ఉగాదే మనకు నూతన సంవత్సరం అని అన్నారు. నాయకులు నూనె శశిధర్, కె.బలరాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: కోదాడ పట్టణ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని భూమిలేని పేదలకు ఇవ్వాలని సమాచార హక్కు వికాస సమితి సభ్యులు ఆర్డీవో భిక్షూనాయక్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంత మంది ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్నారని, వాటిని అర్హులైన వారికి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా నాయకులు పి.యేసుబాబు, శివ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సు

రామలక్ష్మీపురం(కోదాడ రూరల్), న్యూస్‌టుడే: రామలక్ష్మీపురంలో గ్రామజ్యోతి కమిటీ సభ్యులకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ సభ్యులపాత్ర, బాధ్యతలు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్య, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్లు సూరేపల్లి రాజేష్, మీసాల భగత్, సర్పంచి బెల్లంకొండ బ్రహ్మం, ఎంపీటీసీ సభ్యుడు పాముల మైసయ్య, పంచాయతీ కార్యదర్శి రాబిన్ పాల్గొన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ

నడిగూడెం, న్యూస్‌టుడే: నూతన పింఛను విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ జనవరి 7న గజ్వేల్‌లో జరగనున్న అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని కోరుతూ ఉపాధ్యాయ ఐకాస ఆధ్వర్యంలో శనివారం నడిగూడెంలో గోడప్రతులు ఆవిష్కరించారు. ఎంఈవో సలీం షరీఫ్, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎండీ ఖలీల్ అహ్మద్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.ధనమూర్తి, బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

మునగాల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పాఠశాల యాజమాన్య కమిటీలు కృషి చేయాలని మండల విద్యాధికారి వస్కుల రామారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రంలో నిర్వహించిన 'మన బడి-మన యాజమాన్య కమిటీ' అనే అంశంపై నిర్వహించిన ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఎస్ఎంసీ ఛైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీరాజ్ సభ్యులు శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ ఛైర్మన్లు,సభ్యులు పాల్గొన్నారు.

సినిమాలు

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: **శ్రీనివాస** - హలో, **రంగా** - ఒక్కక్షణం, **సాయికృష్ణా** - 2 కంట్రీస్, **శకుంతల** - ప్రాజెక్ట్‌జెడ్, **వెంకటేశ్వర** - ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)


దశాబ్దాల సమస్య పరిష్కారం

☛ కోదాడలో భూదస్త్రాల ప్రక్రియ 96.42 శాతం పూర్తి ☛ పహాణీల తయారీలో తలమునకలైన అధికారులు

కోదాడ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూదస్త్రాల ప్రక్షాళన కోదాడ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 9 మండలాల్లో పూర్తికావొచ్చింది. ఇప్పటి వరకు భూదస్త్రాల పరిశీలన 96.42 శాతం పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. భూ దస్త్రాల సర్వేతో డివిజన్లో ఎన్ని సర్వే నెంబర్లు ఉన్నాయి.. అందులో ఎంతమేర భూములు న్యాయా రెవెన్యూ అధికారులు గుర్తించారు. సర్వే దాదాపుగా పూర్తి కావొస్తుండటంతో భూముల వివరాలను ఆన్‌లైన్లో పొందుపర్చడంతోపాటు పహాణీల తయారీలో తలమునకలై ఉన్నారు. దశాబ్దాలుగా గ్రామాల్లో కొనసాగుతున్న భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో ఈ యేడు సెప్టెంబరు 15న రాష్ట్రవ్యాప్తంగా భూదస్త్రాల శుద్ధీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. కొత్తగా ఏర్పాటైన కోదాడ రెవెన్యూ డివిజన్‌లో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం పగడ్బందీగా ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా వివిధ దశల్లో అధికారులు సమన్వయంతో ముందుకు సాగారు. కోదాడ డివిజన్ పరిధిలోని 79 రెవెన్యూ గ్రామాల్లో ప్రక్షాళన చేపట్టేందుకు అధికారులు బృందాలుగా విడిపోయి సర్వే చేశారు. ఈ బృందాలు డివిజన్ వ్యాప్తంగా ఈ ప్రక్రియను పూర్తి చేస్తున్నారు.

335071 ఎకరాల్లో భూ విస్తీర్ణం

కోదాడ డివిజన్‌లో 132,904 సర్వే నెంబర్లు ఉండగా 3,35,071.08 ఎకరాల భూములు ఉన్నాయి. ఇందులో సర్వే ద్వారా 12,4872 ఎకరాల భూదస్త్రాలు శుద్ధీకరించారు. మొత్తం రైతుల ఖాతాలు 116584 ఉండగా వాటిలో 112775 ఖాతాలు పూర్తయ్యాయి. సివిల్ కోర్టుల్లో 544 ఎకరాలు, రెవెన్యూ కోర్టుల్లో 160 ఎకరాల భూములు వివాదాల్లో ఉన్నట్లు రెవెన్యూ బృందాలు గుర్తించాయి. ఇలా వివాదాలు ఉన్న భూముల వివరాలను సరిచేసే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. ఇంకా అటవీ, రెవెన్యూ, పేదలకు ఇచ్చిన భూమి విక్రయించినవి 2387 ఎకరాలు స్వాధీనం చేసుకోవాల్సి ఉందని అధికారులు తెలిపారు. అందులో కొనుగోలు చేసిన వారు పేదవారు ఉంటే వదిలివేస్తామన్నారు. భూసర్వే పూర్తవుతుండటంతో ఆన్‌లైన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. 26-1-2018 నాటికి ఈ-పాసు పుస్తకాలను పంపిణీ చేసే లక్ష్యంతో యంత్రాంగం చర్యలు చేపడుతోంది. సెప్టెంబరు 15న ప్రారంభమైన భూ ప్రక్షాళన ప్రక్రియ ఈ నెల 30తో పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెవెన్యూ అధికారులు, సిబ్బంది గత మూడు నెలలుగా క్షేత్రస్థాయిలో భూ దస్త్రాలు పరిశీలిస్తూ వచ్చారు. కలెక్టర్ సురేంద్రమోహన్, జేసీ సంజీవరెడ్డి ఎప్పటికప్పుడు సర్వేను పర్యవేక్షించారు.



భూ దస్త్రాల పరిశీలన చేస్తున్న రెవెన్యూ అధికారులు(పాత చిత్రం)

పాసు పుస్తకాలు వెంటనే ఇవ్వాలి

కమతం వెంకటయ్య, రైతు



భూ దస్త్రాల శుద్ధీకరణ పూర్తయింది. పట్టాదారు పాసుపుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలి. బ్యాంకు రుణాలు తీసుకోవాలంటే తప్పనిసరిగా పాసుపుస్తకం ఉండాలి. అధికారులు ఆ దిశగా ప్రయత్నం చేయాలి.

సమష్టి కృషితో

భిక్షూనాయక్, ఆర్డీవో కోదాడ



భూ దస్త్రాల ప్రక్షాళన కార్యక్రమం రెవెన్యూ అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో పూర్తి చేస్తున్నాము. భూ దస్త్రాలకు సంబంధించిన ప్రాథమిక పరిశీలన ప్రక్రియను నిర్వహించాము. వివాదాలు లేని వాటికి అనుమతులు ఇస్తున్నాము. పరిశీలించిన వాటి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తున్నాము. ప్లాట్లుగా విభజించిన వ్యవసాయేతర భూములు గుర్తించాము. వాటికి ప్రభుత్వం అందించే పెట్టుబడి పథకం వర్తించదు.

నూతన సంవత్సర వేడుకలు

కోదాడ రూరల్, న్యూస్‌టుడే: కోదాడ శివారులోని శనగల రాధాక్రిష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో శనివారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. రవీంద్ర భారతి పాఠశాలకు చెందిన విద్యార్థులు తాము సేకరించిన పండ్లు, మిఠాయిలు, పప్పు, బియ్యం, వంటనూనె ప్యాకెట్లు, తదితర వంట సామగ్రిని విద్యార్థులకు పంపిణీ చేశారు. నోటుపుస్తకాలు, పెన్నులు, చదువుకునేందుకు అవసరమైన స్టేషనరీ, దుప్పట్లు, తదితర వస్తువులను అందించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఆనంద్ విద్యార్థులతో కేక్ కోయించారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌ఛార్జి మహేష్, జోనల్ డీన్ సుబ్బలక్ష్మీ, ఉపాధ్యాయులు, సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.



వికలాంగులకు ఆహార సామగ్రిని అందిస్తున్న రవీంద్రభారతి పాఠశాల విద్యార్థులు

భాజపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సురేష్

కోదాడ, న్యూస్‌టుడే: భాజపా కోదాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వందనపు సురేష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ శనివారం తెలిపారు. ఈ సురేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కోదాడ నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ నియోజకవర్గంలో భాజపాను బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

రామలక్ష్మీపురం యువకునికి డాక్టరేట్


రామలక్ష్మీపురం(కోదాడ రూరల్), న్యూస్‌టుడే: రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన పాముల రవికుమార్‌కు డాక్టరేట్ లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగంలో కస్టమర్ సర్వీస్ ఇవాల్యువేషన్ ఇన్ ఇండియన్ బ్యాంకింగ్ సెక్టార్, ఏ కంపారేటివ్ స్టడీ ఆఫ్ సెలెక్ట్ బ్యాంక్స్ అనే అంశంపై ప్రొఫెసర్లు కె.మల్లికార్జున్‌రెడ్డి, డాక్టర్ వి.శ్రీకాంత్ పర్యవేక్షణలో నిర్వహించిన పరిశోధనకు లభించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఖాతాదారులకు ఎలాంటి సేవలందిస్తున్నాయి, గ్లోబలైజ్ బ్యాంకులతో ఏ విధంగా పోటీపడుతున్నాయన్న అంశంపై పరిశోధన చేసినట్లు తెలిపారు.



రవికుమార్

రక్తదానం ప్రాణదానంతో సమానం

మునగాల, న్యూస్‌టుడే: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్సై గడ్డం నగేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో తంగెళ్ల మహేష్ మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో సూర్యాపేట ఏరియా వైద్యశాల సిబ్బంది నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువత చెడు మార్గాలను అనుసరించకుండా సామాజిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. అనంతరం సుమారు 25 మంది యువకులు రక్తదానం చేశారు. భాజపా మండల పార్టీ అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణప్రసాద్, పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు పప్పుల వీరబాబు, ఏరియా వైద్యశాల వైద్యులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



దాతల నుంచి రక్తాన్ని సేకరిస్తున్న సూర్యాపేట ఏరియా వైద్యశాల సిబ్బంది

సేంద్రియ వ్యవసాయంతో దిగుబడులు

చిలుకూరు అర్బన్, న్యూస్‌టుడే: రైతులు సేంద్రియ వ్యవసాయంపై మొగ్గు చూపాలని ఎంపీపీ నాగేంద్రబాబు కోరారు. శనివారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు జీవన ఎరువులను అందజేసి మాట్లాడారు. మండల వ్యవసాయాధికారి సతీష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 50 ఎకరాలలో సేంద్రియ వ్యవసాయాన్ని సాగుచేయడానికి ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, రైతులు సత్యనారాయణ, బిక్షం, వెంకటేశ్వర్లు, వీరాస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు జీవన ఎరువులను అందజేస్తున్న ఎంపీపీ నాగేంద్రబాబు, ఏవో సతీష్

కోదాడ

యువకులు జాగ్రత్తలు పాటించాలి

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం సందర్భంగా యువకులు జగ్రత్తలు పాటించాలని సీఐ రవి కుమార్ కోరారు. శనివారం మండల పరిధిలోని గ్రామాల్లో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిచి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలను ఇచ్చి బయటకు పంపొద్దని సూచించారు.

సంక్షిప్త వార్తలు

కోదాడ, న్యూస్‌టుడే: కడారి నరేందర్ జ్ఞాపకార్థం అతని మిత్రులు దుప్పట్లను శనివారం కోదాడలో సంచార జాతుల వారికి అందజేశారు. పురపాలక వైస్‌ఛైర్మన్ తెప్పని శ్రీనివాస్ దుప్పట్లు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, తోటలక్ష్మి, నారాయణ, నిఖిల్, భార్గవ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ ద్వారా 2015-16 సంబంధించి కోదాడ నియోజకవర్గంలోని 150మంది లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసి రెండేళ్లవుతున్నా నేటికీ రాయితీ విడుదల చేయలేదని ఆర్డీవో బిక్షూనాయక్‌కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు శనివారం వినతి పత్రం అందించారు.

కోదాడ రూరల్, న్యూస్‌టుడే: తెరాస నాయకుడు మామిడి రామారావు కుమారుడి జన్మదినం సందర్భంగా కోదాడలోని శనగల రాధాక్రిష్ణ మానసిక వికలాంగుల ఆశ్రమంలో వేడుకలు నిర్వహించారు. వికలాంగుల మధ్య కేకు కోసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మామిడి జానకిరామారావు, శివ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మాధవరంలో అర్ధరాత్రి చోరీ

మాధవరం(మునగాల గ్రామీణం), న్యూస్‌టుడే: మాధవరంలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పగడాల వెంకన్న ఇంట్లో శుక్రవారం అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో అనుమానిత వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి నగదు, నగలు, చరవాణీని అపహరించుకుపోయినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నడిగూడెం, న్యూస్‌టుడే: చాకిరాల ప్రాథమిక పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తూ మృతి చెందిన తూము సుబ్బారావు కుటుంబానికి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రూ.24వేల నగదును శనివారం ఎంఈవో సలీం షరీఫ్ అందజేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.నిర్మల, ఉపాధ్యాయ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

రేపాల(మునగాల గ్రామీణం), న్యూస్‌టుడే: రేపాల గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం దివ్యాంగులకు కోదాడ ఆర్టీసీ డిపో సిబ్బంది సత్యనారాయణ ఉచిత బస్సుపాస్‌లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి సీహెచ్ వెంకన్న, ఎంపీటీసీ సభ్యురాలు బత్తుల ఉష, వికలాంగుల మండల అధ్యక్షుడు పెద్ది బిక్షపతినర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

విజయరాఘవాపురం(మునగాల గ్రామీణం), న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని టీవోటీలు ఆలేటి లక్ష్మీనారాయణ, గిద్దె మురళీకృష్ణ అన్నారు. మండలంలోని విజయరాఘవాపురంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామజ్యోతి కమిటీలకు పారిశుద్ధ్య, నగదు రహిత లావాదేవిలు, ఆరోగ్యం, ఆహారంపై అవగాహన కల్పించారు.

చిలుకూరు, న్యూస్‌టుడే: చిలుకూరు ఎల్1, ఎల్2 కాల్వ కింద ఉన్న చివరి భూములకు నీరందేలా కృషిచేస్తామని ఎంపీపీ నాగేంద్రబాబు, ఏఈ భూషణచారి అన్నారు. శనివారం కాల్వ పనులను పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎన్నెస్పీ సిబ్బంది రంగయ్య, శ్రీను, రైతులు శ్రీనివాస్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

దూరంగా ప్రాంగణ నిర్మాణం



రాఘవాపురం స్టేజీకి దూరంగా ప్రయాణ ప్రాంగణ నిర్మాణానికి తవ్విన గోతులు

రాఘవాపురం(మోతె), న్యూస్‌టుడే: ప్రయాణికులకు అందుబాటులో లేకుండా నిర్మించే ప్రయాణ ప్రాంగణాన్ని ఆపాలని రాఘవాపురం గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఎంపీ నిధులు రూ.2లక్షలతో రెండేళ్ల క్రితం రాఘవాపురంస్టేజీ వద్ద ప్రయాణ ప్రాంగణం నిర్మాణానికి

నిలిపివేయాలంటూ కలెక్టర్‌కు మొర

నిధులు మంజూరయ్యాయి. వాస్తవంగా ఈ స్టేజీవద్దకు నాలుగైదు గ్రామాల ప్రజలు వచ్చి బస్సులను ఆశ్రయించి సూర్యాపేట, ఖమ్మం పట్టణాలకు నిత్యం వెళ్తుంటారు. ఇక్కడ ప్రయాణికులు బస్సులకోసం వేచి ఉండేందుకు ప్రాంగణం అవసరమని నిధులు మంజూరు చేయించారు. కానీ ప్రధాన రహదారి పక్కనున్న ఇళ్ల యజమానులు దీని నిర్మాణాన్ని స్టేజీవద్ద చేయకుండా అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో నిర్మాణానికి కాలాతీతం జరిగింది. దీంతో సదరు నిర్మాణదారు నిధులొచ్చి నిర్మాణానికి ఆలస్యం కావటంతో స్టేజీకి సుమారు అరకిలో మీటరు దూరంలోని నామవరం, రాఘవాపురం గ్రామాలకు వెళ్లే కూడలి వద్ద పనులు ప్రారంభించారు. దీంతో అక్కడ బస్టాండ్ నిర్మిస్తే ఎవరికీ ఉపయోగపడదంటూ కొందరు ఇటీవల కలెక్టర్‌కు, ఆర్టీవోకు, స్థానిక అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రయాణికులకు అక్కరకురానిచోట నిర్మించడం వల్ల నిధులు నిరుపయోగం కావటమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని గ్రామానికి చెందిన పలువురు పేర్కొన్నారు. స్టేజీకి దూరంగా చేస్తున్న నిర్మాణాన్ని నిలిపివేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రధాన రహదారిపై స్థలం అందుబాటులో లేదు

నర్సింహారెడ్డి, పీఆర్ ఏఈ, మోతె

సూర్యాపేట-ఖమ్మం ప్రధాన రహదారి పక్కన స్టేజీ వద్ద స్థలం అందుబాటులో లేదు. దీంతో రెండు గ్రామాలకు వెళ్లే రోడ్డు పక్కన నిర్మిస్తే ప్రజలకు ఉపయోగపడుతుందని భావించాము. ప్రజలు వద్దంటే నిర్మాణం నిలిపివేస్తాం. ప్రస్తుతం నిర్మాణ పనులు చేపట్టిన చోట పక్కన భూ యజమాని ఆక్షేపణ తెలిపారు. స్థానికులతో చర్చించి ప్రయాణికులకు అందుబాటులో ఉండేచోట నిర్మాణం చేపడతాం.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సిరివెన్నెల

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: కోదాడ నియోజకవర్గ నూరుభాష సంక్షేమ సంఘం కన్వీనర్, తెర సాంస్కృతిక కళామండలి సాంస్కృతిక కార్యదర్శి ఎస్.కె.మీరా మనవడు ఎస్.కె.అహీర్‌షాహజ్ జన్మదిన వేడుకలను కోదాడలోని వారి స్వగృహంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి, ఆయన కుటుంబ సభ్యులు, దర్శకుడు త్రివిక్రమ్ కుటుంబ సభ్యులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారి తండ్రి సమీర్ సిరివెన్నెల వద్ద సహాయ రచయితగా పనిచేస్తున్నారు. కార్యక్రమంలో ఖాసీంబీ, సమీర్, జానిమియా, నూర్జహాన్, బంధువులు మిత్రులు పాల్గొన్నారు.



ఎస్.కె.మీరా మనవడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి, తదితరులు

పెద్దజీయర్ పరమ పదోత్సవం

కోదాడ, న్యూస్‌టుడే: త్రిదండి రామానుజ పెద్దజీయర్ స్వామి పరమ పదోత్సవం శనివారం కోదాడలో కోదండ రామాలయంలో నిర్వహించారు. గోవిందనామాలతో భజన పాటలు పాడారు. కార్యక్రమంలో రామకృష్ణమాచార్యులు, దామోదరాచార్యులు, గోళ్ల చంద్రయ్య, ఎం.కోటేశ్వరరావు, హైమావతి, హరనాథ్‌బాబు, నాగబాబు, పుష్ప, సుశీల, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దజీయర్ పరమ పదోత్సవంలో పాల్గొన్న భక్తులు

పాఠశాల అభివృద్ధికి పాటుపడాలి: ఎంఈవో

మోతె, న్యూస్‌టుడే: ముందస్తు ప్రణాళికలతో గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాఠశాల నిర్వహణ కమిటీలు పాటుపడాలని మండల విద్యాధికారి కె.గోపాలరావు అన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో గోపాలరావు

శనివారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఎస్ఎంసీ సభ్యులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి సభ్యుడు విధిగా తమ బాధ్యతలను నెరవేరుస్తూ పాఠశాల నిర్వహణను పర్యవేక్షించాలన్నారు. శిక్షకులు చంద్రారెడ్డి, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కళారాణి, బీఎల్ఎన్ చారి, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కళాకారులను ప్రోత్సహించాలి



కోదాడలో శ్రీకళాభారతి చేనేత వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న పురపాలక ఛైర్‌పర్సన్ వంటిపులి అనిత

కోదాడ, న్యూస్‌టుడే: చేనేత కళాకారులను ప్రోత్సహించాలని పురపాలక ఛైర్‌పర్సన్ వంటిపులి అనిత అన్నారు. శనివారం కోదాడలోని తితిదే కల్యాణ మండపంలో శ్రీకళాభారతి చేనేత, హస్తకళా ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు. శ్రీకళాభారతి అధ్యక్షుడు రుద్రోజు ప్రసాదరావు మాట్లాడుతూ ఈ ప్రదర్శన జనవరి 10 వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ తెప్పని శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ పాశం లక్ష్మి, వంటిపులి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: శ్రీచాణిక్య అబాకస్ అకాడమి ఆధ్వర్యంలో వరల్డ్ న్యూమరసీ ఛాంపియన్ షిప్ ఆన్‌లైన్ పరీక్షలో విజేతలైన విద్యార్థులకు స్థానిక సిటీ సెంట్రల్ పాఠశాలలో పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ వంటిపులి అనిత శనివారం బహుమతులు అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు చంద్రిక మాట్లాడుతూ నవంబరు 26న అంతర్జాతీయ స్థాయిలో ఆన్‌లైన్‌లో నిర్వహించిన పరీక్షలో 600 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అందులో కోదాడకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. ప్రథమ సునందిని, ద్వితీయ పూనమ్, మరో నలుగురు విద్యార్థులకు మలేషియా నుంచి వచ్చిన ధ్రువపత్రాలు, జ్ఞాపికలు కొరియర్‌లో రావడంతో వాటిని అందించారు. సిటీ సెంట్రల్ అకాడమిక్ కో-ఆర్డినేటర్ ఆరీఫ్ అహ్మద్, ఏవో చైతన్యకృష్ణ, ఇన్‌ఛార్జి పుష్ప, 7వ వార్డు కౌన్సిలర్ సరోజ, హేమశ్రీ, డాక్టర్ సురేష్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

కోదాడ పట్టణం, న్యూస్‌టుడే: కోదాడలోని శ్రీచాణిక్య అబాకస్ అకాడమి వారు గాజమ(గ్లోబల్ అసోసియేషన్ ఆఫ్ జపనీస్ సోరిబన్ మెంటల్ అర్థమాటిక్) జాతీయస్థాయి గ్రేడింగ్ పరీక్షలను స్థానిక సిటీ సెంట్రల్ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశ్నపత్రాలను పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ వంటిపులి అనిత ఆవిష్కరించారు. ఈ పోటీలకు విజయవాడ, మైహోం సిమెంట్స్, సిటీ సెంట్రల్ వివిధ పాఠశాలల విద్యార్థులు 75మంది పాల్గొని పరీక్షలు రాశారు. వీరు ఫిబ్రవరి 18న జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు నిర్వాహకురాలు చంద్రిక, హేమశ్రీ తెలిపారు.

సూర్యాపేట

సీపీఎస్ఈయూ మండల కమిటీ ఎన్నిక

చివ్వెంల, న్యూస్‌టుడే: సెప్టెంబర్ 1, 2004 అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారికి నూతన పింఛన్ విధానంతో ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్కపాక ప్రవీణ్ అన్నారు. శనివారం మండల కమిటీని ఎంపిక చేసి మాట్లాడారు. మండల గౌరవాధ్యక్షులుగా వైద్యాధికారి బి.శ్రీనివాస రాజు, అధ్యక్షుడిగా ఎలమకుంట్ల కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ రవీందర్, కోశాధికారిగా దిలీప్, సహాధ్యక్షులుగా నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులుగా సురేష్‌కుమార్, కార్యదర్శులుగా పూల్‌సింగ్, ప్రసాద్‌ను ఎంపిక చేసినట్లు ప్రవీణ్ తెలిపారు.

అవయవ దానానికి ముందుకు రావాలి

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ అవయవ దానానికి ముందుకు రావాలని స్పందన సేవ సంస్థ కార్యకర్త గుండా వెంకటప్పయ అన్నారు. శనివారం పట్టణంలోని కస్తూరి బజారుకు చెందిన అలుగుబెల్లి మధుసూదన్ రెడ్డి అవయవ దానానికి ముందుకు వచ్చి ఆ సంస్థకు అంగీకార పత్రం అందించారు. ఈ సందర్భంగా వెంకటప్పయ మాట్లాడారు. వివరాలకు 94407 35447ను సంప్రదించాలని కోరారు.

ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

సూర్యాపేట విద్యావిభాగం, న్యూస్‌టుడే: పట్టణంలోని జీఆర్ వివేకవాణి ఉన్నత పాఠశాలలో నూతన సంవత్సర సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. 2017సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2018సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ నృత్యం, గానం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ గుడిమళ్ల సంతోష్‌శర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా సాంస్కృతిక సంబరాలు

సూర్యాపేట విద్యావిభాగం, న్యూస్‌టుడే: కులవృత్తులు కనుమరుగవుతున్న ప్రస్తుత రోజుల్లో విద్యార్థులు కులవృత్తుల వేషధారణల్లో కనిపించడం అభినందించాల్సిన విషయమని నవోదయ విద్యాసంస్థల ఛైర్మన్ మారం లింగారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్ఎంటీ పాఠశాలలో సాంస్కృతిక రోజు(ట్రెడిషనల్ డే) సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ పి.శ్రీలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విభిన్న వేషధారణలో చిన్నారులు

కాసుల మట్టి కొల్లగొట్టి..!

☆ చెరువుల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు ☆ అనుమతుల్లేకుండా రవాణా ☆ అధికారుల్లో లోపించిన సమన్వయం


ఏనుబాములలో అనుమతి లేకుండా చెరువు మట్టిని తవ్విపోస్తున్న దృశ్యం

పరిశీలన

ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే: ప్రభుత్వ అనుమతుల్లేకుండా సహజ వనరులను కొల్లగొడుతూ ప్రభుత్వాదాయానికి రూ.లక్షల్లో గండికొడుతున్నారు అక్రమార్కులు. వారికి అడ్డే లేకుండా పోవడంతో మండల వ్యాప్తంగా చెరువులు, కుంటల్లోని విలువైన మట్టి కొల్లగొడుతున్నారు. ఈ మేరకు ఎన్నిసార్లు గ్రామాల నుంచి ఫిర్యాదు అందినా అటు రెవెన్యూ శాఖగాని, ఇటు నీటి పారుదల శాఖగాని పట్టించుకోవడంలేదు. పైగా మట్టి అక్రమ రవాణా తమశాఖ పరిధి కిందికి రాదంటూ ఒకరినొకరు చెప్పుకుంటూ మట్టి మాఫియాకు పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వ ఆదాయానికి గండి

ఆత్మకూర్(ఎస్) మండలంలో ఈ దందా గత ఏడాదిగా జోరుగా సాగుతోంది. సూర్యాపేట పట్టణానికి దగ్గర గ్రామాలైన ఏనుబాముల, పాతసూర్యాపేట, నెమ్మికల్, ఆత్మకూర్(ఎస్) గ్రామాల పరిధిలోని చెరువులు, కుంటలు ఎక్కువగా ఈ అక్రమ మట్టి రవాణాకు గుంతలమయమవుతున్నాయి. దూరం ప్రాంతాలకు చెందిన పెద్ద మనుషులు ఈ ప్రాంతంలో భూములు కొని వాటిని చదును చేయడానికి వేల ట్రిప్పుల మట్టిని చెరువుల నుంచి రవాణా చేసుకోవడానికి దళారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో దళారులు జేసీబీలు, ట్రాక్టర్లను సమకూర్చుకొని జేసీబీ యంత్రానికి ట్రాక్టరు మట్టికి కిరాయి కనీసం రూ.300 నుంచి రూ.500వరకు వసూలు చేస్తున్నారు. రోజులు తరబడి వేలాది ట్రిప్పుల మట్టిని తరలిస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. చెరువులు, కుంటల్లో అడ్డదిడ్డంగా, గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి.

కట్ట చెంతనే తవ్వకాలు

చెరువు కట్ట నుంచి కనీస దూరంలో మట్టిని తవ్వితే వర్షాకాలంలో వరదలకు కట్టకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సురక్షితంగా ఉంటుంది. అయితే ఆ దూరాన్ని కాకుండా కట్ట దగ్గరకు మట్టి కోసం గుంతలు తవ్వడంతో చెరువులు నీటితో నిండినప్పుడు పెనుప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఆత్మకూర్(ఎస్) పెద్ద చెరువులో నెల రోజులుగా మట్టి రవాణా సాగుతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏనుబాముల చెరువులో అలుగు వద్ద మట్టి లూటీ అవుతోంది. నెమ్మికల్ చౌటచెరువులో నిత్యం మట్టి అక్రమంగా రవాణా జరుగుతోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని తీసుకెళ్తున్నారు. పోల్కమ్మ కుంటలోనూ విచ్చలవిడిగా కట్టకు దగ్గరగా గుంతలు తవ్వుతున్నారు. అస్తవ్యస్తంగా గుంతలు పెట్టి మట్టి తవ్వొద్దని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని రైతులు, మత్స్యకారులు వాపోతున్నారు. దాచారంలో ఎర్రబోడుపై మట్టిని అనుమతుల్లేకుండా తవ్విపోస్తున్నారు. రామన్నగూడెం రామసముద్రం చెరువులోనూ మట్టి అక్రమ రవాణా సాగుతోంది.


ఆత్మకూర్(ఎస్) పెద్ద చెరువులో మట్టిలూటీ కావడంతో ఏర్పడిన గుంతలు

చెరువుల బాధ్యత నీటిపారుదల శాఖదే:

– సీహెచ్.వెంకటేశ్వర్లు, తహసీల్దార్

మా దృష్టికి వచ్చిన ఫిర్యాదులను నీటిపారుదల శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. చెరువుల బాధ్యత ఆ శాఖపైనే ఉంది. అనుమతి లేకపోతే అక్రమ రవాణాను ఆపేస్తున్నాం.

పోలీసు రక్షణ లేదు:

– పాండు, మండల ఏఈ, నీటిపారుదల శాఖ

ఆత్మకూర్(ఎస్) పెద్ద చెరువు, నెమ్మికల్ చౌటచెరువులో మట్టి రవాణా జరుగుతోందని ఆపాలని ఫిర్యాదులు అందాయి. మెజిస్ట్రేట్ అధికారం మాకు లేదు. రెవెన్యూ అధికారులు మట్టి రవాణాపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. వారే జరిమానా విధించాలి. రాత్రి వేళల్లో వెళ్లాలంటే మాకు పోలీస్ రక్షణ లేదు. ఇటీవల పగలు, రాత్రి నిఘా వేస్తున్నాం. పట్టుకొని కేసులు నమోదు చేయాలని నిర్ణయించాం.

మంచినీటి సమాచారం

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే: సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్‌లోని మారుతీనగర్, విజేత హోటల్, కృష్ణాకాలనీ, హైమానగర్, వెంకటేశ్వర కాలనీ, శ్రీదేవి టాకీస్, పద్మశాలి భవన్, 60 ఫీట్ల రోడ్డు, వాసవీ టవర్స్, తేజమూవి మ్యాక్స్, దాచేపల్లి క్వార్టర్స్, మార్కెట్‌రోడ్డు,-1, మార్కెట్‌రోడ్డు-2, కుమ్మరిబజార్, జె.జె.నగర్, కనకదుర్గమ్మ గుడి, 23వ వార్డు ముత్యాలమ్మ బజార్, విజయ కాలనీ, శాంతినగర్, సుందరయ్య నగర్, నేత్యాతండా, 10వ వార్డు చర్చికంపౌండ్, 9, 10వ వార్డు చర్చికంపౌండ్, ఎన్‌టీఆర్ కాలనీ, ఎన్‌టీఆర్ కాలనీ-2, సంగుసుశీల, గోవిందు ఏరియా, చిలుకలబజార్, కొత్తగూడెం బజార్, ఇందిరమ్మకాలనీలో ఆదివారం పురపాలిక శాఖ తాగునీటిని సరఫరా చేయనుంది.

కూరగాయల ధరలు

(నిన్నటి ధరలు) కిలో ఒక్కంటికి రూ.లలో

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే: రైతు బజారులో కూరగాయల ధరలు... టమాట 10, దోస 30, ఆలుగడ్డ 15, పచ్చిమిర్చి 25, బెండ 25, వంకాయ 20, దొండ 20, కాకర 25, బీర 35, గోకర 35, క్యాబేజీ 30, సొర 15.

ఆర్టీసీ కంట్రోలర్ చరవాణి నెంబర్లు

ఆర్టీసీ బస్టాండు (కుడకుడరోడ్డు), న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సుల వేళలు తెలియక ఇబ్బందులు పడుతున్నారా..? ఆర్టీసీ కంట్రోలర్ ఫోన్ నంబర్లు మీ కోసం.. కొత్తబస్టాండు: 73829 43819, హైటెక్ బస్టాండు: 94949 26625.

సినిమాలు

కుడకుడరోడ్డు, న్యూస్‌టుడే:

అలంకార్ – 2కంట్రీస్; కిషోర్ – ఎం.సి.ఎ. (మిడల్ క్లాస్ అబ్బాయి); తిరుమల (వీఆర్డీఆర్) – ప్రోజెక్ట్-జెడ్, తేజ మూవి మ్యాక్స్ –ఒక్క క్షణం; నవ్య– హలో

రజకులకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలి


కాలమానిని ఆవిష్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు సిద్దుల వెంకన్న, తదితరులు

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: రజకులకు కమ్యూనిటీ హాల్ నిర్మించాలని రజక చాకిరేవు అభివృద్ధి కార్యాచరణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్దుల వెంకన్న పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో రజకులకు దోబిఘాట్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసినందుకు విద్యుత్తు, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి.జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అనంతరం ఆ సంఘ నేతలు రూపొందించిన కాలమానిని ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేకురి రాము, జిల్లా అధ్యక్షుడు అన్నెపర్తి రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రజక ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి శ్రీశైలం, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు తాడూరి లింగయ్య, ప్రవీణ్, సైదులు, రాచూరి వీరయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కేటాయించిన భూమిని లాక్కోవద్దు


చివ్వెంల తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరన్ననాయక్, తదితరులు

చివ్వెంల, న్యూస్‌టుడే: ఇళ్లు లేని పేదలకు గతంలో కేటాయించిన ఇళ్ల స్థలాల భూమిని లాక్కోవద్దని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రం ఆవాసం సూర్యానాయక్‌తండా పరిధిలో 570 సర్వే నెంబర్‌లోని 4.18 ఎకరాల భూమిని 1983లోనే తండాలోని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించారు. ప్రస్తుతం ఆ స్థలాన్ని మార్కెటింగ్ శాఖకు కేటాయించినట్లుగా సంబంధిత అధికారులు వచ్చి సర్వే చేస్తుండగా తండావాసులు అడ్డం తిరిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం శనివారం ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకే కేటాయించాలని తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. సైదానాయక్, వాల్యా, బిక్షం, సూర్యా, బీమా, మోతీలాల్ తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని తెలంగాణ విద్యార్థి పరిషత్(టీజీవీపీ) జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నావత్ వంశీ అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లేక పోవడంతో పేద విద్యార్థినులు ప్రైవేట్ కళాశాలల్లో అధిక రుసుము చెల్లించి చదవలేక విద్యకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డుంగ్రోతు అశోక్, మణికంఠ, సాయి కుమార్, వినయ్, పావన్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.


పాత బస్టాండ్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన చేస్తున్న టీజీవీపీ నాయకులు

సూర్యాపేట

చెత్తబుట్టల కొనుగోలుకు నిర్ణయం

'ఈనాడు' కథనానికి స్పందన

భానుపురి, న్యూస్‌టుడే: పట్టణంలో పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని పుర కమిషనర్ ఎన్.శంకర్ సిబ్బందిని, అధికారులను ఆదేశించారు. శనివారం 'ఈనాడు' మినీలో 'మన ర్యాంకు పదిలమేనా..?' శీర్షికన ప్రచురితమైన కథనానికి పుర అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. స్వచ్ఛత యాప్‌పై పట్టణవాసులకు అవగాహన కల్పించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. వాణిజ్య ప్రదేశాలలో చెత్త బుట్టలు ఏర్పాటు చేయడానికి గుజరాత్ నుంచి కొనుగోలు చేశామని, వచ్చే నెల 5లోగా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

కొట్టి గాయపర్చి రూ.8 వేలు అపహరణ

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తిని నిర్జన ప్రాంతానికి తీసుకెళ్లి కొట్టి, అతని వద్ద ఉన్న రూ.8 వేలు అపహరించిన సంఘటన శుక్రవారం రాత్రి సూర్యాపేటలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మోతె గ్రామానికి చెందిన లక్కుమల్ల సత్యం శుక్రవారం రాత్రి స్వగ్రామం వెళ్లేందుకు ఖమ్మం క్రాస్ రోడ్డు సమీపంలో ముగ్గురు వ్యక్తులు ఉన్న ఆటో ఎక్కారు. సూర్యాపేట అమ్మ గార్డెన్ దాటగానే ఆటో డ్రైవర్‌తోపాటు మిగిలిన ఇద్దరు యువకులు రోడ్డు పక్కకు తీసుకెళ్లి సత్యంపై దాడి చేసి కొట్టారు. అతని జేబులో ఉన్న రూ.8 వేలు తీసుకొని పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు శనివారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సేవలు మరవలేనివి

సూర్యాపేట విద్యావిభాగం, న్యూస్‌టుడే: స్వయం ఉపాధికి శిక్షణ ఇచ్చి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కొళ్లోజు విజయ ప్రసాద్ చేస్తున్న సేవలు మరవలేనివని స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జనార్దన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆ పాఠశాలలో వృత్తి విద్యా బోధకుడిగా పనిచేస్తున్న కొళ్లోజు విజయ ప్రసాద్ పదవీ విరమణ చేస్తుండటంతో అభినందన సభ నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయ ప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షురాలు వి.సునీత, పి.భిక్షం, సురేందర్‌రెడ్డి, గోపారపు రాజు, కృష్ణవేణి, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ వాణిజ్య సెల్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం వాణిజ్య సెల్ జిల్లా అధ్యక్షుడిగా కక్కిరేణి శ్రీనివాస్‌ను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్



కక్కిరేణి శ్రీనివాస్‌కు నియామక పత్రం అందిస్తున్న మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నాయకుడు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్డీఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం కక్కిరేణి శ్రీనివాస్‌కు నియామక పత్రం అందించారు. కార్యక్రమలో కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, నాగుల వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

చివ్వెంల, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో విద్యార్థులు శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎస్వో బి.పూలమ్మ, విజయ, కమలాక్షి, కల్పన, ఆయేషా, జ్యోతి, గోదాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు: డీఎస్పీ



వాహన చోదకులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ నాగేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్ శంకర్, తదితరులు

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర సంబరాల్లో యువకులు మద్యం తాగి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని సూర్యాపేట డీఎస్పీ నాగేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలో వాహద చోదకులకు కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. డిసెంబరు 31న(ఆదివారం) రాత్రి 10 గంటల నుంచి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యువత పోలీసుల సూచనలు పాటిస్తూ ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా సంతోషకరమైన వాతావరంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడితే జరిమానాతోపాటు బైండోవర్ లాంటి చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. డీజేలు, మైకులు, బాణసంచాలను నిషేధించినట్లు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లల్లో ఎప్పటికప్పుడు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పోలీసులు తీసుకోనున్న చర్యలకు బాధ్యులవుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శంకర్, ఎస్సైలు డానియేల్, బాసిత్, క్రాంతికుమార్, జానకిరాములు, సంతోష్ పాల్గొన్నారు.

శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలి

ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే: ఈ నెల 31 రాత్రి 10 గంటల నుంచి నుంచి ప్రధాన రహదారుల్లో డంకెన్‌అండ్‌డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, నూతన సంవత్సరం వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై పి.హరికృష్ణ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరుతో మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిని పట్టుకొని జరిమానా విధించడం, వాహనాల సీజ్ చేయడం, లైసెన్స్‌లు రద్దు చేయడం, బైండోవర్ చేస్తామని హెచ్చరించారు.

పట్టపగలు మేకలు అపహరణ

సూర్యాపేట నేరవిభాగం, న్యూస్‌టుడే: ఓ ఇంటి ఎదుట ఉన్న రెండు మేకలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన శనివారం పట్టపగలు సూర్యాపేటలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం స్థానిక కృష్ణా టాకీస్ రోడ్డులో నివాసం ఉంటున్న బి.విష్ణుస్వరూప్‌కు చెందిన రెండు మేకలు రోడ్డుపై ఉన్నాయి. గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ట్రాలీ ఆటోలో వచ్చి ఆ జీవాలను అందులో వేసుకొని మిర్యాలగూడ వైపునకు వెళ్లిపోయారు. గుర్తించిన స్థానికులు కొద్దిదూరం వెంటపడినా ప్రయోజనం లేకుండా పోయింది. బాధితులు వెంటనే 100కు, స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేకల విలువ రూ.14 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

ప్రోత్సాహకం పెంపుపై హర్షం



సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దివ్యాంగుల సేవా సమితి సభ్యులు

జమ్మిగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులను పెళ్లి చేసుకునే వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని రూ. 50 వేల నుంచి రూ.లక్షకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటం హర్షణీయమని దివ్యాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బెంజారపు భిక్షపతి అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకుల లవకుశ, బూర బాల సైదులు, గిద్దే రాజేష్, నాగరాజు, సాగర్, రవి, సైదులు, సుమలత, సరిత, శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గట్టికల్,ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే: కల్లుగీత కార్మికులకు తాటి, ఈత చెట్లకు విధించే ఎక్సైజ్ పన్నును రద్దు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో శనివారం మండలంలోని గట్టికల్‌కు చెందిన కల్లుగీతకార్మిక సహకార సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గుండు లింగయ్య, ఉపాధ్యక్షుడు గిలకత్తుల మల్లయ్య, ఎంపీటీసీ సభ్యుడు మడ్డి విజయ్‌కుమార్, మాజీ సర్పంచి మడ్డివెంకన్న, గిలకత్తుల సోమయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

హర్షణీయం

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: కల్లుగీత కార్మికులకు చెట్ల పన్ను రద్దు చేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి పద్మారావు గౌడ్ ప్రకటించడం హర్షణీయమని ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రద్దుకు సంబంధించిన జీవోను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సైదులు, రాందాస్, భిక్షం, వెంకన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఫసల్ బీమా యోజన గడువు పెంచాలి

తుమ్మలపెన్‌పహాడ్, ఆత్మకూర్(ఎస్), న్యూస్‌టుడే: రైతులకు బీమా సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలం చెందిందని అఖిల భారత్ రైతు కూలీ సంఘం(ఎఐకేఎంఎస్) డివిజన్ కార్యదర్శి అల్గుబెల్లి వెంకట్రాంరెడ్డి అన్నారు. శనివారం తుమ్మల పెన్‌పహాడ్ గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. ఫసల్‌బీమా యోజన పథకంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కల్పించలేకపోయాయన్నారు. గడువు ముగిసే సరికి రైతులకు తెలిసి డీడీ తీయడం కోసం బ్యాంకుకు వెళ్తే శనివారం రద్దీ ఎక్కువగా ఉందన్నారు. ఆది, సోమవారం సెలవులు ఉండడంతో గడువు ముగిసిపోయి రైతులు తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వాలు స్పందించి ఫసల్‌బీమా యోజన గడువును పెంచాలని కోరారు. నాయకులు పోరెండ్ల దశరథ, కొర్విపాపులు తదితరులు ఉన్నారు.